

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

28-10-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 266 పేజీలు: 16 వెల: 6.50


వాణిజ్య ఒప్పందం దిశగా భారత్, అమెరికా చర్చలు

బంగ్లా మ్యాప్‌లో భారత్ భూభాగాలు

5లో

# భయపడకండి



సోమవారం ఆర్టీజీఎస్ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్న ప్రజలను ఆస్తి, ప్రాణనష్టం నుండి రక్షిస్తాం: సిఎం చంద్రబాబు

ప్రతి గంటకు తుఫాన్ ప్రత్యేక బులెటిన్

పరిస్థితిపై సిఎంతో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని

పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3వేలు ఆర్థిక సాయం, 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు

పిఎంఓతో సమన్వయ బాధ్యతలు మంత్రి లోకేష్‌కు అప్పగించిన సిఎం

## విధుల్లో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు: సిఎం

**విజయవాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** మొంథా తుపాన్ ప్రభావాన్ని, నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేలా రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ తుపాన్ బులిటెన్లు విడుదల చేస్తూ, అప్రమత్తం చేయాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుపాన్ కారణంగా నెలకొన్న పరిస్థితులు, చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎక్కడా సమాచార పంపిణీ వ్యవస్థకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని చెప్పారు. కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు శాటిలైట్ ఫోన్లు వినియోగించాలని, మొబైల్ టవర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తుపాన్ ప్రభావం ఎక్కువ ఉండే 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 110 మండలాల్లోని సచివాలయాల్లో 3,211 జెనరేటర్లను పవర్ బ్యాకప్ కోసం వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఎక్కడా కమ్యూనికేషన్ వ్యవస్థకు అవాంతరాలు తలెత్తకూడదన్నారు. తుఫాన్ వల్ల ఎవరూ ప్రమాదాల బారిన పడకూడదని, ఒక్క మరణం సంభవించకూడదనేది ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. సముద్ర తీరంలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. వారికి 25 కేజీల బియ్యంతో సహా నిత్యావసరాలు అందించాలన్నారు. కరువును ఎదుర్కొనేందుకు ఎలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామో, తుఫాన్లను ఎదుర్కొనేందుకూ పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు జరపాలని సీఎం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినచర్యలను ప్రధానికి వివరించగా, >>2



సోమవారం తుఫాన్ ప్రభావంతో కాకినాడ సముద్రతీరంలో ఎగసిపడుతున్న అలలు



చిత్తూరు జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు

## శ్రీకాకుళం నుంచి నెల్లూరు దాకా

# రెడ్ అలర్ట్

రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు

మొంథా తుఫాన్ అల్లకల్లోలం

మచిలీపట్నం, కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరందాటే అవకాశం

గంటకు 90 నుంచి 110 కి.మీ వేగంతో ఈదురుగాలులు

అన్ని పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ

**విజయవాడ,అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడింది. ఇది మొంథా తుపానుగా మారినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది బంగాళాఖాతంలో నైరుతిఆగ్నేయ మధ్య కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోంది. గడిచిన 10 గంటల్లో గంటకు 16 కిలోమీటర్ల వేగంతో తుఫాను ముందుకు కదులుతూ వస్తోంది.మంగళవారం >>2



## తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

2లో

సిఫారసు చేసిన జస్టిస్ గవాయ్

## 97 రైలు సర్వీసులు రద్దు

విజయవాడ డిఆర్ఎం మెహిత్ సోనాకియా

2లో

తుఫాన్ కారణంగా నిలిచిన పలు విమాన సర్వీసులు



సోమవారం జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్‌చే ఎపి హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

## హైకోర్టు జడ్జిగా జస్టిస్ మానవేంద్ర నాథ్ ప్రమాణం

2లో

చేయించిన సిజెఐ

## 7 లక్షల రేషన్ కార్డు కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ

మంత్రి నాదెండ్ల



**ఏలూరు, అక్టోబరు 27:ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో సోమవారంరాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో తీసుకున్న చర్యలుపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్ పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొంథా తుఫాను >>2




## నేటి నుంచి 12 రాష్ట్రాలు యుటీల్లో 'సర్'

సిఇసి జ్ఞానేష్‌కుమార్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎస్ఐఆర్ నిర్వహించడంపై తీవ్ర దుమారం రేపుతున్న వేళ దేశవ్యాప్తంగా రెండో దశ నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 12 రాష్ట్రాల్లో ఈ ఎస్ఐఆర్ రెండో దశను నిర్వహించనున్నట్లు తెలిపింది. ఢిల్లీలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఓటర్ లిస్ట్ >>2



## పరకామణి కేసుపై

# సిఐడి దర్యాప్తు

## హైకోర్టు ఆదేశం

నిందితుడు రవికుమార్ ఆస్తులపై సమగ్ర దర్యాప్తునకు ఎసిబి డిజికి ఆదేశం

లోక్‌అదాలత్ న్యాయమూర్తినీ వదలని కోర్టు

గత టిటిడి ఛైర్మన్, అధికారులపైనా విచారణ జరపాలన్న జడ్జి

**తిరుమల, అక్టోబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** మూడుసంవత్సరాల క్రిందట తిరుమల పరకామణిలో విదేశీకరెన్సీ చోరీజరిగిన కేసులో జరిగిన పరిణామలన్నిటిపై పూర్తిస్థాయిలో సమగ్రదర్యాప్తుకు హైకోర్టు ధర్మాసనం సిఐడిని ఆదేశించింది. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి ఆ తరువాత చోటుచేసుకున్న అంశాలపై ,లోక్‌అదాలత్‌లో రాజీచేసుకోవడం వరకు అన్ని కోణాల్లోనూ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి డిసెంబర్ 2వతేదీకి గడువు విధించింది. అలాగే పరకామణిలో గుమస్తా అయిన సివి రవికుమార్ నిందితుడు ఆస్తులపై దర్యాప్తుకు అవినీతినిరోధకశాఖ(ఎసిబి)డిజికి ఆదేశాలిచ్చింది. ఈ కేసుతో సంబంధం ఉన్న గత టిటిడి ఛైర్మన్, అధికారులు, పోలీసు అధికారులతోబాటు లోక్‌అదాలత్‌లో పరకామణికేసు రాజీచేసిన న్యాయమూర్తిపై కూడా చర్యలు చేపట్టాలని హైకోర్టు సూచించడం సంచలనంగా మారింది. అత్యవసరంగా సిబిసిఐడితో విచారణకు ఆదేశించడంతో పరకామణి చోరీ వ్యవహారంలో 'పెద్ద'లుగా వ్యవహరించి చేతివాటం చూపిన వారికి, అధికారులకు చెమటలు పడుతున్నాయి. ఎటుపోయి ఈ కేసు విచారణ ఎక్కడకు దారితీస్తుందనే భయం గుండెల్లో గుబులు పుట్టిస్తోంది.

2023లో పరకామణి చోరీ కేసులో తిరుమల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదుచేసినా, ఆ తరువాత విచారణ చేయకుండా అడ్డుకున్న దెవరు?వారిపై ఎవరి ఒత్తిడి పనిచేసింది, లోక్‌అదాలత్‌తో రాజీకి ప్రోత్సహించిన అధికారులు, గతబోర్డు పెద్దలెవరనేది ఇప్పుడు సిఐడి చేపట్టే విచారణలో వెలుగుచూడనున్న కీలక అంశాలు. తిరుమల తిరుపతిదేవస్థానం చరిత్రలోనే ఇలాంటి చోరీ కేసు నమోదుకాలేదు. ఆపైగా చోరీచేసిన గుమస్తా టిటిడి ఉద్యోగి కూడా కాకపోవడం మరో కొసమెరుపు. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి కోట్లాదిమంది భక్తులు విశ్వాసంతో మొక్కుబడులుగా హుండీకి కానుకలు సమర్పిస్తారు. ఆ కానుకలను లెక్కించే పరకామణి భవనంలో అనధికార వ్యక్తికి ఎంతో బాధ్యత ఉన్న పరకామణిలో గుమస్తాగా నియమించి విధులు నిర్వర్తింపచేయడం కూడా పెద్ద తప్పిదంగానే తెలుస్తోంది. ఏకంగా ఆయన దేవునిసొమ్ము అనే పాపభీతి,భయం లేకుండా,నిర్భయంగా ఏకంగా 920 అమెరికల్ డాలర్లు చోరీ చేయడం,ఆపై 72వేల రూపాయలు విలువ మాత్రమేనని అప్పటి టిటిడి బోర్డుపెద్దలు, ఓ ఉన్నతాధికారి, పోలీసు అధికారులు కలిసి సులభంగా కొట్టిపారేయడం ఇప్పుడు సంచలనం రేకెత్తిస్తోంది. తప్పుచేసిన >>2

## అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ గడువు పొడిగింపు

**విజయవాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ గడువును ఎపి ప్రభుత్వం పొడిగించింది. మరో మూడు నెలలపాటు గడువు పొడిగిస్తూ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. వాస్తవానికి అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ గడువు ఈ నెల 23తో ముగిసింది. అయితే గడువు పెంచాలంటూ ప్రభుత్వంపై పలు ఆవాశిత ప్రాంతాల వారు, ఇతరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులతో జనవరి 23 వరకూ లే అవుట్లు, ప్లాట్‌లు రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ దిశలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక గడువును పెంచే అవకాశం లేదని ప్రభుత్వం వెల్లడించింది. ఈ >>2

# సహాయ శిబిరాలు సిద్ధం

తుఫాన్ బాధితులకు 24 గంటలూ అత్యవసర సేవలు

క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అండగా నిలవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మంత్రి లోకేష్ ఆదేశం



సోమవారం తుఫాన్ తాజా పరిస్థితులను మంత్రి నారా లోకేష్‌కు వివరిస్తున్న సీఎస్ విజయానంద్

**విజయవాడ,అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు కీలక ఆదేశాలు జారీచేశారు. ముఖ్యంగా తుపాను ప్రభావం అధికంగా ఉండే నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. తుఫాను సహాయక చర్యల పర్యవేక్షణ బాధ్యతను మంత్రి నారా లోకేష్‌కు సీఎం చంద్రబాబు అప్పగించారు.కేంద్రంతోను, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంతోను సమన్వయం చేసుకుంటూ తుఫాను ప్రభావిత ప్రాంతాల వారికి సహాయకచర్యలు అందించాలని ఆదేశించారరు.ఈ క్రమంలో నారా లోకేష్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, హోంమంత్రి అనితలతో కలిసి పరిస్దితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు., ఈ సందర్భంలో లోకేష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాచారం ప్రకారం తుపాను కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ శాఖలన్నీ సమష్టిగా పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అవసరమైతే సహాయక చర్యలలో కూటమి పార్టీల కార్యకర్తలు కూడా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. తుపాను ప్రభావిత తీరప్రాంతాలు, లంక గ్రామాల్లోని ప్రజల కోసం తక్షణమే సహాయ శిబిరాలను ఏర్పాటు చేయాలని >>2



పునరావాస కేంద్రాల్లోని


# ప్రజల ఇళ్లకు పూర్తి భద్రత

గర్భిణులు, బాలింతలు, వృద్ధులను సురక్షిత ప్రదేశాలకు తరలించి వైద్యసేవలందించాలి: డిసిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనున్న నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా పరిధిలోని 12 మండలాల పరిధిలో తుపాను ప్రభావం ఉండనున్న క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. సమాచారం కోసం అత్యవసర ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. మొంథా తుపాను ప్రభావం, ముందస్తు సహాయక చర్యలపై జిల్లా ఇంఛార్జి మంత్రి పి. నారాయణ, స్పెషల్ ఆఫీసర్ శ్రీ కృష్ణ తేజ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావం కాకినాడ జిల్లా పరిధిలోని 12 మండలాలపై ఉండనున్నట్టు వాతావరణ శాఖ హెచ్చరికల ద్వారా తెలుస్తోంది. ముందుగా తీర ప్రాంత గ్రామాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలి. ఇప్పటికే 260 పునరావాస కేంద్రాలను గుర్తించినట్టు అధికారులు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, పాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. పిఠాపురం నియో జకవర్గంతో పాటు కాకినాడ జిల్లావ్యాప్తంగా గర్భిణి స్త్రీలు, బాలింతలు, వృద్ధులను గుర్తించి సురక్షి త ప్రాంతాలకు తరలించాలి. ఇప్పటికే 142 మంది గర్భిణులను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. **కాకినాడ జిల్లాకు రూ. కోటి అత్యవసర నిధి:** తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అత్యవసర సాయం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ. 19 కోట్ల విడుదల చేసింది. అందులో కాకినాడ జిల్లాకు కోటి రూపాయిలు కేటాయించారు. ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీ, ఇళ్ల కూలడం, దెబ్బ తినడం వంటి సంఘటనలు జరిగితే తక్షణ సాయం చేయాలన్నారు,

28-10pg2exHMNWJQE.qxd:28-10pg2exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1





సోమవారం ముంబయిలో 'మారిటైమ్ వీక్' కార్యక్రమంలో పాల్గొని శివాజీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్ షా

# శ్రీకాకుళం నుంచి నెల్లూరు దాకా రెడ్ అలర్ట్

>> ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తుపాను అల్లకల్లోలం సృష్టిస్తోంది. సముద్ర తీరాల నుంచి గమనిస్తూ అలలు ఎగిరిపడుతున్నాయి. గడిచిన 6 గంటల్లో గంటకు 16 కి.మీ. వేగంతో కదిలిన మొంథా తుపాను విశాఖకు దక్షి ణ ఆగ్నేయంగా 650 కి.మీ. దూరంలోనూ చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 590 కి.మీ. దూరంలో మొంథా తుపాను కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ వాయవ్యంగా కదిలి 12 గంటల్లో తీవ్ర తుపానుగా మారే అవకాశం, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది. రేపు సాయంత్రం లేదా రేపు రాత్రికి తీవ్రతుపానుగా తీరం దాటే అవకాశం. మచిలీపట్నంకళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కి.మీ. వేగంతో ఈదురుగాలులు, కాకినాడ పరిసర సముద్రంలో మీటరు ఎత్తున ఎగిసిపడనున్న సముద్ర అలలు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఒకట్రెండు చోట్ల అత్యంత భారీ వర్షాలు. ఇవాళ్ శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లాల వరకు రెడ్ అలర్ట్ జారీ, రాయలసీమ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ.మత్స్యకారులు ఐదు రోజులపాటు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు.

**అన్ని పోర్టుల్లో ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ:** చేశారు. ఇప్పటికే అన్ని కలెక్టర్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. విశాఖకు దక్షి ణ ఆగ్నేయంగా 710 కిలోమీటర్ల దూరంలో, కాకినాడకు ఆగ్నేయంగా 680 కిలోమీటర్ల దూరంలో, చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 600 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉంది. తీరం వెంట 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. మొంథా తుపాను ప్రభావంతో ఏపీ లోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో చిరు జల్లులు కురుస్తున్నాయి. కాకినాడలో ఈ ఉదయం చిరు జల్లులు పడగా, ఉదయం 10 గంటల సమయం తర్వాత వర్షం తీవ్రత పెరిగింది.

**రాయలసీమ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ:** నేడు శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లాల వరకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాయలసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మత్స్యకారులు ఐదు రోజుల పాటు వేటకు వెళ్లొద్దన్నారు. అన్ని పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలను అధికారులు జారీ చేశారు. మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఒకట్రెండు చోట్ల అత్యంత భారీ వర్ష సూచనలు ఉన్నట్లు చెప్పారు. తీర ప్రాంతాల్లో ఉండే ప్రజల కోసం అధికారులు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మచిలీపట్నంకళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో మంగళవారం తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తుపాను ప్రభావంపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. విజయవాడ కలెక్టర్ లక్ష్మీ ్మశ, సీపీ రాజశేఖర్‌బాబుతో పాటు వివిధ శాఖల అధికారుల సమీక్షలో పాల్గొన్నారు. తుపాను అప్రమత్తత, అన్ని శాఖల సమన్వయంపై కలెక్టర్ చర్చించారు. కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండల స్థాయిల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. తుపాను ప్రభావం తగ్గే వరకు వరి, పత్తి కోతలు చేయొద్దని కలెక్టర్ విజ్ఞప్తిచేశారు.

**ప్రభుత్వం సహాయక చర్యల కోసం రూ.19 కోట్లు విడుదల:** 'మొంథా' తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ముందస్తు చర్యలు చేపట్టింది. తుపాను ప్రభావం దృష్ట్యా అధికారులకు సెలవులు రద్దు చేశారు. ప్రభుత్వం సహాయక చర్యల కోసం రూ.19 కోట్లు విడుదల చేసింది. ఎస్డీఆర్ఎఫ్, ఏపీఎస్డీఎంఏ కేంద్రాలు, 16 శాటిలైట్ ఫోన్లు ఏర్పాటు చేశారు. 57 తీర ప్రాంత మండలాల పరిధిలో 219 తుపాను షెల్టర్లు ఏర్పాటు చేశారు. సముద్రంలోని 62 మెకనైజ్డ్ బోట్లను ఒడ్డుకు రప్పిస్తున్నారు. సముద్ర తీరాల్లో పర్యాటకుల రాకపోకలపై నిషేధం విధించారు.

**విద్యాసంస్థలకు కొనసాగుతున్న సెలవులు:** అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో విద్యా సంస్థలకు ఎల్లుండి వరకు సెలవులు ప్రకటించారు. పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, కడపలో విద్యా సంస్థలకు రేపటి వరకు సెలవులు ప్రకటించారు. నెల్లూరు జిల్లాలోని విద్యా సంస్థలకు కలెక్టర్ హిమాన్షు శుక్లా నేడు మంగళవారంసెలవు ప్రకటించారు. తుపాను దృష్ట్యా జిల్లాల్లో విపత్తు బృందాలు మోహరించాయి. సహాయక చర్యల కోసం 9 ఎస్డీఆర్ఎఫ్, 7 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉంచారు. తుపాను దృష్ట్యా జిల్లాలకు టీఆర్27 కింద నిధులు మంజూరు చేశారు. వీటితో సహాయ శిబిరాలు, తాగునీరు, ఆహర ఏర్పాట్లు చేస్తున్నారు. విజయనగరం జిల్లాలోని ముక్కాం తీరప్రాంత గ్రామంలో జిల్లా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్ పర్యటించారు. మత్స్యకారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.మొంథా తుపాను వేళ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొంథా తుపాను వేళ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దు. ప్రజలందరూ భయపడకుండా ప్రశాంతంగా ఉండాలి. అత్యవసర కమ్యూనికేషన్ కోసం మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకుంటూ ఉండాలి. వాతావరణ హెచ్చరికల కోసం టీవీలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ఛాఫ్ చేయాలి. అన్ని ఎలక్ట్రికల్ ఉపకరణాలు, గ్యాస్ కనెక్షన్లను తీసి వేయాలి. తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. మీ భద్రత, మనుగడ కోసం అవసరమైన వస్తువులతో అత్యవసర వస్తు సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలి. ప్రభుత్వ అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలి. మీ పత్రాలు, సర్టిఫికెట్లు, విలువైన వస్తువులను సురక్షి తంగా ఉంచుకోవాలి. మీ ఇళ్లు సురక్షితం కాకపోతే తుపాను ప్రారంభం కాకముందే సురక్షితమైన ఆశ్రయానికి చేరుకోవాలి. పాత భవనాలు, చెట్లు, విద్యుత్తు తీగలు, స్తంభాల కింద ఎప్పుడూ ఉండకూడదు. పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడును విప్పి వాటిని వదిలేయాలి. మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమైంది. కడప కలెక్టరేట్ నుంచి క్షేత్రస్థాయి అధికారులతో ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్ ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. విపత్తును ఎదు ర్కొనేందుకు అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. ఎలాంటి విప త్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

# భయపడకండి

>> కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకునే బాధ్యతను మంత్రి లోకేష్‌కు ముఖ్యమంత్రి అప్పగించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3వేలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని పేర్కొన్నారు. కుటుంబానికి 25కిలోల బియ్యంతో పాటు, నిత్యావసరాలను పంపిణీ చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాల్లో అత్యవసర వైద్యసేవలు అందించే సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. భవిష్యత్తులో వచ్చే తుఫాన్లను ఎదుర్కొనేలా విధంగా ఈ కార్యచరణ ఒక రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం అధికారులకు సూచించారు.

**ఉమ్మడి కృష్ణాజిల్లాలో అతిభారీ వర్షాలకు అవకాశం:** ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ. దూరంలో ఉన్న మొంథా తుఫాన్, 16 కి.మీ వేగంతో తీరానికి చేరువ అవుతోందని ఈ సమావేశంలో అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. దీని ప్రభావంతో ఇప్పటికే ఉత్తర, దక్షి ణ కోస్తాలో వర్షాలు కురు స్తున్నాయని, మంగళవారం కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. విద్యాసంస్థలకు ఇప్పటికే సెలవులు ప్రకటించామని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరినీ వెనక్కి రప్పించినట్టు వెల్లడించారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని తెలిపారు. మంగళ వారం రాత్రికి తుపాన్ తీరానికి చేరే అవకాశం ఉందన్నారు. ఎక్కువ వర్షపాతం కురిసే ప్రాంతాలను గుర్తించి జిల్లా అధికారులు ముందస్తు రక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎన్డీఆర్, ఎస్డీఆర్ దళాలు అందుబాటులో ఉండాలని, ఫైర్ సర్వీసెస్ కూడా అలెర్ట్‌గా ఉండాలని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ టీమ్, రహదారులు భవనాల శాఖ, విద్యుత్ శాఖ పూర్తి అప్రమత్తతో వ్యహరించాలన్నారు. రహదారులు కోతకు గురైనా, విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడినా వెంటనే పునరుద్ధరించేలా మెటీరియల్, మిషనరీ సిద్ధం చేయాలని, కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. తుపాను అనంతరం అంటువ్యాధులు సోకకుండా పారిశుధ్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. తుపాను సమయంలో గర్భిణిలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా 108, 104 వాహనాలను అందుబాటులో ఉంచి వైద్య సౌకర్యాలు కొనసాగేలా చూడాలన్నారు. యాంటీ స్నేక్ వెనోమ్, యాంటి ర్యాబిస్ వ్యాక్సిన్లు కూడా అన్ని పీహెచ్‌సీల్లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. మరోవైపు పంటనష్టం సంభవించకుండా టార్పాలిన్లు విరివిగా ఉంచాలని, పశుసంపద నష్టపోకుండా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో 851 జేసీబీలు, 757 పవర్ సాలు సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, ఏ ప్రాంతంలో అందుబాటులో ఉంచారనేది మ్యాపింగ్ చేయాలని, తుపాన్ అనంతరం వీటన్నింటి వినియోగంపైనా ఆడిటింగ్ చేస్తామని సీఎం చెప్పారు. వరద నీరు వెళ్లేందుకు వీలుగా డ్రెయిన్లలో బ్లాక్స్ లేకుండా పటిష్టం చేయాలని నిర్దేశించారు.

**విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు:** "తుపాన్ తీరం దాటే సమయంలో ఆస్తి, ప్రాణ నష్టం జరిగేందుకు అవకాశం ఉంటుంది. ఆ సమయంలో ప్రజలు ఎవరూ బయటకు రాకుండా అలర్ట్ చేయాలి. ఎప్పటికప్పుడు సందేశాలు పంపించి అవగాహన పెంచాలి. తిత్లీ, హరికేన్, హుద్‌హుద్ తుపాన్లపై అనుభవాన్ని ఇందుకు వినియోగించాలి. అన్ని రిజర్వాయర్లు, ట్యాంకులు ఎలా నిర్వహించాలనే దానిపై జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయండి. రియల్ టైమ్‌లో నీటి ప్రవాహాలను పర్యవేక్షించాలి. బలమైనగాలులకు కూలిపోయే అవకాశం ఉన్న చెట్లకొమ్మలను ముందుగానే తొలిగించాలి" అని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. అలాగే తుపాన్ రక్షణ విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖలకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 97 రైలు సర్వీసులు రద్దు

## విజయవాడ డిఆర్ఎం మోహిత్ సోనాకియా

## తుఫాను ప్రభావంతో అప్రమత్తమైన రైల్వేశాఖ

**విజయవాడ.అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మొంథా తుపాను కమ్ముకొస్తున్న నేపథ్యంలో దక్షి ణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. తుపాను ప్రభావం ఉండనున్న ప్రాంతాల్లో రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ పర్యటించారు. ప్రభావిత ప్రాంతాల్లో హై ఎలర్ట్ ప్రకటించారు. అనంతరం విజయవాడలో డివిజన్ అధికారులతో ఆయన సమావేశమై పలు సూచనలు చేశారు. తీసుకున్న చర్యలను జీఎంకు విజయవాడ డీఆర్ఎం మోహిత్ సోనాకియా వివరించారు.

**రద్దయిన రైలు సర్వీసుల వివరాలు :** విజయవాడ డివిజన్ మీదుగా నడిచే 54 రైళ్లను దక్షి ణమధ్య రైల్వే రద్దు చేసింది. రేపు (మంగళవారం), ఎల్లుండి (బుధవారం) బయలుదేరే పలు ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దయ్యాయి. రాజమండ్రి, నిడదవోలు, గుంటూరు, కాకినాడ నుంచి బయలుదేరేవి, తెనాలి, మార్కాపురం, మచిలీపట్నం, నర్సాపురం నుంచి బయలుదేరేవి, విశాఖ, ఒంగోలు, భీమవరం, మాచర్ల నుంచి బయలుదేరే రైళ్లు రద్దు చేశారు. రైళ్ల గురించిన సమాచారాన్ని ప్రయాణికుల మొబైల్‌కు సందేశాలు ద్వారా పంపినట్లు అధికారులు తెలిపారు.

**ప్రయాణికుల భద్రత దృష్ట్యా 43 రైళ్ల సర్వీసులు రద్దు :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి మొంథా తుపానుగా మారడంతో ఈస్ట్ కోస్ట్ రైల్వే అప్రమత్తమైంది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా 43 రైళ్ల సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించాల్సిన పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే, రద్దుచేసిన రైళ్ల జాబితాను 'ఎక్స్'లో పోస్టు చేసింది.

# తుఫాన్ ప్రభావంతో విమానసర్వీసులు రద్దు

**గన్నవరం, అక్టోబరు 27, ప్రభాతవార్త :** తీవ్రతుఫాన్ మెంతా ప్రభావానికి పలు విమానసర్వీసులు రద్దుచేస్తున్నట్లు విజయవాడ విమానాశ్రయ అధికారులు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో మంగళవారం భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయన్న అంచనాల నేపథ్యంలో మంగళవారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంనుండి రాకపోకలు సాగించే 8 ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానసర్వీసులు రద్దయ్యాయి. విశాఖపట్నం-గన్నవరం మధ్య తిరిగే ఐఎక్స్ 2819, గన్నవరం-హైదరాబాద్ ఐఎక్స్ 2862, ఐఎక్స్ 2875 బెంగుళూరు-గన్నవరం, ఐఎక్స్ 2876 గన్నవరం-బెంగుళూరు, ఐఎక్స్ 976షార్జా-గన న్నవరం , ఐఎక్స్ 975 గన్నవరం-షార్జా, ఐఎక్స్ 2743 హైదరాబాద్-గన్నవరం, ఐఎక్స్ 2743 గన్నవరం-విశాఖపట్నం విమానసర్వీసులను రద్దు చేసారు. విశాఖపట్నం నుండి వెళ్ళే ఎయిరిండియా, ఇండిగో విమానసర్వీసులను రద్దు చేసినట్లు సమాచారం.

# క్రమబద్ధీకరణ గడువు పొడిగింపు

>> క్రమంలో ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి మరో మూడు నెలల పాటు రాష్ట్రంలో అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ గడువు లభించింది.

# నిత్యావసరాలు పంపిణీ

>> ప్రభావిత 12 జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతో పౌర సరఫరాలు శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణ, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి మొత్తం 12 జిల్లాలో యుద్ధప్రాతిపదికన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఈ జిల్లాల్లో 14,145 రేషన్ డిపోలు ద్వారా 7 లక్షలు కార్డు దారులు కుటుంబాలకు నిత్యవసర సరుకులు సబ్సిడీ రూపంలో రేపు ఉదయం 9:00 గంటలు నుండి అందిస్తున్నామని అన్నారు. మొంథా తుపాను ముందస్తు చర్యల్లో భాగంగా ఏలూరు జిల్లాలో టార్పాలిన్లు రైతు సేవా కేంద్రాల్లో ఉంచామని రైతులు వాడుకోవచ్చునని తెలిపారు. ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకూడదన్నదే కూటమి ప్రభుత్వ లక్ష ్యం అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో 626 వివిధ కంపెనీల బంకులలో 35,443 లీటర్లు డీజిల్ ఆయిల్, పెట్రోల్ అదనంగా నిల్వలను అందుబాటులో ఉంచి, కొరత లేకుండా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న 1,500 మిల్లులను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు నుంచి తడిసిన ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇప్పటికే కోత కోసిన వరి ధాన్యం వ్యవసాయ అధికారుల సహకారంతో పౌరసరఫరాల సంస్థ మేనేజర్లు మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. గత ఏడాది మాదిరిగానే టార్పాలిన్లు, తాళ్లు, ఇసుక సంచులు, ప్లాస్టిక్ షీట్లు అందుబాటులో ఉంచామని అవసరాన్ని బట్టి వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సమాచార వ్యవస్థలో ఏటువంటి అంతరాయం లేకుండా చూడాలని, సెల్ టవర్స్ దగ్గర ఏర్పాటు చేసిన జనరేటర్లుకు సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారా డీజిల్ ను ఉచితంగా సరఫరా చేస్తున్నామని, సమాచార వ్యవస్థ బాగుండేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.

# వీధికుక్కల బెడదను నివారించలేరా?

## సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** వీధి కుక్కల కేసులో రాష్ట్ర ప్రభుత్వాలపై సోమవారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ కుక్కలను పట్టుకోవడం, వాటి సంతానోత్పత్తిని నిరోధించడం, వాటిని శిబిరాలకు తరలించడంపై తీసుకుంటున్న చర్యలు తెలియజేసేలా అఫిడవిట్లు దాఖలు చేయకపోవడాన్ని ప్రశ్నించింది. ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత కూడా వీధి కుక్కల దాడులు నమోదవుతోన్న నేపథ్యంలో న్యాయస్థానం నుంచి తీవ్ర స్పందన వచ్చింది. రాష్ట్రాల నుంచి ఇంతవరకు ఎలాంటి స్పందన రాలేదు. వీధి కుక్కల దాడులు పెరుగుతున్నాయి. నిరంతరం ఈ ఘటనలు జరుగుతున్నాయి. ఆ బెడద వల్ల విదేశాల్లో భారత్‌ను చెడుగా చిత్రీకరిస్తున్నారు. మేం కూడా వార్తా కథనాలను చూస్తున్నాం.

# నేటి నుంచి 12 రాష్ట్రాలు, యుటిల్లో 'సర్'

>> సెకండ్ ఫేజ్ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన ప్రక్రియ మంగళవారం నుంచే మొదలు కానుందని వివరించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రారంభం అవుతుందని సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెల్లడించారు. దేశంలోని 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ఓటర్ల జాబితా సవరణ జరుగుతుందని, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాలతోపాటు అండమాన్ అండ్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి వంటి కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ప్రతి ఓటరు ఇంటిని కనీసం 3 సార్లు సందర్శించి కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడానికి ఏవైనా తప్పులను సరిదిద్దుతారని సీఈసీ జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఫారం6, డిక్లరేషన్ ఫారాలను సేకరించి, కొత్త ఓటర్లు ఫారాలను నింపడానికి, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) లేదా అసిస్టెంట్ ఈఆర్ఓకి అందజేస్తారని తెలిపారు. ఎస్ఐఆర్ రెండో దశ శిక్షణ కార్యక్రమాలు మంగళవారం నుంచి ప్రారంభం అవుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ తెలిపారు.

# పరకామణి కేసుపై సిఐడి దర్యాప్తు

>> వాడిని శిక్షించాల్సిన టిటిడి అధికారులు, పోలీసుశాఖ లోక్‌అదాలత్‌లో రాజీ ధోరణికి తీసుకెళ్ళడం ఎంతవరకు సరైందనే వాదనలు ఇప్పుడు అన్ని వర్గాల్లోనూ హాట్‌టాపిక్‌గా మారింది. టిటిడి ప్రస్తుత ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ కూడా టిటిడి అనుమతిలేకుండానే చోరీ కేసులో పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్‌రాజీచేసుకోవడాన్ని తప్పుపట్టారు. హైకోర్టులో ఇదే అంశాన్ని తెలియజేస్తూ కౌంటర్ పిటిషన్ దాఖలు చేయడంతో ఇప్పుడు ఏం జరగనుందనేది పోలీసుశాఖలో భయంగొల్పిస్తోంది.ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ కౌంటర్‌దాఖలు చేసి కేసు రాజీలో తనకెలాంటి దురుద్దేశం లేదని పేర్కొనడం వెనుక అంతర్యమేమిటనేది కొందరు పోలీసు అధికారులు తప్పుపడుతున్నారు. టిటిడి పరిధిలోని అంశం గనుక బోర్డు, ఉన్నతాధికారులు ఆదేశాలు పాటించాలి. మరీ నేరం జరిగినా ఆయన ఫిర్యాదిదారుడుగా రాజీ చేసుకున్నాననడం ఎంతవరకు కరెక్ట్‌కూడా ఇప్పుడు సిఐడి విచారణలో తేలనుంది. సిఐడి డిసెంబర్ 2వతేదీకి ఇచ్చే దర్యాప్తు నివేదికలో పేర్కొనే సంచలన విషయాలపై పూర్వ టిటిడి ఉన్నతాధికారి, కొందరు పూర్వ పోలీసు అధికారుల ఉద్యోగాలకు కూడా ఇబ్బంది కలిగే అవకాశం లేకపోలేదు.

**దర్యాప్తు నిందితుడు రవికుమార్‌చుట్టూనే:** దేవునికి భక్తులు కానుకలుగా సమర్పించే కరెన్సీ నోట్లు, చిల్లరనాణేలను టిటిడి పరకామణి భవనంలో లెక్కింపు చేస్తుంది. ఎంతో అమూల్యమైన ఈ వ్యవహారంలో బాధ్యతగా టిటిడి డిప్యూటీ ఇఒ, సూపరింటెండెంట్ స్థాయి అధికారులతో బాటు విజిలెన్స్‌విభాగం పర్యవేక్షణ ఉంటుంది. విజిలెన్స్ విభాగం టిటిడి పరిధిలో ఉన్నా డిప్యూటేషన్‌పై పోలీసుశాఖ నుండి వచ్చే సిఐలు, డిఎస్పీ అధికారులు విధుల్లో ఉంటారు. వీరి కాలపరిమితి రెండేళ్ళు. టిటిడిలోకి వచ్చిన తరువాత డిప్యూటేషన్ అధికారులను తిరిగి వారి మాతృసంస్థలకు బదలాయించాలి. అయితే టిటిడిలో ఉన్న విఐ, ఏవిఎస్ఒ, విఎస్ఒల హోదా పరపతి, సామంతరాజుల్లా మందీమార్బలంతో సకలం జరిగిపోతూ రాజకీయపెద్దల అండతో ఏళ్ళతరబడి రకరకాల హోదాల్లో కాలం వెల్లబుస్తున్నారు. ఇలాంటి సమయంలో టిటిడిలో ఏదేని తప్పులు జరిగినా ఆ అదికారులదే బాధ్యత వహించాల్సి ఉంటుంది. మరీ పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ వ్యవహారం ఇందుకు భిన్నంగా మారి, ఫిర్యాదిదారుడు తానే కావడంతో కేసు రాజీచేసుకునే అర్హత తనకుందని పిటిషన్‌లో పేర్కొనడం ఇప్పుడు రానున్న రోజుల్లో టిటిడి విజిలెన్స్‌విభాగంలో ప్రక్షాళన తప్పదనేది కూడా చర్చమొదలైంది. పైగా టిటిడిలో ప్రత్యేకంగా విజిలెన్స్‌విభాగం పోలీస్ సిబ్బంది లేకపోవడం కూడా ఇలాంటి తప్పిదాలకు అవకాశం ఇచ్చినట్లేనని కొందరు ఉద్యోగులు వాదనలు. పరకామణిలో గుమస్తా అయిన సివి రవికుమార్ 2023ఏప్రిల్‌లో 920 అమెరికన్ డాలర్లు చోరీ చేసిన కేసు,ఎఫ్ఐఆర్, ఆ తరువాత దర్యాప్తు, అతను కూడబెట్టిన ఆస్తులు,కుటుంబసభ్యుల ఆస్తులు, బ్యాంక్‌ఖాతాలు, లోక్‌అదాలత్‌లో రాజీతో ఎవరెవరికి ఎంత మొత్తంలో లాభపొందారనేది సిఐడి నిగ్గుతేల్చాల్సిన కీలక అంశంగా మారింది.



సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో జరిగిన ఛాత్‌పూజ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

## సిఫారసు చేసిన జస్టిస్ గవాయ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా జస్టిస్ సూర్యకాంత్ పేరు ఖరారైంది. ప్రస్తుత చీఫ్ జస్టిస్ భూషణ్ ఆర్.గవాయ్ తన వారసుడిగా జస్టిస్ సూర్యకాంత్ పేరును కేంద్ర ప్రభుత్వానికి సోమవారం సిఫారసు చేశారు. దీంతో దేశ 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి మార్గం సుగమమైంది. జస్టిస్ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సిజెఐ పేరును సూచించాలని కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ కోరిన మీదట జస్టిస్ గవాయ్ ఈ సిఫారసు చేశారు. సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సూర్యకాంత్ నవంబర్ 24న నూతన సిజెఐగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆయన 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేసేంత వరకు, అంటే సుమారు 14 నెలల పాటు ఈ అత్యున్నత పదవిలో కొనసాగుతారు. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్‌లోని ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీ నుంచి 1981లో డిగ్రీ, రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి 1984లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. అదే ఏడాది హిసార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా తన ప్రాక్టీసును ప్రారంభించారు. 1985లో చండీగఢ్‌కు మారి పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2000 జులై 7న హర్యానా రాష్ట్రానికి అత్యంత పిన్న వయస్కుడైన అడ్వొకేట్ జనరల్‌గా రికార్డు సృష్టించారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత 2018 అక్టోబర్ 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. జస్టిస్ గవాయ్ సిఫారసుతో కేంద్ర ప్రభుత్వం త్వరలోనే జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై అధికారిక నోటిఫికేషన్ జారీ చేయనుంది.

# హైకోర్టు జడ్జిగా జస్టిస్ మానవేంద్రనాథ్

**విజయవాడ,అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆయనతో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు.జస్టిస్ మానవేంద్ర రాయ్ స్వస్థలం ఉమ్మడి విజయనగరం జిల్లా పార్వతీపురం.న్యాయవిద్య అభ్యసించిన తదుపరి 2002 లో జిల్లా జడ్జి క్యాడర్లో నియమితులై వీరు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో న్యాయ సేవలు అందజేశారు.2015 జూలై నుండి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గా మరియు 2019 జూన్ నుండి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందజేయగా 2023 నవంబర్ లో గుజరాత్ హైకోర్టుకు బదిలీపై వెళ్లారు.గుజరాత్ హైకోర్టు నుంచి బదిలీపై సొంత రాష్ట్రానికి వచ్చిన ఆయన తిరిగి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీ ్మనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి,పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ సభ్యులు మరియు హైకోర్టు ఉద్యోగులు,ఎపి లీగల్ సర్వీసెస్ అధారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సహాయ శిబిరాలు సిద్ధం

>> ఆదేశించారు. ఆ శిబిరాలలో నిరాశ్రయులకు అవసరమైన ఆహారం, తాగునీరు వంటి సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, దీనిని నివారించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేశ్ సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్‌లు, మందులను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా సంబంధిత శాఖ సిబ్బంది పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుపాను సమయంలో కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినకుండా చూసే బాధ్యతను సెల్ ఫోన్ ఆపరేటర్లు తీసుకోవాలని కోరారు.భారీ వర్షాలకు చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున ఇసుక బస్తాలు,యంత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పంట పొలాల్లో నీరు నిలిచిపోయే ప్రమాదం ఉన్నందున, నీటిని బయటకు పంపేందుకు అవసరమైన ఆయిల్ మోటార్లను సిద్ధంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. ఖిమొంథాఖి తుపాను పరిస్థితులను గమనిస్తూ ప్రజలంతాఅప్రమత్తంగా ఉండాలని, బాధితులకు ఏసాయం అవసరమైనా స్పందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం 24గంటలూ సిద్ధంగా ఉంటుందని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.

## వారం - వర్జ్యం

28-10-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
షష్ఠి ఉ.7.59
పూర్వాషాఢ మ.3.41
వర్జ్యం : రా.12.15-1.59
దు.ఉ.8.23-9.09
2) రా.10.18-11.04
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** దూర ప్రాంతాలలోని ఆత్మీయుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** నిలకడ లేని ఆర్థికవ్యవహారాలు చికాకు పరుస్తాయి.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో పురోభివృద్ధి ఒడిదుడుకులు లేకుండా సానుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం :** బంధువులతో మాట పట్టింపులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటారు.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. నూతన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** ఇంటి వాతావరణం ప్రోత్సాహకరంగా ఉంటుంది. బంధువుల కలయిక.

**తుల :** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**వృశ్చికం:** నూతన పెట్టుబడులకు అనుకూల కాలం. వస్త్రాల కొనుగోలు.

**ధనుస్సు:** మీ సన్నిహితుల నుండి సకాలంలో సహాయం అందకపోవచ్చు.

**మకరం:** ఎంతటి కార్యాన్నైనా పట్టుదలతో సాధిస్తారు. శుభవార్తలు వింటారు.

**కుంభం:** చిన్ననాటి మిత్రలను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు.

**మీనం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు ప్రభుత్వ పరంగా ఆహ్వానాలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


28-10Pg3exHMNWJQE.qxdo/pp:28-10Pg3exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1



# లాజిస్టిక్స్ అభివృద్ధికి రైలు రవాణా కారిడారే కీలకం

## నూతన పోర్టులకు రైల్వే కనెక్టివిటీ రావాలి

## రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



రైల్వే ప్రాజెక్ట్‌లపై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని నూతనంగా నిర్మించే పోర్టులను కూడా అనుసంధానించేలా రైల్వే కనెక్టివిటీ వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మూలపేట, విశాఖ, కాకినాడ, రామాయపట్నం తదితర పోర్టులకు కనెక్టివిటీని పెంచేలా లైన్లు వేయాలని సీఎం రైల్వే అధికారులకు సూచించారు. సోమవారం సచివాలయంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేలా ప్రణాళిక చేస్తున్నామని ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి ఉత్పత్తుల రవాణా కోసం రైల్వే సహకారం అవసరమని సీఎం అన్నారు. కేంద్రంతో కలిసి ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్ ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నడికుడిశ్రీకాళహస్తి, గుంటూరుగుంతకల్, గుణదలముస్తాబాద్ బైపాస్, రేణిగుంట, రాయదుర్గ్‌తుముకూరు మధ్య రైల్వేలైన్ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో చేపట్టిన రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం అధికారులతో సమీక్షి ంచారు. హైదరాబాద్‌బెంగుళూరు, అమరావతి మీదుగా హైదరాబాద్‌చెన్నై మార్గాల్లో హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్ కు సంబంధించిన ప్రతిపాదనలపై సీఎం చర్చించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించేలా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు రావాలని ముఖ్యమంత్రి సూచించారు. తిరుపతిని కలుపుతూ చెన్నై బెంగుళూరు హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్ ఉండేలా చూడాలన్నారు. మరోవైపు ఖరగ్ పూర్ నుంచి చెన్నై వరకూ డెడికేటెడ్ రైలు రవాణా కారిడార్ పైనా సమీక్షలో సీఎం దిశానిర్దేశం చేశారు. కొత్తగా 1564 కిలోమీటర్ల కొత్త మార్గాలకు సంబంధించిన పనులపై కూడా సీఎం ఈ సమీక్షలో చర్చించారు. ఏపీని లాజిస్టిక్స్ కారిడార్ గా మార్చేలా ప్రణాళికలు చేస్తున్నామని ప్రస్తుతం ఉత్తర దక్షి ణ భారత్ ల మధ్య కనెక్టివిటీ దిశగా పనులు జరిగాయని ఇక తూర్పు నుంచి పశ్చిమ రాష్ట్రాలను అనుసంధానించే ప్రాజెక్టులు కూడా చేపట్టాల్సి ఉందని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచనలు జారీ చేశారు. నడికుడి శ్రీకాళహస్తి మార్గంలో తదుపరి పనులు చేపట్టేందుకు అవసరమైన రూ.27 కోట్ల నిధుల్ని తక్షణం విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. కోటిపల్లి నర్సాపూర్ మార్గంలో కాకినాడ కోటిపల్లి అమలాపురం మార్గంలో రైలు సర్వీసు నడపాలని సూచించారు. అమరావతి, గన్నవరంలో నూతన రైల్వే కోచింగ్ టెర్మినళ్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని రైల్వే శాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం అంగీకారం తెలిపారు. వీటితో పాటు విజయవాడ, గుంటూరు నగరాల్లోనూ రైల్వే కోచింగ్ టెర్మినళ్లను విస్తరిస్తున్నట్టు అధికారులు వివరించారు. గుంటూరు గుంతకల్ డబ్లింగ్ పనులు వేగంగా చేపట్టాలని... కాజీపేట విజయవాడ మధ్య మూడో లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ఐకానిక్ రైల్వే స్టేషన్లు రాష్ట్రంలోని విజయవాడ, విశాఖ, తిరుపతిలను ఐకానిక్ రైల్వే స్టేషన్లుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నూతనంగా నిర్మించనున్న అమరావతి రైల్వే స్టేషన్ ను కూడా వినూత్నంగా నిర్మాణం చేపట్టాలన్నారు. విజయవాడ రైల్వే స్టేషన్ రీడెవలప్మెంట్ పనులు వేగంగా చేపట్టాలని తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణికుల సౌలభ్యం కోసం స్కైవాక్ నిర్మించాలని సీఎం సూచించారు. విశాఖలో జ్ఞానాపురం వైపు అభివృద్ధి చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉంటాయని సీఎం అన్నారు. ప్రస్తుతం మూడు స్టేషన్లతో పాటు నెల్లూరు, రాజమహేంద్రవరం స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్టు రైల్వే అధికారులు ముఖ్యమంత్రికి తెలియచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 73 స్టేషన్లను అమృత్ స్టేషన్ల కింద ఆధునీకరిస్తున్నామని రైల్వే అధికారులు వివరించారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో విడవని వర్షం



**తిరుమల,అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో తుఫాన్ ప్రభావంతో తిరుమలతో బాటు తిరుపతి జిల్లాలో తిరుమల,తిరుపతి,చంద్రగిరి ప్రాంతాల్లో బలమైన వాన కురుస్తోంది. ఉదయం గంటసమయం కురిసిన వాన మళ్ళీ మధ్యాహ్నం, సాయంత్రం నుండి కురుస్తోంది. ఓ వైపు వర్షం మరోవైపు విపరీతమైన చలితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యాసంస్థలకు కూడా వరుసగా మూడురోజులు సెలవులు ప్రకటించారు. కురుస్తున్న వానలతో వాతావరణం మారి చలితీవ్రత పెరిగింది. దీంతో చిన్నపిల్లలు, వృద్దులు చలికి వణుకుతున్నారు. వర్షాల కారణంగా తిరుమల ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం వుందని, వాహనదారులు ,భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్ హెచ్చరిస్తున్నారు.


## శ్రీవారి ఆశీస్సులతో సకలం సుభిక్షం

### రఘువిజయతీర్థస్వామి



**తిరుమల, అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మానవాళి సుభిక్షంగా ఉంటుందని కర్నాటక శ్రీకూడలి ఆర్యఅక్షోభ్యమఠం పీఠాధిపతి రఘువిజయతీర్థస్వామి తెలిపారు. పవిత్రమైన కార్తీక సోమవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా మహద్వారం వద్ద స్వాగతం పలికారు. వానలోనూ స్వామి ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బస్సు ప్రమాద మృతులకు కన్నీటి వీడ్కోలు



**వింజమూరు, (నెల్లూరు)అక్టోబర్ 27, ప్రభాతవార్త** కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి బెంగుళూరుకు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో సజీవ దహనమైన గోళ్ళ రమేష్ కుటుంబ సభ్యుల మృతదేహాలు ఆదివారం రాత్రికి గోళ్ళవారిపల్లికి ప్రత్యేక అంబులెన్స్ ద్వారా వచ్చాయి. సోమవారం ఉదయం జరిగిన అంతిమ యాత్రలో మృతులు గోళ్ళ రమేష్, అనూష, శశాంత్, మన్విత్‌లకు అశ్రునయనాలతో ఘనంగా కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. బస్సు ప్రమాద ఘటన తెలిసినప్పటి నుండి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వయంగా గోళ్ళవారిపల్లి గ్రామానికి వెళ్లి గోళ్ళ రమేష్ తండ్రి మాలకొండయ్యకు ధైర్యం కల్పిస్తూ అండగా అక్కడే ఉండి మృతదేహాలను స్వగ్రామంకు తీసుకొని వచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి అటు పార్టీ పెద్దలు దృష్టికి రమేష్ కుటుంబ పరిస్థితి వివరించి ఇటు జిల్లా నాయకులతో ప్రమాద ఘటన వివరిస్తూ వారి కుటుంబంలో ఒక్కడిగా వ్యవహరించిన ఎమ్మెల్యే తీరు గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఆదివారం రాత్రి కర్నూలు నుండి ప్రత్యేక అంబులెన్స్‌లో బయలుదేరిన మృతదేహాలు వస్తున్నాయని సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గోళ్ళవారిపల్లి గ్రామంలో మృతదేహాలను రాత్రికి ఉంచేందుకు మృతుడు ఇంటి వద్ద ఐస్ బాక్సులు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా సోమవారం ఖననం చేసే ప్రాంతం శుభ్రం చేయించాడు. ప్రమాద సంఘటన జరిగిన రోజు నుండి చివరి అంతిమ యాత్ర వరకు అన్ని ఖర్చులు ఎమ్మెల్యే భరించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెబుతూ గ్రామస్తులు అందరూ కూడా వారికి మనోధైర్యం కల్పించాలని కోరారు. సోమవారం అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో జనాలు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. గోళ్ళవారిపల్లిలో దు:ఖ వాతావరణం నెలకొంది. సోమవారం జరిగిన రమేష్ కుటుంబ సభ్యుల అంతిమ యాత్రలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని కన్నీరుమున్నీరయ్యారు. రమేష్ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఈ ప్రమాదం తనను మానసికంగా తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కష్టం ఏ ఒక్క కుటుంబానికి కలగకూడదని దేవుని ప్రార్థిస్తున్నాం అన్నారు. మృతుడు కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. గోళ్ళ మాలకొండయ్య కుటుంబానికి పార్టీ నుండి పది లక్షల రూపాయలు అందించడం జరిగిందన్నారు. అలాగే కాకర్ల చారిటబుల్ ట్రస్టు నుండి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ట్రస్టు నుండి రూ.5లక్షలు ఆర్థిక సాయం, అలాగే మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు స్వర్ణ భారతి ట్రస్టు ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. అంతే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి మరికొంత ఆర్థిక సహాయం అందనుందన్నారు.

ఆర్థికపరంగా మాలకొండ కుటుంబానికి భరోసా కొంత కలిగినప్పటికి, కుటుంబ సభ్యులు కోల్పోయిన లోటును తీర్చలేనిదన్నారు. వారి కుటుంబాన్ని అన్ని విదాల ఆదుకునే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. ప్రత్యేకంగా పోలీసు వారికి మీడియా మిత్రులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాళ్లరేవు మండల గ్రామాలకు సహాయక చర్యలపై దృష్టి సారించాలి

### అమలాపురం ఎంపి హరీష్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లాలో విలీనమై అమలాపురం పార్లమెంట్ పరిధిలో ఉన్న తాళ్లరేవు మండలంలోని గ్రామాల ప్రస్తుత పరిస్థితి పై అధికారులను హరీష్ ఆరా తీశారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షి ంచారు. అవసరమైతే చెయ్యాల్సిన సహాయక చర్యలపై దృష్టి సారించాలని ఎంపీ హరీష్ అధికారులకు సూచించారు. అలాగే ఈ సమావేశంలో పాల్గొన్న కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్‌లను విపత్కర పరిస్థితులు ఏర్పడితే తమ పరిధిలోని గ్రామాలకు పూర్తి సహాయ సహకారాలను అందించాలని ఎంపీ హరీష్ కోరినట్లు తెలిపారు.

## పరకామణి కేసులో ముందుకు ఎలా !

### - వైకుంఠద్వారదర్శనాలపై నేడు నిర్ణయం?

### - నేటి టిటిడి బోర్డు సమావేశంలో కీలక అంశాలు



**తిరుమల,అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడులుగా కానుకలు సమర్పించే పరకామణిలో చోరీ జరిగిన ఉదంతంపై కేసు హైకోర్టులో ఉండటంతో తదుపరి ఎలా వ్యవహరించాలనే అంశంపై టిటిడి బోర్డు చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ కేసులో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ హైకోర్టులో కౌంటర్ పిటిషన్ దాఖలు చేశారు. టిటిడి ప్రమేయం లేకుండా అప్పటి పరకామణి ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ కేసు రాజీచేసుకున్నారనే ప్రధాన ఆరోపణ వినిపించారు.ఇప్పుడు సిఐడితో విచారణకు,రవికుమార్ ఆస్తులపై ఏసిబికి కేసు అప్పగించడం సంచలనంగా మారింది. టిటిడికి ఎంతో ప్రతిష్టాత్మకమైన భక్తుల మనోభావాలతో ముడిపడిన విషయం కావున ఎలాంటి చర్యలు చేపట్టాలి, సిఐడికి ఇవ్వాల్సిన సమాచారం పై నేడు చర్చించనున్నారు. అలాగే గతనెలలో ముగిసిన సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఇటీవల దిగ్విజయంగా జరిపించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాల బహుమానం కూడా టిటిడి ఉద్యోగులకు 18వేల రూపాయలు మంజూరుచేయాలనేది టిటిడి ఉద్యోగ సంఘాల విజ్ఞప్తులు. గత ఏడాది 15,400 రూపాయలు బ్రహ్మోత్సవ బహుమానం అధికారులు మంజూరుచేశారని దాన్ని కొంతరెట్టింపు చేయాలని కోరుతున్నారు. ఎంత మొత్తంలో అందజేస్తారనేది బోర్డు సమావేశంలో స్పష్టత రానుంది. ఇక ఆలయంలో పవిత్రమైన ధనుర్మాసంలో ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో వైకుంఠద్వారాన్ని తెరచి ఉంచే విషయంపై రెండురోజులకే పరిమితం చేయనున్నారనేది వెల్లడికానుంది. ఇదేగాక తిరుమలలో ఔషధవనం ఏర్పాటు, ప్రసాదాలకు ఆహారపదార్థాలు టెండర్లు, టిటిడిపై దుష్ప్రచారాలు చేసేవారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి, గోశాల నిర్వహణ పై కార్యాచరణ వంటి అంశాలు చర్చకు రానున్నాయి.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

### ముందస్తు చర్యలు పకడ్బందీగా ఉండాలి : డిప్యూటీ సిఎం పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనున్న క్రమంలో కాకినాడ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై సోమవారం మంగళగిరి క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ, స్పెషల్ ఆఫీసర్ కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ల్లాలో 12 మండలాలపై ప్రభావం ఉంటుందనీ తెలిసిన క్రమంలో ముందస్తు చర్యలు పకడ్బందీగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి అవసరమైన ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సమకూర్చాలన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు, ఈతగాళ్లు సిద్ధంగా ఉన్నందున ఎలాంటి ఆందోళన అవసరం లేదని ప్రజలకు తెలియచేయాలన్నారు.తీరం దాటే సమయంలో గాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి విద్యుత్ స్తంభాలు పడిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి వాటి పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగుల వివరాలు తెలుసుకొని, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని.

## మొంథా తుఫాన్ ప్రభావం

### నేడు ప్రశాంతి.. విశాఖ సహా అనేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 27, ప్రభాత వార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి మొంథా తుపానుగా మారడంతో రైల్వేశాఖ అప్రమత్తమైంది. ప్రయాణికుల రక్షణ, భద్రత దృష్ట్యా భువనేశ్వర్ బెంగళూరు మధ్య తిరిగే ప్రశాంతి ఎక్స్ ప్రెస్, భువనేశ్వర్ సికింద్రాబాద్ మధ్య తిరిగే విశాఖ ఎక్స్ ప్రెస్ తోపాటు తూర్పు నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే అనేక రైలు సర్వీసులను రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది.

## శ్రీవారి దర్శనం ఆనందదాయకం - ప్రముఖులు




**తిరుమల,అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని పవిత్రకార్తీక మాసంలో దర్శనంతో అంతా ఆనందదాయకమని పలువురు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం జబర్థస్త్ రాకేశ్, సాయిప్రదీప్తి, ప్రవళ్ళిక, విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారులు సుభాష్‌కేశవ రావు, సీమాగార్గ్‌లు విఐపి బ్రేక్ సమయంలో కుటుంబంతో కలసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మేయర్ అనురాధ దంపతుల హత్యకేసు నిందితుల శిక్ష మళ్లీ వాయిదా

**చిత్తూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్ హత్య కేసులో నిందితుల శిక్ష మరోసారి వాయిదా పడింది. మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌ల హత్య కేసు తుది తీర్పు సోమవారం వెల్లడిస్తామని మూడు రోజుల క్రితం చిత్తూరు 6వ అదనపు జడ్జి కోర్టు ప్రకటించింది. ఈ మేరకు హత్యానేరం నిర్ధారించబడిన ఐదు మందిని పోలీసులు సోమవారం కోర్టు ఎదుట హాజరుపరిచారు. అయితే నిందితుల నుండి వాగ్మూలాలు తీసుకున్న కోర్టు ఈ నెల 30వ తేదీన తుది తీర్పు వెల్లడించనున్నట్లు జడ్జి శ్రీనివాసరావు తెలిపారు. చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లు 2015 నవంబర్ 17వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోనే దారుణ హత్యకు గురయ్యారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి మేయర్ దంపతుల హత్య కేసులో 23 మంది నిందితులను గుర్తించి వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు కోర్టులో 2016 ఫిబ్రవరి 18వ తేదీన కోర్టులో 23 నిందితులపై చార్జ్‌షీటు దాఖలు చేశారు. ఈ కేసు విచారించిన 6వ అదనపు కోర్టు 23 మంది నిందితుల్లో మేయర్ దంపతులను హత్య కేసులో ఐదు మందిని మాత్రమే నిందితులుగా నిర్ధారించి మిగిలిన వారిని విడుదల చేసింది. ఈ మేరకు మేయర్ దంపతులను హత్య చేసిన మొదటి ఐదు మంది నిందితులను పోలీసుల కస్టడీలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు సోమవారం మేయర్ దంపతుల హత్య కేసు నిందితులకు శిక్ష ఖరారు అవుతుందని అందరు భావించారు. అయితే ఈ కేసులో ప్రధాన నిందితులుగా వున్న చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌ల వాగ్మూలాలను కోర్టు సోమవారం మరోకసారి నమోదు చేసింది. ఈ మేరకు నిందితులు తమ ఆవేదనను కోర్టుకు విన్నవించుకున్నారు.

## తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ శాఖ అప్రమత్తం

### - విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్లు - డివిజన్లస్థాయిలో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు - ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతిరూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎపిఎస్పీడిసిఎల్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిఎస్పీడిసిఎల్ పరిధిలో తుఫాన్ ప్రభావం ఎక్కువ ఉండే జిల్లాల్లో అధికారులు, సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భాలలో విద్యుత్ పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. నెల్లూరు సర్కిల్‌కు చీఫ్ జనరల్ మేనేజర్ జె.రమణాదేవి, తిరుపతిసర్కిల్‌కు చీఫ్ జనరల్ మేనేజర్ పి.సురేంద్రనాయుడు, చిత్తూరు సర్కిల్‌కు చీఫ్ జనరల్ మేనేజర్ యం.ఉమాపతిలను నోడల్ ఆఫీసర్లగా నియమించామని తెలిపారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న ఎపిఎస్పీ డిసిఎల్ నుంచి అధికారులు, సిబ్బందితో (1505 మంది) కూడిన 124 బృందాలు తరలి వెళ్ళాయని తెలిపారు. ఎస్పీడిసిఎల్‌కు అవసరమైన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు, ఎబి స్విచ్‌లు, క్రాస్ ఆర్మ్స్, కండక్టర్, ఎబి కేబుల్ తదితర విద్యుత్ పరికరాలను కూడా తరలించినట్లు పేర్కొన్నారు. ఎపిఎస్పీడిసిఎల్ సంస్థ పరిధిలో సర్కిల్స్, డివిజన్స్ స్థాయిల్లో కంట్రోల్‌రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సరఫరా పున రుద్ధరణ పనులు వేగవంతం చేయడం కోసం అధికారులు, సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు అందుబాటులో ఉండాలన్నారు. వర్షం కురుస్తున్న సందర్భాలలో ప్రజలు విద్యుత్ స్తంభాలకు తాకవద్దని, లైన్ల కింద నిల్చోవద్దని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, లైన్ల తెగిపడటం లాంటి సంఘటనలను గుర్తించినట్లయితే తక్షణమే సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి గానీ లేదా టోల్ ఫ్రీ నంబర్లు-1912 లేదా 1800 425 1553 33కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.

## శ్రీవారికి తలనీలాలు సమర్పించిన కొడాలి నాని



**తిరుమల,అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఎప్పుడూ భిన్నంగా గడ్డంతో కనిపించే మాజీమంత్రి, వైసిపి నేత కొడాలి నాని సోమవారం ఉదయం తిరుమలలో వేంకటేశ్వర స్వామికి తలనీలాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. ఆయన చూడటానికి చాలా సన్నగాకనిపించారు. సోమవారం ఉదయం వైసిపి మాజీమంత్రులు కొడాలి నాని, పేర్నినాని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించి కానుకలు సమర్పించారు. ఆలయ అర్చకులు రంగనాయకుల మండపంలో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. చాలారోజుల తరువాత వీళ్ళు తిరుమలకు వచ్చారు.

## తుఫాన్ ప్రభావాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి, ప్రజలను అప్రమత్తం చేయాలి: ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మొంథా తుపాను ప్రభావంపై సోమవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నత స్థాయి అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ, ప్రత్యేక అధికారి కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ జి.బిందు మాధవ్, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ, అమలాపురం పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జీఎం.హరిష్ బాలయోగిలతో కలిసి హాజరయ్యారు.

## వైఎస్సార్సీ రాజకీయాలు చేస్తుందా? ఆ పేరుతో నేరాలను ప్రోత్సహిస్తుందా? మంత్రి లోకేష్

**విజయవాడ, అక్టోబరు 27 పభాతవార్త ప్రతినిధి:** వైసిపి రాజకీయాలు చేస్తుందా, ఆ పేరుతో నేరాలను ప్రోత్సహిస్తుందా ఆలోచించుకోవాలి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. పక్క రాష్ట్రంలోని ఓ గురుకుల పాఠశాలలో 2023 నాటి వీడియోను ఇప్పుడు అరకులో జరిగినట్లు ఒక కథనం రాసి వైకాపా అనుబంధ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలతో రాజకీయం చేద్దామనుకుంటున్న 'బ్లూ బ్యాచ్' సమాజానికి ప్రమాదకరమని ఎక్స్‌లో నారా లోకేష్ ఆరోపించారు..

'ఈ వార్త, వీడియోపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఫ్యాక్ట్ చెక్‌లో సంపూర్ణ వివరాలు అందించాం. కొద్ది రోజులు ఊరుకొని మళ్ళీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారు. ఈ ఫేక్ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు.

తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసుల్ని కోరుతున్నాను'అని లోకేష్ వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు & భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నో.నెం.61/DB/EE/R&B/SKL/2025-26 తేది: 24.10.2025
ర & భ శాఖ, డివిజన్ కార్యాలయం, శ్రీకాకుళం పరిధిలో గల ర & భ శాఖ, సబ్ డివిజన్ కార్యాలయం, హీర మండలం పరిధిలో పైపు కల్వర్టు నిర్మాణం నిమిత్తం రూ.18.20 లక్షల 01 పనికి tender.apeprocurement.gov.in ద్వారా ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ఫోన్ నెం.9440818048.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, డివిజన్ కార్యాలయం, శ్రీకాకుళం.
DIPR.NO. 17861/CL/ADVT/1/1/2022-23 తేది: 27.10.2025

28-10P g7exHMNWJQE.qxdO/P:28-10P g7exHMNWJQE.qxd 1/1/02 6:24 AM Page 1





## 787మంది గర్భిణులను వైద్యశాలలకు తరలింపు

విజయవాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: తుపాను ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా నెలలు నిండి ప్రసవానికి దగ్గరలో ఉన్న గర్భిణీలను వైద్యశాలలకు తరలిస్తున్నామని, కోస్తా జిల్లాల్లో ఇప్పటికే 787మందిని వైద్యశాలలకు తరలించినట్లు వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఏఎన్‌యంల నుండి సేకరించిన సమాచారం మేరకు ప్రసవానికి దగ్గర్లో ఉన్న గర్భిణీలను సామాజిక, ప్రాంతీయ, జిల్లా వైద్యశాలలకు తరలించారని చెప్పారు. హైరిస్క్ ఉన్న గర్భిణీల పట్ల వైద్యులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని, కృష్ణా జిల్లాలో 240, ఏలూరు జిల్లాలో 171, కోనసీమ జిల్లాలో 150, తూర్పుగోదావరి జిల్లాలో 142మంది గర్భిణీలను వైద్య శాలలకు తరలించినట్లు మంత్రి వివరించారు. తుపాన్ ప్రభావిత 17 జిల్లాలోనూ ఇదే విధంగా గర్భిణీలను వైద్య శాలలకు తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. తుపాన్ పునరావాస శిబిరాల వద్ద ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుల ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. ప్రతి వైద్యశిబిరంలోనూ వైద్యులు, ఏఎన్‌యం, ఆశావర్కర్‌ను నియమించా మన్నారు. ఇప్పటి వరకు 551 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తుపాన్ సహాయక విధుల్లో పాల్గొనే వైద్యఆరోగ్య సిబ్బంది హాజరును నిశితంగా పరిశీలిస్తున్నట్లు రాష్ట్రవైద్యఆరోగ్య శాఖ కార్య దర్శి సౌరభ్‌గౌర్ తెలిపారు. తుపాన్ సహాయక చర్యల్లో వైద్యఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామక స్కిల్ టెస్ట్ వాయిదా

విజయవాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: డా.ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఈనెల 29, 30 తేదీలలో నిర్వహించాల్సిన సిస్టం అడ్మినిస్ట్రేటర్, కంప్యూటర్ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగ నియామకాల స్కిల్ టెస్ట్ నవంబర్ 5, 6 తేదీలలో నిర్వహించటం జరుగుతుందని యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. వి రాధికా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో చేసిన మార్పును అభ్యర్థులు గమనించాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పవర్ పోకూడదు



- జిల్లాల కలెక్టర్లతో సమన్వయంతో చేసుకోవాలి
- విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టాలి
- విద్యుత్ సంస్థల సిఎండిలతో సిఎస్ టెలికాన్ఫరెన్స్

విజయవాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపాను నేపథ్యంలో, రాష్ట్ర విద్యుత్ సంస్థలు పూర్తి అప్రమత్తంగా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. తుపాన్ నేపథ్యంలో సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఎపి జెన్కో ఎండి ఎస్ నాగలక్ష్మి, జెఎండి ఎపి ట్రాన్స్కో జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, డిస్కాముల సిఎండీలు ఐ.పృథ్వీతేజ్, ఎల్. శివశంకర్, పి.పుల్లారెడ్డిలతో సిఎస్ సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షిస్తూ, అవసరమైనప్పుడు విద్యుత్ సరఫరా తక్షణం పునరుద్ధరించడానికి సమన్వయంతో చర్యలు చేపట్టాలని కె.విజయానంద్ సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే, పునరుద్ధరణకు కావాల్సిన సిబ్బంది, సామగ్రితో విద్యుత్ సంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

విద్యుత్ పునరుద్ధరణకు సంబంధించి ఎపిట్రాన్స్‌కో, ఎపిజెన్‌కోతో పాటు విద్యుత్ పంపిణి సంస్థలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజాభద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిఎస్ ఆదేశించారు. కంట్రోల్ రూములు, కమ్యూనికేషన్ వ్యవస్థల ద్వారా నిరంతర పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది పనిచేయాలనీ, తుపాను ప్రభావం తగ్గిన వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. తుపానుకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ శాఖకు సంబంధించి ఎప్పటికపుడు సమీక్షిస్తున్నారని, అందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు అందుకోవాలని సిఎస్ కె.విజయానంద్ కోరారు.

డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్, డా.ఎంవీఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్, దామోదర సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌లో అన్ని అత్యవసర వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయని ఎపిజెన్‌కో ఎండి ఎస్.నాగలక్ష్మి సిఎస్‌కు తెలిపారు. డిజి సెట్‌లు, ఫైర్ హైడ్రెంట్లు, సంప్ పంపులు, లైటింగ్ సిస్టమ్‌లు తనిఖీ చేశామని, తగినంత బొగ్గు, ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ప్లాంట్‌లో ఇంజనీర్లతో రౌండ్ ది క్లాక్ బృందాలు విధుల్లో ఉన్నారని, జెసిబిలు, ట్రాక్టర్లు, పంపులు, ఇసుక సంచులు సిద్ధంగా ఉన్నాయని ఆమె సిఎస్‌కు వివరించారు.

ఎపిట్రాన్స్‌కో జెఎండి జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ, విశాఖపట్నం, విజయవాడ జోన్లలోని ఎనిమిది జిల్లాల్లో పునరుద్ధరణకు కావలసిన సామాగ్రి, సిబ్బంది సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మచిలీపట్నం, పామర్రు, అవనిగడ్డ, గుడివాడ, బాపట్ల, రెపల్లె, ఒంగోలు, చిరాల, గూడూరు, నెల్లూరు వంటి కీలక సబ్‌స్టేషన్లలో లైన్ గ్యాంగులు, ట్రీ కట్టింగ్ బృందాలు, ఫాల్ట్ లోకేటర్లు, అవసరమైన మేరకు సిబ్బందిని, మెటీరియల్‌ను తరలించేందుకు వాహనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. నున్నా, మచిలీపట్నం, అవనిగడ్డ, అంపోలు సబ్‌స్టేషన్లలో ఎమర్జెన్సీ సిస్టం రెస్పాన్స్ టవర్లు, 7.5 హెచ్‌పీ డీజిల్ డివాటరింగ్ పంపులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేశామని సిఎస్‌కు వివరించారు. ఎక్కడైనా తుపాను ప్రభావంతో పునరుద్ధరణకు అవసరమయ్యే సామాగ్రిని ఆయా సమీప ప్రాంతాల్లోని గాజువాక, బొమ్మూరు, గుణదల, ఒంగోలు, కర్నూలు, కడప స్టోర్లలో సీటీలు, పీటీలు, లైట్నింగ్ అరెస్టర్లు, వీసీబీలు తదితర పరికరాలు తక్షణ వినియోగానికి సిద్ధంగా ఉన్నాయని సిఎస్ కె.విజయానంద్‌కు ఆయన తెలిపారు.

ఎపి ఇపిడిసిఎల్ సిఎండి ఐ.పృథ్వీతేజ్ మాట్లాడుతూ, తుపాను ప్రభావిత జిల్లాలలో నిరంతర విద్యుత్ సరఫరా, వేగవంతమైన పునరుద్ధరణకు విస్తృత ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. అమలాపురంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఉంటూ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలలో జరిగే కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అదే సమయంలో, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కార్పొరేట్ కార్యాలయంలో ఉంటూ అవసరమైన సామగ్రి సమీకరణ, లాజిస్టిక్స్ కదలికలను పర్యవేక్షిస్తున్నారని, డైరెక్టర్ (టెక్నికల్/ట్రాన్స్‌కో) రాజమహేంద్రవరం వద్ద ఉంటూ ట్రాన్స్‌కో సంబంధిత అన్ని కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారని సిఎస్‌కు వివరించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన మేరకు సిబ్బందిని చీఫ్ జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో, నోడల్ అధికారిగా నియమించి, కార్పొరేట్ కార్యాలయంలో 24 గంటల ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు పృథ్వీ తేజ్ సిఎస్‌కు వివరించారు. సమర్థవంతమైన పర్యవేక్షణ, వేగవంతమైన స్పందన కోసం తీరప్రాంత జిల్లాలలో 22 కంట్రోల్ రూములు ఏర్పాటు చేశాయని, మొత్తం 496 బృందాలు, 7,394 మంది సిబ్బందితో తక్షణ విద్యుత్ పునరుద్ధరణ పనులకోసం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల కోసం 288 పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు, 274 వాహనాలు, 376 జనరేటర్లు, మరియు 324 పవర్ సా యంత్రాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఈ ముందస్తు ఏర్పాట్లతో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేందుకు సంసిద్ధంగా ఉన్నామని సిఎస్ కె.విజయానంద్‌కు ఎపి ఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీ తేజ్ వివరించారు.

ఎపి ఎస్‌పిడిసిఎల్ సిఎండి ఎల్.శివశంకర్ మాట్లాడుతూ, ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో నెల్లూరు, తిరుపతి జిల్లాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, అన్ని డివిజన్ ప్రధాన కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామని, 1,505 సిబ్బందితో 147 బృందాలు విద్యుత్ పునరుద్ధరణ పనులకు సంసిద్ధంగా ఉన్నాయని, 65,000 పైగా విద్యుత్ స్తంభాలు, 7,600 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 5,000 కిలోమీటర్ల కండక్టర్లు జిల్లాల స్టోర్లలో అందుబాటులో ఉన్నాయని సిఎస్‌కు వివరించారు.

ఎపి సిపిడిసిఎల్ సిఎండి పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల తీర ప్రాంత సబ్‌డివిజన్లలో విద్యుత్ పునరుద్ధరణకు సంబంధించి సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు సిఎస్‌కు వివరించారు.



## వదంతులు నమ్మవద్దు

### సురక్షిత ప్రాంతాలకు చేరుకుని ప్రజల సహకరించాలి

### తూర్పుగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణతేజ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త: మొంథా తుపాన్ హెచ్చరికలు నేపథ్యంలో ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తుపాన్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ అన్నారు. తుపాన్ ప్రభావిత తీరప్రాంతాలను సోమవారం జిల్లా కలెక్టర్ షాన్మోహన్, ఎస్పీ బిందు మాధవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్‌పై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను, వదంతులను నమ్మవద్దు అన్నారు. తప్పుడు ప్రచారాలు చేయడం వలన ప్రజల భయభ్రాంతులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. కలెక్టర్ షాన్మోహన్ మాట్లాడుతూ మంగళవారం రాత్రి తుపాన్ తీరం దాటే అవకాశం ఉండడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. అధికార యంత్రాంగం ప్రజలను, మత్స్యకారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. జిల్లాలోని నాలుగు తీర ప్రాంత మండలాలతో పాటు, ఏలేరు వరద నీరు విడుదల చేస్తే కిర్లంపూడి, కాకినాడ సిటీ మండలాలు ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. పునరావాస కేంద్రాలలో వైద్యం, త్రాగునీరు, విద్యుత్తుతో పాటు అన్ని అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయి. కాకినాడ సమీపంలోని హోప్ ఐలాండ్‌లో ఉన్న 111 మంది ప్రజలను ఇప్పటికే సురక్షిత ప్రాంతానికి చేర్చడం జరిగింది. తుపాన్‌కు సంబంధించి సోషల్ మీడియాలో అసత్య ప్రసారలను చేసినా, వాటిని ఫార్వర్డ్ చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ యంత్రాంగం 15 బృందాలుగా ఏర్పాటు చేశామని, తుపాన్ ప్రభావిత ప్రాంతాలలో అనుక్షణం అందుబాటులో ఉంటారన్నారు. 2 ఎన్డీఆర్ఎఫ్, 2 ఎస్టీఆర్ఎస్, ఏపీఎస్పీ బృందాలు కూడా సిద్ధం చేశామన్నారు. అన్ని శాఖల అధికారులతో కలిసి పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయడం జరుగుతుందన్నారు.



## ముందస్తు నివారణ చర్యలతోనే తుపాను నష్టనివారణ సాధ్యం

### - నెల్లూరు జిల్లా ప్రత్యేకాధికారి యువరాజ్

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 27 ప్రభాతవార్త: సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో కలిసి తుపాన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన అప్రమత్తత చర్యలపై జిల్లా ప్రత్యేకాధికారి యువరాజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ ప్రభావం ఎలాగైనా వుండోచ్చని, ముందస్తు జాగ్రత్త చర్యలతోనే నష్టనివారణ సాధ్యమన్నారు. ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, మెడికల్ అండ్ హెల్త్, ఐసిడిఎస్ శాఖల అధికారులు, సిబ్బందిగా చాలా అప్రమత్తంగా వుంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేకాధికారి యువరాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ జిల్లాలో తుపాను నుంచి ప్రజలను రక్షించేందుకు ఎన్‌డిఆర్ఎఫ్ ఒకటి, ఎస్‌డిఆర్ఎఫ్ ఒక బృందాన్ని సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ప్రజలకు సహాయం అందించేందుకు 24 గంటలు పనిచేసేలా కంట్రోలు రూంను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 0861 2331261, 7995576699 నెంబర్లలో ప్రజలు సహాయం కోసం ఫోన్ చేయాలని సూచించారు. జిల్లాలో 9 తీర మండలాలు ఉండగా, వీటిలో 42 సెన్సిటివ్ గ్రామాలు, 166 హాబిటేషన్లు గుర్తించామన్నారు. తుపాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం కల్పించేందుకు 144 రిలీఫ్ సెంటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. అవసరమైతే ఈ రిలీఫ్ కేంద్రాలను ఉపయోగించుకుంటామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా 377 చౌక దుకాణాలతో రిలీఫ్ సెంటర్లను అనుసంధానించి, అవసరమైన పిడిఎస్ బియ్యం సరఫరా దాదాపు పూర్తయిందని తెలిపారు. పెన్నానది పరివాహక సమీప ప్రాంతాల్లో వరదలు ప్రభావం చూపే 40 సున్నిత ప్రదేశాలను గుర్తించి తాత్కాలిక మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. తుపాన్ ప్రభావ సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలు తీసుకుందని, ఎటువంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ విజయ్‌కుమార్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నిరంతరం పర్యవేక్షించాలి

- తీర, ముంపు ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్త ం... ప్రత్యేక అధికారి వి.వినయ్‌చంద్



అనకాపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త: మొంథా తుపాను కారణంగా ప్రభావితమయ్యే తీర, నదీ పరివాహక మరియు ఇతర ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తుపాను జిల్లా ప్రత్యేక అధికారి వి.వినయ్ చంద్ ఆదేశించారు. మొంథా తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యలు, ఏర్పాట్లపై సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా ఎస్.పి తుహిన్ సిన్హాలతో కలిసి జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుపాను జిల్లా ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్ శాఖల వారీగా చేసిన ముందస్తు ఏర్పాట్లను అడిగి తెలుసుకొని, అదనంగా చేపట్టవలసిన పనులగూర్చి ఆదేశాలు జారీచేసారు. ఆయన మాట్లాడుతూ తుపాను 28వ తేది మధ్యాహ్నం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, తుపానుకు ప్రభావితమయ్యే తీరప్రాంత, నదీ పరివాహక గ్రామాలు, ప్రాంతాలను గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. తుపాను ముందస్తు రక్షణ చర్యలలో అశ్రద్ధ వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని, ఈ అత్యవసరవిధులలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని కూడా వినియోగించు కోవాలని తెలిపారు. ప్రస్తుతం గుర్తించిన గ్రామాలు కాకుండా ఏవైనా గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలనన్నింటిని మ్యాపింగు చేసుకొని అక్కడ సచివాలయ సిబ్బందిని నియమించాలన్నారు. గుర్తించిన గ్రామాలలోని ప్రజలను తుపాను షెల్టర్లకు తరలించాలన్నారు. నిత్యావసర సరుకులు ముందుగానే ఆయాగ్రామాలకు తరలించాలని, సురక్షిత ప్రాంతా లలో నిల్వచేసుకోవాలన్నారు. మెడికల్ టీం సిద్ధంగా ఉండాలని, పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. హై రిస్కుగల, వారంరోజులలో ప్రసవం జరిగే గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులకు తరలించాలని, గర్భిణిలు, బాలింతలకు ముందుగానే పౌష్టికాహారసరుకులు అందించాలని వైద్య ఆరోగ్య, శిశుసంక్షేమ అధికారులను ఆదేశించారు. ఎస్‌డిఆర్ఎఫ్. బృందం ప్రస్తుతం పాయకరావుపేటలో సిద్ధంగా ఉందని, మరొక ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం జిల్లా కేంద్రంలో సిద్ధంగా ఉందని అవసరాన్నిబట్టి మోహరించడం జరుగుతుందని తుపాను జిల్లా ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సురక్షిత ప్రాంతాలకు ప్రజల తరలింపు

### 83 తుపాను సహాయక కేంద్రాలు ఏర్పాటు

ఏలూరు, అక్టోబరు 27 ప్రభాతవార్త: మొంథా పెను తుపాన్ ఈనెల 28వ తేదీ రాత్రిలోగా మచిలీపట్టణం- కళింగపట్నం మధ్య తీరం దాటవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, ఆ సమయంలో తీవ్రమైన వేగంతో గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, తుపాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా యంత్రాంగం తీసుకున్న తుపాన్ ముందస్తు జాగ్రత్త చర్యలను పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడలతో కలిసి తెలియజేసారు. ఈ సందర్భంగా కాంతిలాల్ దండే మాట్లాడుతూ తుపాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి నష్టం కలగకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకున్నదన్నారు. ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించేందుకు 82 తుపాన్ సహాయక కేంద్రాలను గుర్తించామని, వాటిలో కలిదిండిలో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి 42 కుటుంబాలను తరలించామన్నారు. తుపాన్ ముంపు గ్రామాలలో 100 మంది గజఈతగాళ్లను సిద్ధం చేశామని, 123 మంది గర్భిణీలను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. 11 లంక గ్రామంలో ప్రజలకు నిత్యావసర సరుకులు, ఆహార ధాన్యాలు అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఉప్పుటేరు బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నదన్నారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మొంథా పెను తుపాన్ ప్రభావంతో మంగళవారం జిల్లాలోని 13 మండలంలో పెనుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని 14 మండలాల్లో హై అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. తుపాన్ సమయంలో గాలితీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉండడంతో జిల్లాలోని 763 హోర్డింగ్స్‌ను తొలగించడం జరిగిందన్నారు. తుపాన్ సమయంలో ప్రజలెవ్వరూ నదులు, చెరువులు ఈతకు వెళ్లవద్దని, బయటకు రావద్దని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. తుపాన్ సమయంలో దెబ్బతిన్న విద్యుత్ పనుల పునరుద్దరణకు గాను 2 వేల విద్యుత్ స్తంభాలు, 500 ట్రాన్స్‌ఫార్మర్లు, 1200 మంది విద్యుత్ సిబ్బందిని అత్యవసర సేవల నిమిత్తం సిద్ధం చేయడం జరిగిందన్నారు. తుపాన్ సహాయక చర్యలకు గాను జెసిబిలు, చెట్లు కట్ చేసే యంత్రాలతోపాటు ఎస్డీఆర్ఎఫ్ బృందంను సిద్ధం చేయడం జరిగిందన్నారు. తుపాన్ గాలి తీవ్రత, భారీ వర్షాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున తుపాన్ సమయంలో అత్యవసరం అయితే తప్ప ప్రజలెవ్వరూ బయటకు రావద్దని, యంత్రాంగంతో సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## తీరంలో హై అలర్ట్

### కాకినాడ, కోనసీమ జిల్లాల పరిధిలో తీరం దాటే అవకాశం


ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను ప్రభావంతో తీరం అల్లకల్లోలంగా మారింది. తీరం వెంబడి గ్రామాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే ఈదురు గాలులు వీస్తున్నాయి. మొంథా పెను తుపానుగా మారడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. ఇరు జిల్లాలకు ప్రత్యేక సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించింది ప్రభుత్వం. ఎటువంటి ప్రాణనష్టం వాటిల్లకుండా అప్రమత్తం అవ్వాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశించింది. అయితే కాకినాడలో తీరం దాటే అవకాశాలున్నాయని హెచ్చరికల నేపథ్యంలో అధికారులు కాకినాడ జిల్లా వ్యాప్తంగా అప్రమత్తం అయ్యారు. అయితే తుపాను దిశ మార్చుకుని అంబేద్కర్ కోనసీమ జిల్లా వైపుగా కదులుతుందన్న సమాచారంతో అధికారులు కోనసీమ ప్రాంతంలో అప్రమత్తం అయ్యారు.

వణికిపోతున్న తీర ప్రాంత ప్రజలు

మొంథా తుపాను ప్రభావంతో కాకినాడ, కోనసీమ జిల్లా ప్రజలు చివరుటాకుల్లా వణికిపోతున్నారు. తీరం వెంబడి ఇప్పటికే బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. మరోపక్క సముద్రం తీవ్ర అల్లకల్లోలంగా మారింది. ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు తీర గ్రామాల్లో కురుస్తున్నాయి.. దీంతో 1996 పెను తుపాను విధ్వంసాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే తుపాను ప్రభావంతో ప్రజలంతా కాయకూరలు, కిరాణా సరుకులు కొనుగోళ్లకోసం ఎగబడడంతో దుకాణాలు కిటకిటలాడాయి. ఇదే అదనుగా కొంత మంది కూరగాయాల దుకాణ దారులు అధిక ధరలు పెంచి విక్రయాలు జరపడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: బుడమేరు డైవర్షన్ ఛానెల్‌పై నిరంతర నిఘా ఉండాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో ఇరిగేషన్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, సిఈ స్థాయి నుండి కింది స్థాయిలోని లష్కర్ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. సోమవారం అమరావతి సచివాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కడా స్పెషల్ కమీషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహ మూర్తి, మరియు సిఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు అందరూ తమకు కేటాయించిన హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, అధికారులు తమ సెలవులు రద్దుచేసుకుని, తప్పని సరిగా విధులకు హాజరుకావాలని ఆదేశించారు. చెరువులు, కాల్వ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేయాలి అని, ఇందుకోసం ఇసుక బస్తాలు, మోటార్లు, బోట్లు వంటి అత్యవసర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవడంతో పాటు, గేట్లు, స్ల్యూయిజ్ లు, సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో, ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, అధికారులకు సూచించారు. తుఫాన్ కారణంగా వాగులు, రిజర్వాయర్ల నుండి దిగువకు నీరు విడుదల చేసేముందు, సమీప ప్రవాహ ప్రాంత ప్రజలకు ముందస్తు హెచ్చరికలు చేయాలి అని అన్నారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, పంటలకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకుని, బుడమేరు డైవర్షన్ ఛానెల్ పై నిరంతర నిఘా ఉండాలని, వెలగలేరు రెగ్యులేటర్ నుండి ఎనికేపాడు యూటీ వరకు విజయవాడ నగర పరిధిలో ఓల్డ్ బుడమేరు అంతా, ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా, తొలగించాలి అని తెలిపారు. ఎర్ర కాలువ, యనమదురు డ్రైన్, బురద కాలువ, సుద్ద వాగు, ఏలేరు రిజర్వాయర్, రైవాడ కాలువ వంటి వాటిపై నిరంతర నిఘా పెట్టాలి అని, జిల్లా కలెక్టర్, రెవిన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

## ప్రాణనష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలి

### జోనల్ ప్రత్యేక అధికారి ఆర్పీ సిసోడియా



గన్నవరం (కృష్ణా), అక్టోబరు 27 ప్రభాతవార్త: మెంతా తుఫాన్ కారణంగా జిల్లాలో ప్రాణనష్టం జరుగకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జోనల్ ప్రత్యేక అధికారి ఆర్పీ సిసోడియా ఆదేశించారు. సోమవారం సాయత్రం జిల్లా కలెక్టర్ డికె. బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జెసి యం.నవీన్‌తో కలిసి తుపాన్ వర్షాలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏవిధమైన విపత్తులు సంభవించినా వెంటనే స్పందించాలని ఆదేశించారు. తుపాన్ తాకిడిని ఎదుర్కొనేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని, పల్లపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. తుపాన్ పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి తుపాన్ బాదితులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పునరావాస శిబిరాల్లో తాగునీరు, ఆహారం, బిస్కెట్లు, బ్రెడ్‌లు, మందులు ఎక్కువ మొత్తంలో నిలువ చేయాలని సూచించారు. మూడురోజులపాటు భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరినీ అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో దండోరా వేయించాలని, ప్రజలందరూ నిత్యావసర సరుకులు నిల్వచేసుకోవాలని, కొవ్వొత్తులు, టార్చ్‌లైట్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. మూడురోజులపాటు అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని హితవు పలికారు. కాజ్‌వేలపై రాకపోకలు నిలిపివేయాలని, బీచ్‌లలో సందర్శకులను అనుమతించ వద్దన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా పట్టణ ప్రాంతాల్లో హోర్డింగ్‌లు తొలగించాలని ఆదేశించారు. భారీవర్షాల కారణంగా డ్రేనేజిలు పొంగిపొర్తే ప్రమాదం ఉన్నందున డ్రేనేజిల్లో అడ్డంకులు తొలగించేందుకు జెసిబిలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్యలను అధిరోహించేందుకు శాటిలైట్ ఫోన్‌లు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో చంద్రశేఖరరావు, జిల్లా పరిషత్ సీఈఓ కన్నమనాయుడు, బందరు ఆర్డీఓ కె.స్వాతి, ఇరిగేషన్ ఎస్ఈ మోహన్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ సోమశేఖర్ వివిధశాఖ అధికారులు పాల్గొన్నారు.

# బంగ్లా మ్యాప్‌లో భారత్ భూభాగాలు!

## వివాదాస్పద మ్యాప్‌ను పాక్ ఆర్మీచీఫ్‌కు అందించిన యూనస్




**ఢాకా, అక్టోబరు 27:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ మరోసారి భారత్‌తో దౌత్యపరమైన ఉద్రిక్తతలకు కారణమయ్యారు. భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలను బంగ్లాదేశ్‌లో అంతర్భాగంగా చూపిస్తున్న ఒక వివాదాస్పద మ్యాప్‌ను పాకిస్థాన్ ఆర్మీ ఉన్నతాధికారికి ఆయన బహుమతిగా ఇవ్వడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ చర్య ద్వారా భారత్ సార్వభౌమత్వాన్ని యూనస్ పరోక్షంగా ప్రశ్నించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల పాకిస్థాన్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ జనరల్ సాహిర్ షంషాద్ మీర్జా ఢాకాలో పర్యటించారు. యూనస్‌తో భేటీ తర్వాత, యూనస్ స్వయంగా తన ట్విట్టర్ ఖాతాలో కొన్ని ఫొటోలను పోస్ట్ చేశారు. వాటిలో, పాక్ జనరల్‌కు ఆర్ట్ ఆఫ్ ట్రయంఫ్ అనే పుస్తకాన్ని బహుమతిగా ఇస్తున్న చిత్రం ఉంది. అయితే, ఆ పుస్తకం ముఖచిత్రంపై ఉన్న మ్యాప్‌లో భారత్‌లోని ఏడు ఈశాన్య రాష్ట్రాలను బంగ్లాదేశ్ భూభాగంలో కలిపి చూపించారు. ఇది తీవ్రవాద ఇస్లామిక్ సంస్థలు కోరుతున్న గ్రేటర్ బంగ్లాదేశ్ వాదనకు బలం చేకూర్చేలా ఉంది. ఈ ఫొటో బయటకు రావడంతో సోషల్ మీడియాలో యూనస్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అనవసరంగా భారత్ అంతర్గత విషయాల్లోకి ప్రవేశిస్తున్నారని నెటిజన్లు విమర్శిస్తున్నారు. అయితే ఈ వివాదంపై భారత విదేశాంగ శాఖ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. 1971 విమోచన యుద్ధం తర్వాత చారిత్రాత్మకంగా దెబ్బతిన్న బంగ్లాదేశ్‌పాకిస్థాన్ సంబంధాలు, యూనస్ అధికారంలోకి వచ్చాక మెరుగు పడుతున్నాయనడానికి ఈ భేటీ నిదర్శనంగా నిలుస్తోంది. యూనస్ భారత్ ఈశాన్య రాష్ట్రాల గురించి మాట్లాడటం ఇది మొదటిసారి కాదు. గత ఏప్రిల్‌లో చైనా పర్యటనకు వెళ్లినప్పుడు, "భారత్‌లోని ఏడు ఈశాన్య రాష్ట్రాలు భూపరివేష్టిత ప్రాంతాలు. సముద్రానికి చేరుకోవడానికి వాటికి మార్గం లేదు. ఆ ప్రాంతానికి సముద్ర సంరక్షకులం మేమే అని వ్యాఖ్యానించి ఢిల్లీకి ఆగ్రహం తెప్పించారు. చైనా తన ఆర్థిక కార్యకలాపాలను ఈ ప్రాంతంలో విస్తరించుకోవడానికి ఇది మంచి అవకాశమని ఆయన సూచించారు. యూనస్ వ్యాఖ్యల తర్వాత భారత్ తీవ్రంగా స్పందించింది. బంగ్లాదేశ్ వస్తువులు భారత భూభాగం గుండా నేపాల్, భూటాన్‌లకు వెళ్లేందుకు వీలు కల్పించే రవాణా ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీనికితోడు, యూనస్ సన్నిహితులు కూడా గతంలో గ్రేటర్ బంగ్లాదేశ్ మ్యాప్‌లను సోషల్ మీడియాలో షేర్ చేయడం, భారత్‌పైరెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వంటివి చేశారు. వరుస ఘటనలపై యూనస్ మౌనంగా ఉండటం, ఇప్పుడు స్వయంగా వివాదాస్పద మ్యాప్‌ను బహుమతిగా ఇవ్వడం చూస్తుంటే.. చైనా, పాకిస్థాన్‌ల మద్దతుతో ఈ ప్రాంతంలో రాజకీయ సమీకరణాలను మార్చేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని అంతర్జాతీయ సంబంధాల నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# వాణిజ్య ఒప్పందం దిశగా భారత్ - అమెరికా చర్చలు



- ఆసియాన్ సదస్సు వేదికగా సమాలోచనలు
- మార్కో రూబియోతో జైశంకర్ సమావేశం
- అటు యూఎస్‌లో జీన్ షాహీన్‌తో భారత్ రాయబారి భేటీ
- వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వెల్లడి

**కౌలాలంపూర్, అక్టోబరు 27:** భారత్‌- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరే దిశగా చర్చలు కొనసాగుతున్నాయి. భారత్ వస్తువులపై అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల కారణంగా దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించడానికి రెండు వైపులా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథనయంలో మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో జరుగుతున్న ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు వేదికగా భారత్ విదేశాంగ మంత్రి, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో కీలక చర్చలు జరిపారు. మలేసియా వేదికగా ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాలు జరుగు తున్నాయి. ఈ సమావేశాలకు ప్రధాని మోడీ గైర్హాజరయ్యారు.

మోడీ తరఫున భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మలేసియాకు వెళ్లారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను జైశంకర్ కలిశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు, ద్వైపాక్షిక సంబంధాలు, ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులపై జైశంకర్‌- రూబియో చర్చించారు. ఈ మేరకు జై శంకర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు."ఈ ఉదయం కౌలాలంపూర్‌లో రూబియోని కల వడం ఆనందంగా ఉంది. ద్వైపాక్షిక సంబం ధాలతోపాటు ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై చర్చలు జరిగాయి" అని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య కీలక చర్చలు జరిగినట్లుగా పేర్కొన్నారు. ఇంబంధించిన ఫొటోలను కూడా పంచుకున్నారు. ఆదివారం జైశంకర్ మలేసియా ప్రధానమంనరతి అన్వర్ ఇబ్రహీం, సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి సిహాసక్ ఫువాంగ్కెట్కియోలతో విడివిడిగా చర్చలు జరిపారు. ఇదిలా ఉంటే అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ ర్యాంకింగ్ సభ్యురాలు జీన్ షాహీన్ సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా పరస్పరం ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం, ఇంధన భద్రత, చమురు, గ్యాస్ వాణిజ్యం గురించి చర్చించారు. ఇరు దేశాలకు సంబంధించిన కీలక చర్చలు జరిగినట్లుగా వినయ్ మోహన్ క్వానరాతా ఎక్స్‌లో తెలిపారు.

ఈ సందర్భంగా రష్యా- ఉక్రెయిన్ వివాదంపై భారత ప్రధాని మోడీ వైఖరిని రాయబారి క్వాత్రా స్పష్టంగా తెలియజేశారు. మరోవైపు వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, భారత్‌- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు బాగా పురోగమిస్తున్నాయని, రెండు వైపులా చాలా అంశాలపై కమ్యూనికేట్ అవుతున్నాయని, పరస్పర ప్రయోజనకరమైన ఒప్పందం ఆసన్నమైందని సూచించారు.

ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై మనం చాలా దగ్గరగా ఉన్నట్లు భావిస్తున్నట్లు అగర్వాల్ తెలిపారు. భారత్‌- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు సుదీర్ఘంగా సాగుతున్నాయి. భారత్‌-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశ కోసం ఇప్పటి వరకు ఐదు రౌండ్ల చర్చలు పూర్తయ్యాయి. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం ముగింపునకు చాలా దగ్గరగా ఉంది. భారత్‌పై తొలుత 25శాతం సుంకాన్ని ట్రంప్ వేశారు. అనంతరం రష్యాతో సంబంధాలు పెట్టుకున్నందుకు జరిమానాగా మరో 25శాతం సుంకం విధించారు.

ఇలా మొత్తంగా భారత్‌పై 50శాతం సుంకం పడింది. అయితే రష్యాతో సంబంధాలు తెంచుకుంటే సుంకాలు తగ్గిస్తామని అమెరికా అంటోంది.

ప్రస్తుతం రష్యా దగ్గర చమురు కొనుగోలు తగ్గించేందుకు భారత్ ప్రయత్నిస్తోంది.

## పాక్- అఫ్ఘాన్ సమస్య పరిష్కరిస్తా
# మధ్యవర్తిత్వానికి సిద్ధం
## ఆసియాన్ సదస్సులో ట్రంప్



**కౌలాలంపూర్, అక్టోబరు 27:** పాకిస్థాన్‌- అఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని తానే పరిష్కరిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకొచ్చారు. మలేషియాలో జరిగిన ఆసియాన్ సదస్సులో ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ మధ్య మళ్లీ వివాదం మొదలైందని విన్నాను. కానీ నేను దాన్ని చాలా త్వరగా పరిష్కరిస్తాను. వాళ్లిద్దరూ నాకు తెలుసు. మధ్యవర్తిత్వం నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నా అని వ్యాఖ్యానించారు. వివాదాలను పరిష్కరించడం తనకు బాగా చేతనైన పని అని, దీని ద్వారా లక్షలాది ప్రాణాలను కాపాడగలనని ట్రంప్ చెప్పుకొచ్చారు. గతంలో భారత్‌- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడంలో తానే కీలకపాత్ర పోషించానని ట్రంప్ మళీ పాత పాటే పాడారు. ఇస్తాంబుల్ వేదికగా పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఆసియాన్ సదస్సులో ప్రసంగించిన అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జపాన్ బయలుదేరి వెళ్లారు. టోక్యోలో ట్రంప్‌కు ఘనస్వాగతం లభించింది. జపాన్ ప్రధానమంత్రి సనాయి తకాచితో సమావేశమై, ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరుపనున్నారు. అనంతరం జపాన్‌- అమెరికా సదస్సులో పాల్గొననున్నారు.

# షూవిసిరిన లాయర్‌పై ధిక్కార చర్యలకు సుప్రీం నో!



**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఇటీవల షూ విసిరేందుకు ప్రయత్నించిన లాయర్‌పై కోర్టు ధిక్కార చర్యలు చేపట్టేందుకు అనుమతించేది లేదని సుప్రీంకోర్టు సోమవారం నాడు పేర్కొంది. ఈ విషయంపై సీజేఐ ఎలాంటి కేసు నమోదు చేయలేదని, లాయర్‌పై చర్యలు తీసుకోవడానికి సీజేఐ విముఖత చూపించారని తెలిపింది. లాయర్‌పై కోర్టు ధిక్కారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. కోర్టు ధిక్కార నోటీసు జారీ చేయడం వల్ల సీజేఐపై షూ విసిరిన లాయర్‌కు అనవసర ప్రాధాన్యత ఇచ్చినట్టు అవుతుందని, ఈ ఘటన దానంతటదే సద్దుమణుగుతుందని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయ పడింది. విష్ణుమూర్తి విగ్రహానికి సంబంధించిన ఒక కేసులో సీజేఐ వ్యాఖ్యలకు నిరసనగా రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ ఈనెల 6న ఆయనపై షూ విసిరేందుకు ప్రయత్నించారు. భద్రతా సిబ్బంది అతన్ని అడ్డుకుని బయటకు పంపారు. సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదంటూ రాకేష్ కిషోర్ నినాదాలు చేశారు. కోర్టులో నినాదాలు చేయడం, షూ విసిరడం కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందని, అయితే దీనిపై చట్టం ప్రకారం ముందుకు వెళ్లడం అనేది సంబంధిత న్యాయమూర్తిపై ఆధారపడి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను పరిశీలిస్తామని కూడా తెలిపింది.

# మీకుటుంబంలో ఒకడిగా చూడండి!

## మృతుల కుటుంబాలను క్షమించమని కోరిన టివికె చీఫ్ విజయ్



**మహాబలిపురం, అక్టోబరు 27:** తమిళనాడు కరూర్‌లో టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నిర్వహించిన ప్రచార ర్యాలీలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో మృతుల కుటుంబాలను కలిసారు. వీరికోసం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రిసార్టును బుక్‌చేసారు. ప్రతి కుటుంబానికి ఒక సూట్ చొప్పున బుక్‌చేసినటివికె పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమం మొత్తం సజావుగా సాగేటట్లు పర్యవేక్షించారు. భద్రతా కారణాల రీత్యా ఎక్కువమందిని మీడియాప్రతినిధులను కూడా అనుమతించలేదు. మీ కుటుంబంలో ఒకడిగా చూడాలని, ఏంసమస్య వచ్చినా తాను అండగా ఉంటానని టివికె చీఫ్ విజయ్ ఈసందర్భంగా మృతుల కుటుంబాల్లో భరోసా నింపారు. జరిగిన సంఘటన విషాదాంతమని ఈఘోరంపై తన ప్రమేయం లేకున్నా అందరూ క్షమించాలని నటుడు విజయ్ వారిని కోరారని పార్టీ నేతలు వెల్లడించారు. మహాబలిపురం లోని ఓ రిసార్ట్‌లో బాధిత కుటుంబాలతో సమావేశమయ్యారు. ప్రతికుటుంబాన్ని ఆయన ఆప్యాయంగా పలకరించారు. మృతులకు చెందిన 37 కుటుంబాలతో సహా 200 మందితో భేటీ అయ్యారు. ఈ మీటింగ్ కోసం టీవీకే దాదాపు 50 రూమ్స్‌ను బుక్ చేసింది. కరూర్‌తోపాటు ఇతర జిల్లాల్లో ఉన్న బాధిత కుటుంబాలను ప్రత్యేక బస్సుల్లో హోటల్‌కు తరలించారు. అక్కడ వారితో విజయ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రతీ కుటుంబం నుంచి నాలుగు నుండి ఐదుగురు వ్యక్తులు విజయ్‌ను కలవడానికి వచ్చారు. ప్రతి ఒక్కరినీ విజయ్ వ్యక్తిగతంగా పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇక ఈ భేటీకి మీడియా సహా ఇతరులను అనుమతించలేదు. 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొత్త పార్టీని స్థాపించిన విజయం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం మొదలుపెట్టారు. గత నెల 27న కరూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 60 మంది గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చింది. ఇక మృతుల కుటుంబాలకు టీవీకే ఆర్థిక సాయంగా రూ.20 లక్షలు అందజేసిన విషయం తెలిసిందే.

# డిజిటల్ అరెస్టు.. అత్యంత భయంకర ముప్పు

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆందోళన



**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదరింపులకు గురిచేస్తూ.. భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపిఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరగాళ్లు విడియో కాల్స్ చేసి.. తాము పోలీసులమని బెదరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# డంకీరూటులో అమెరికాకువెళ్లి పట్టుబడిన భారతీయులు!



**కర్నాల్, అక్టోబరు 27:** అమెరికాలో అడుగుపెట్టి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలనుకున్న హర్యానా యువకుల కలలు కల్లలయ్యాయి. అక్రమంగా డంకీ మార్గంలో దేశంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన సుమారు 50 మంది యువకులను అమెరికా అధికారులు అరెస్ట్ చేసి, బేడీలతో భారత్‌కు తిప్పి పంపారు. 25 నుంచి 30 ఏళ్ల వయసున్న ఈ యువకులంతా హర్యానాలోని జింద్, కైథల్ జిల్లాలకు చెందిన వారు. ఈ ఘటనలో బాధితుడైన కైథల్ జిల్లాకు చెందిన నరేశ్ కుమార్ అనే యువకుడు తన ఆవేదనను మీడియా ముందు వెల్లడించాడు. వ్యవసాయ భూమిని అమ్మి ఓ ఏజెంట్‌కు రూ. 57 లక్షలు ఇచ్చాను. పనామా అడవుల గుండా అమెరికాకు పంపిస్తానని చెప్పాడు. కానీ, సరిహద్దు దాటుతున్నప్పుడు నన్ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. 14 నెలల తర్వాత బేడీలతో వెనక్కి పంపారని నరేశ్ వాపోయాడు. ఏజెంట్ తన నుంచి పలు దఫాలుగా డబ్బులు గుంజినట్లు తెలిపాడు. మొదట రూ. 42 లక్షలు తీసుకున్నాడు. గ్వాటెమాలలో రూ. 6 లక్షలు, మెక్సికోలో మరో రూ. 6 లక్షలు, సరిహద్దు దాటే ముందు మిగిలిన మొత్తాన్ని తీసుకున్నాడు. కానీ, నన్ను సురక్షితంగా అమెరికా చేర్చకుండా జైలు పాలు చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. తనను మోసం చేసిన ఏజెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, యువత ఎవరూ డంకీ మార్గాన్ని ఎంచుకోవద్దని విజ్ఞప్తి చేశాడు. ఈ ఘటనపై కైథల్ ఎస్పీ ఉపాసన మాట్లాడుతూ, అమెరికా నుంచి బహిష్కరణకు గురైన యువకులను వారి కుటుంబాలకు అప్పగించినట్లు తెలిపారు. వారి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, వారిలో ఒకరికి నేరచరిత్ర ఉన్నట్లు తేలిందని పేర్కొన్నారు. జింద్ జిల్లాకు చెందిన ముగ్గురు యువకులను కూడా ఇలాగే వెనక్కి పంపారని ఎస్పీ కుల్దీప్ సింగ్ వెల్లడించారు. డంకీ మార్గంలో విదేశాలకు వెళ్లడం తీవ్రమైన నేరం. ఇది మన సమాజ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది. ఇలాంటి అక్రమ ప్రయాణాలు ఆర్థిక నష్టాన్ని కలిగించడమే కాకుండా, ప్రాణాలకు కూడా ముప్పు తెచ్చిపెడతాయి. అనేక సందర్భాల్లో యువకులు శారీరక వేధింపులు, మోసాలు, చివరికి మరణాన్ని కూడా ఎదుర్కొంటున్నారని జింద్ ఎస్పీ కుల్దీప్ సింగ్ హెచ్చరించారు. విదేశాలకు వెళ్లాలనుకునే వారు చట్టబద్ధమైన మార్గాలను మాత్రమే ఎంచుకోవాలని ఆయన సూచించారు. యువతను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# షట్‌డౌన్‌తో 8 వేల విమానసర్వీసులకు ఎఫెక్ట్

## అమెరికాలో తీవ్రమవుతున్న రవాణా సమస్యలు



**వాషింగ్టన్,అక్టోబరు 27:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వ షట్‌డౌన్‌తో వేల సంఖ్యలో విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. ఈ షట్‌డౌన్‌తో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది విధులకు హాజరుకావడం లేదు. ఇది విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం పడింది. పలు విమానాశ్రయాల్లో దాదాపు 8 వేలకుపైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. పలు విమానాలు రద్దైనట్లు తెలిసింది. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా చాలా చోట్ల ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది విధులకు హాజరుకావడంలేదు. ఫలితంగా అనేక ప్రాంతాల్లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది కొరత ఏర్పడింది. లాస్‌ఏంజిల్స్, కాలిఫోర్నియా, చికాగో, వాషింగ్టన్, న్యూజెర్సీలోని నెవార్క్ తదితర ప్రాంతాల్లో సిబ్బంది కొరత ఉన్నట్లు ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) తెలిపింది. ఫలితంగా దాదాపు 8వేలకు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు వెల్లడించింది. మరోవైపు రానున్న రోజుల్లో సిబ్బంది కొరత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అమెరికా రవాణా మంత్రి శాన్ డఫీ వెల్లడించారు. దీంతో విమానాల ఆలస్యం, సర్వీసుల రద్దు మరింత ఎక్కువగా ఉండొచ్చని పేర్కొన్నారు. విమానాల ఆలస్యంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# సంక్షిప్తంగా..

## బాలీవుడ్ యువ నటుడు సచిన్ ఆత్మహత్య




**ముంబై, అక్టోబరు 27:** బాలీవుడ్‌లో విషాదం నెలకొంది. యువ నటుడు సచిన్ చాంద్‌వడే (25) ఆత్మహత్య చేసుకున్నారన్న వార్త అందరినీ షాక్‌కు గురి చేస్తోంది. ఈ ఘటన కొన్ని రోజుల క్రితం జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రలో ఉందిర్‌ఖేడ్‌లోని తన ఇంట్లో ఈ నెల 23న ఆత్మహత్యకు యత్నించారు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆయనను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో.. మరుసటిరోజు ఇంకో ఆస్పత్రికి తీసుకెళ్లాలనుకున్నా ఫలితం దక్కలేదు. చికిత్స పొందుతూనే సచిన్ ఈ నెల 24న మృతి చెందినట్లు సమాచారం. ఆత్మహత్యకు గల కారణం తెలియాల్సి ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయిన సచిన్.. నటన పై ఆసక్తితో చిత్ర పరిశ్రమలోకి వచ్చారు. 'జాంతాఢా 2' వెబ్‌సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్నారు.

## బ్రిటన్‌లో మరో సిక్కు యువతిపై లైంగిక దాడి


**లండన్, అక్టోబరు 27:** బ్రిటన్‌లో భారతీయ మూలాలున్న మహిళలపై జాత్యహంకార ప్రేరేపిత లైంగిక దాడులు పెరుగుతున్నాయి. గత నెలలో సిక్కు మహిళపై జరిగిన దారుణ ఘటన మరవక ముందే తాజాగా మరో 20 ఏళ్ల భారతీయ యువతిపై అత్యాచార ఘటన వెలుగులోకి వచ్చింది. పశ్చిమ మిడ్‌లాండ్‌లోని వాల్సల్ ప్రాంతంలో ఈ దారుణం చోటు చేసుకోగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని పట్టుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టారు. యూకే కాలమానం ప్రకారం శనివారం రోజు సాయంత్రం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘటన జరిగిన రోజే వాల్సల్ ప్రాంతంలో ఒక యువతిపై లైంగిక దాడి జరిగినట్లు వెస్ట్ మిడ్‌లాండ్స్ పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆపై దర్యాప్తు చేపట్టారు.

## మరణశిక్ష విధించినా సమ్మతమే :దర్శన్ తరపు న్యాయవాది



**బెంగళూరు, అక్టోబరు 27:** చిత్రదుర్గకు చెందిన రేణుకాచార్య హత్య కేసులో నిందితుడు దర్శన్‌పై ఉన్న ఆరోపణలపై విచారణ పూర్తి చేసి, మరణశిక్ష విధించినా సమ్మతమేనని ఆయన తరఫు న్యాయవాది సునీల్ ఉన్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. కారాగారంలో ఖైదీలకు ఇవ్వవలసిన కనీస సదుపాయాలను దర్శన్‌కు కల్పించలేదని వాదనలు వినిపించారు. దీనికి సంబంధించి 20 సార్లు బెయిలుకు అర్జీ వేసుకున్నా పరిగణనలోకి తీసుకోలేదని, కనీస సదుపాయాలు కల్పించాలని కోరినా పట్టించుకోలేదని తెలిపారు. విచారణ త్వరగా పూర్తి చేస్తే దానికి అనుగుణంగా శిక్షను అనుభవించేందుకు దర్శన్ సిద్ధంగా ఉన్నాడని చెప్పారు. వెన్నునొప్పి సమస్య తిరగబెట్టిందని, తనకు సైనేడ్ ఇస్తే తిని ఆత్మహత్య చేసుకుంటానని దర్శన్ గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది.

## ఢిల్లీలో పెరుగుతున్న వాయుకాలుష్యం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం రోజు రోజుకు పెరుగుతోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. సోమవారం ఉదయం ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతం వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం అశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణేశ్‌పూర్ వద్ద 318, జిటిబి నగర్‌లో 302, కశ్మీర్‌గేట్ ఐఎస్‌బిటి ప్రాంతంలో 298, యమునా విహార్‌లో 287గా ఎక్యూఐ నమోదైంది.


## తోబుట్టువుల అశ్లీల చిత్రాలతో బెదరింపులు: యువకుడి ఆత్మహత్య

**హర్యానా, అక్టోబర్ 27:** సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు ఓ యువకుడు బలయ్యాడు. తన తోబుట్టువులకు సంబంధించిన మార్ఫింగ్ ఫొటోలు పంపించి డబ్బులు డిమాండ్ చేయడంతో మనస్తాపం చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫరిదాబాద్‌కు చెందిన రాహుల్ భారతి (19) అనే యువకుడికి రెండు వారాల క్రితం సైబర్ నేరగాళ్లు పలు చిత్రాలు పంపారు.

అందులో అతడి ముగ్గురు తోబుట్టువుల చిత్రాలు మార్ఫింగ్ చేసి ఉండడాన్ని చూసి షాక్‌కు గురయ్యాడు. నాటి నుంచి సైబర్ నేరగాళ్లు అతడికి పలుమార్లు కాల్ చేసి రూ.లక్షల్లో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే మార్ఫింగ్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తామని బెదిరించారు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# ఉద్యోగి కాకుండానే అధికారి భార్యకు రెండేళ్లుగా జీతం

## రాజస్థాన్‌లో వెలుగులోకి వచ్చిన ఐటిడైరెక్టర్ నిర్వాకం



**జైపూర్, అక్టోబరు 27:** ఆమె అసలు సాఫ్ట్ వేర్ ఉద్యోగియే కాదు. అయినా రెండు టెక్ కంపెనీల్లో జాబ్. ఒక్క రోజు కూడా ఆఫీస్‌కు వెళ్లలేదు. అయినా ప్రతినెల ఠంచనుగా ఆమె అకౌంట్లలో జీతం పడింది. ఇలా ఇంట్లో కూర్చునే రెండేండ్లలో ఏకంగా రూ.37 లక్షల 54 వేలు సంపాదించింది. ఇంజినీరింగ్, డిగ్రీ పట్టాలు ఉన్నా ఉద్యోగం ఎలా సంపాదించాలని చాలామంది నెలల తరబడి కంపెనీల చుట్టూ తిరుగుతూ ఉంటారు.. అయినా ఆమె రెండు ఉద్యోగాలు ఎలా సంపాదించారనుకుంటున్నారా అంటే ఆమె భర్త రాజస్థాన్ ప్రభుత్వ ఐటీ శాఖలో డైరెక్టర్ కావడమే. ప్రద్యుమ్న దీక్షిత్ అనే వ్యక్తి రాజస్థాన్ ప్రభుత్వ రాజ్‌కాంప్ ఇన్ఫో సర్వీసెస్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో జాయింట్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఓరియన్‌ప్రో సొల్యూషన్స్, ట్రీజెన్ సాఫ్ట్‌వేర్ లిమిటెడ్ సంస్థలకు ప్రభుత్వ టెండర్లు దక్కేలా దీక్షిత్ చేశాడు. ప్రతిగా తన భార్య పూనమ్ దీక్షిత్‌కు ఉద్యోగం ఇవ్వాలని రెండు కంపెనీలను డిమాండ్ చేశాడు. ప్రతి నెల జీతం చెల్లించాలని ప్రతిపాదించాడు. దీంతో ఓరియన్‌ప్రో కంపెనీలో ఉద్యోగిగా, ట్రీజెన్ సాఫ్ట్‌వేర్‌లో ఫ్రీలాన్సింగ్ చేస్తున్నట్లుగా నకిలీ పత్రాలు సృష్టించాడు. ప్రతి నెలా అతడే నకిలీ అటెండెన్స్ సమర్పించేవాడు. ఇలా 2019 జనవరి నుంచి 2020 సెప్టెంబర్ వరకు పూనమ్ దీక్షిత్‌కు చెందిన వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లలో జీతం రూపంలో రూ.37,54,405 జమ అయ్యాయి. ఇలా పెద్దమొత్తంలో లంచంగా సంపాదించాడు. ఈ తంతంగంపై రాజస్థాన్ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. దీంతో న్యాయస్థానం ఏసీబీ విచారణకు ఆదేశించింది. అధికారుల దర్యాప్తులో భాగంగా ప్రద్యుమ్న దీక్షిత్ నకిలీ ఉద్యోగం వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

# శివోహం...

## భక్తులతో శ్రీకాళహస్తీశ్వరాలయం కిటకిట

శ్రీకాళహస్తి, అక్టోబరు 27 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం కార్తిక మాసం మొదటి సోమవారం భక్త జనంతో కిటకిట లాడింది. ఓ వైపు ముంథా తుపాన్ భయభ్రాంతుల్ని చేస్తున్న మహిళా భక్తులు లెక్కచేయక కదలి వచ్చారు. ఆలయ ఆవరణ శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది. దీపాల వెలిగింపుతో పునీతమైంది. అభిషేకాల సేవ లందించటానికి అధికారులు చొరవ చూపారు. అందరికి సుదర్శనం కోసం పాలకులు మహాలఘుదర్శనం ఏర్పాటు చేసారు. అంతరాలయ దర్శనాలకు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తుల నిర్ణయం సత్ఫలితాలను ప్రజల ప్రసంశ లను అందుకున్నారు. సోమవారం ఆకాశం మేఘావృతమై సన్నగా వర్షం కురుస్తున్నా శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడా వీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం, శివనామ స్మరణతో దద్దరిల్లాయి. వేకువ జాము నుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా 5గంటల నుంచి స్వామి అమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ప్రతి గంటకు ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు.

## తిరుమలలో వైకుంఠద్వార దర్శనాలు
# 2రోజులకు కుదించొద్దు



తిరుమల, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: తమిళనాడు శ్రీరంగం ఆలయం ద్రావిడ సంస్కృతి అంటూ ప్రస్తుత టిటిడి బోర్డు, అధికారులు తెరపైకి తీసుకువస్తున్నారని, అయితే 2020లో 26మంది పీఠాధిపతులు, 32మంది ప్రముఖ పండితులతో చర్చించిన తరువాతే తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు అమలుచేశామని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుమలలో ఎంతో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం మోక్షమార్గం ప్రవేశానికి పది లక్షల మంది భక్తులు వేచిచూస్తుంటారన్నారు. వైసిపి హాయంలో, టిటిడి బోర్డు కాలంలో ప్రశాంతంగా, సాఫీగా పదిరోజులు వైకుంఠద్వారాలను తెరచి భక్తులకు దర్శనం చేయించామని ఉద్ఘాటించారు. ద్రావిడ సంస్కృతి అంటూ రెండురోజుల వైకుంఠద్వార దర్శనాలను అమలుచేసేందుకు ప్రస్తుత టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్‌నాయుడు సిద్దమవ్వడాన్ని భూమన తప్పుపట్టారు. ఆ ఆలోచన విరమించుకోవాలన్నారు. సోమవారం సాయంత్రం ఆయన మీడియా ప్రతినిదులతో మాట్లాడారు. వైఖానస ఆగమ సలహాదారులు సూచనల మేరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనం ఏర్పాటు చేశామన్నారు. ఆ రోజు పీఠాధిపతులు ఇచ్చిన సూచనలు ఇప్పుడు తప్పు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. అప్పుడు కూడా కృష్ణమూర్తి వైద్యనాథన్ బోర్డు సభ్యుడుగా ఉన్నాడని, ఇప్పుడు ఆయన బోర్డులో ఉన్నాడన్నారు. శృంగేరి మఠం, ఆండవన్‌వన్ మఠం, వ్యాసరాజమఠం, త్రిదండి, ఉత్తరాధి, పెజావర్‌మఠం, అహోబిల మఠం పీఠాదిపతులు సూచనలు సలహాలు తీసుకునే ఈ నిర్ణయం ఆనాడు తీసుకున్నామన్నారు. ద్రావిడ సంప్రదాయం అంటూ కొత్తబాణి వినిపిస్తున్నారని ఆయన అసహనం చెందారు. పున్నమి గరుడసేవ, పుష్కరిణి హారతి మా హాయాంలో తీసుకువచ్చిన నిర్ణయాలు అమలవుతున్నాయన్నారు. వాటిని మీరు మార్పులు చేయగలరా అని బిఆర్ నాయుడును భూమన ప్రశ్నించారు. రెండు రోజుల వైకుంఠద్వార దర్శనాలతో పది లక్షల మందికి పవిత్రమార్గాన్ని దూరం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# కన్నులపండువగా లక్షదీపోత్సవం

## శ్రీశైల మల్లన్నకు పుష్కరిణీ హారతి



శ్రీశైలం ప్రాజెక్టు, అక్టోబరు 27 ప్రభాతవార్త: కార్తిక మొదటి సోమవారం సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి నిర్వహించింది. లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. లక్ష దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణీ ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేశారు. సోమవారంనాడు సాయంత్రం ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు పుష్కరిణీకి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరిగింది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూల హారతి, నంది హారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతులు సమర్పించారు.



# శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో భక్తజనం

శ్రీకాళహస్తి, అక్టోబరు 27 ప్రభాత వార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సోమవారం సుబ్రమణ్యం స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలోనూ, అలాగే తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో స్కందషష్టి సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో హాజరై పూజలు జరుపుకున్నారు. స్వామి వారిని షోడషాభిషేకాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం స్కందషష్టి సందర్భంగా షణ్ముఖ స్వామి ఆలయం భక్తులతో కిటకిట లాడింది. వందలాది లీటర్ల పాల తోనూ, పన్నీరు, షోడషాభిషేకాలతో పునీతం చేసారు. ఇక అలంకారాలతో భక్తులను ఆకట్టుకున్నారు. నైవేద్య ప్రసాదాలను అందించారు.



### ఆకాశ దీపం ఆవిష్కరణ

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం రద్దీ రోజురోజుకు పెరుగు తుంది. మొదటి సోమవారం ఉదయం నుంచి ఆలయంలలో స్థానిక భక్తులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు. కాగా సాయంత్రం కోట మండపం వద్ద స్కందషష్టి సందర్భ ంగా ఆకాశదీపం ఆవిష్కరణను నిర్వ హించారు, ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిప్యూటీ ఇఓ ఎన్‌ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓలు విద్యాసాగర్‌రెడ్డి, మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సిబ్బంది, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



ఆకాశదీపం కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్, ఇఓ తదితరులు

## దుర్గమ్మవారి ఆలయంలో వైభవంగా
# శ్రీ సుబ్రమ్మాణ్య కల్యాణోత్సవం

### హుండీ ఆదాయం రూ.4.33 కోట్లు



ఇంద్రకీలాద్రి, అక్టోబరు 27 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం కార్తీక మాసం శుద్ద షష్ఠి సందర్భంగా శ్రీ సుబ్రమ్మాణ్యే శ్వర స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రమ్మాణ్యేశ్వరుని చూడముచ్చటగా అలంకరించి వేదికపై వేంచేపు చేసి వర్ణమయ పుష్పాలంకరణ చేశారు. కల్యాణ క్రతువు అనంతర ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మకు భక్తులు హుండల ద్వారా సమర్పించిన కానుకలను సోమవారం ఇఓ పర్యవేక్షనలో లెక్కించగా రూ.4,33,85,665ల నగదు, 420 గ్రాముల వెండి, 6.614కేజీల వెండి, ఇంకా విదేశీ కరెన్సీ లభించినట్లు ఇఓ తెలిపారు.

### వేదోక్తంగా సహస్ర లింగార్చన, కార్తీకమాస పూజలు

శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయంవద్ద జరిగిన సహస్ర దీపాలంకరణలో ఇఓ, చైర్మన్, పాలకమండలి పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తులని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

### దుర్గమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

దుర్గమ్మవారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాత్ రాయ్ దర్శించుకున్నారు. సహస్ర దీపాలంకార సేవలో పాల్గొన్నారు. ఆయనకు ఇఓ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### అధికారులు అప్రమత్తంగా వుండాలి:

వాతావరణ శాఖ తుపాన్ ప్రభావం వుండవచ్చని హెచ్చరికలు చేసిన సందర్భంగా అధికారులు, ఇంజనీర్లు అందరూ అప్రమత్తంగా వుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందికలగకుండా చర్యలు తీసుకోవాలని ఇఓ వికె శీనానాయక్ అన్నారు. సోమవారం ఆయన అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ కొండచరియలు జారిపడకుండా చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది భక్తులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వాహన పార్కింగ్ వద్ద, ప్రోటోకాల్ వద్ద కూడ అధికారులు అప్రమత్తంగా వుండాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఇఓలు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం
## ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్ళలో దారుణం

విజయవాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. ముప్పాళ్ళ గ్రామానికి చెందిన మైనర్ బాలికపై అఘాయిత్యానికి నలుగురు వ్యక్తులు పాల్పడ్డారు. బాధిత బాలిక బంధువులు నందిగామ పనిమీద వెళ్ళారు. ఇంటిదగ్గర ఆడుకుంటున్న ఆ బాలికకు మాయమాటలు చెప్పి జామకాయలో మత్తుమందు కలిపి నలుగురు వ్యక్తులు అత్యాచారం చేసారు. తరువాత అక్కడ నుంచి పారిపోయారు. బాలిక రక్తస్రావంతో ఇంట్లో ఉండగా గమనించిన బంధువులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఆ బాలికను వైద్య పరీక్షల నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు విచారణ చేపట్టారు.

## క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలకు
# దరఖాస్తుల ఆహ్వానం



విజయవాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి గౌరవం తెచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, ప్రోత్సహించి, సత్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నగదు ప్రోత్సాహక పథకంకు సంబంధించి సవరించిన మార్గదర్శకాలను ప్రకటించినట్లు శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. ఈ పథకం ఆంధ్రప్రదేశ్ క్రీడా విధానం 2024–2029 నిబంధనలకు అనుగుణంగా జీవో ఎంఎస్ సంఖ్య262 జీవోఎంఎస్ సంఖ్య 8 ప్రకారం అమలు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అలాగే జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన అర్హత గల క్రీడాకారులు తమ దరఖాస్తులను శాప్ క్రీడా యాప్ ద్వారా లేదా ఈ లింక్ ద్వారా ఎపి ప్రభుత్వ స్పోర్ట్స్ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో నవంబరు 4వ తేదీ లోపు సమర్పించుకోవచ్చు. ప్రతి అర్హత గల క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కోసం క్రీడాకారులు 95735 52108, 82473 02497, 95538 21065 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## జాతీయ యాదవ మహాసభ
# ఎపి అధ్యక్షుడిగా నారాయణ యాదవ్



విజయవాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా విజయవాడ సమీపాన ఉన్న కానూరు లోని, అశోక్‌నగర్‌కు చెందిన నారాయణ యాదవ్ నియమితుల య్యారు. అఖిల భారత యాదవ మహాసభ (ఆల్ ఇండియా యాదవ మహాసభ) జాతీయ అధ్యక్షుడు రవీంద్రసింగ్ యాదవ్ నారాయణను ఏపీ రాష్ట్ర యూనిట్‌కు అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నారాయణకు నియామక పత్రాన్ని అందజేశారు. వచ్చే నెలలోపు రాష్ట్ర కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి ఆ వివవరాలను జాతీయ మహాసభ సమన్వయకర్త సి.శేఖర్ యాదవ్‌కు అందజేయాలని రవీంద్ర సింగ్ ఉత్తర్వులలో పేర్కొన్నారు. తనకు ఈ బాధ్యతలను అప్పగించినందుకు నారాయణ యాదవ్ రవీంద్ర సింగ్‌కు, జాతీయ యూనిట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎపిలో మరో రెండు కొత్త జిల్లాలు!

## అమరావతి కేంద్రంగా అర్బన్ జిల్లా!
## మార్కాపురం కేంద్రంగా మరో జిల్లా

విజయవాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిలో నూతన జిల్లా ఏర్పాటుపై ఒక స్పష్టత వచ్చినట్లు సమాచారం. అమరావతి కేంద్రంగా అర్బన్ జిల్లా, మార్కాపురం కేంద్రంగా రెండు కొత్త జిల్లాలు ఏర్పడనున్నట్లు తెలుస్తోంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ, కొత్త జిల్లాల ఏర్పాటుపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ప్రజల వినతులు స్వీకరించింది. జిల్లాల కలెక్టర్లు కూడా ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. అందిన ప్రతిపాదనలన్నింటినీ సమీక్షి ంచిన తర్వాత ఉపసంఘం నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ఒకటి, రెండు రోజుల్లో సీఎం చంద్రబాబుకు సమర్పించనున్నది. ఇప్పటికి అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం మంగళవారం (ఈనెల28న) సిఎంతో మంత్రి వర్గం భేటీ అవుతుంది. ఈ భేటీలో మంత్రి వర్గ ఉప సంఘం అందించే నివేదికను పరిశీలించిన తరువాత సిఎం చంద్రబాబు కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకుంటారంటున్నారు.
సిఎం నిర్ణయం అనంతరం నవంబరు మొదటి వారంలో జరిగే మంత్రిమండలి సమావేశంలో నూతన జిల్లాల ప్రతిపాదన అమలుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు కానున్నట్లు తెలుస్తోంది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల, గ్రామ సరిహద్దులు, పేర్ల మార్పునకు ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఈ మేరకు ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు సమాచారం. ఏజెన్సీలో మరో జిల్లా, అమరావతి కేంద్రంగా జిల్లా ఏర్పాటుపైనా ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. వీటన్నింటిపైనా మంత్రివర్గం ఉపసంఘం సీఎంతో మంగళవారం చర్చించనుంది. రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటుతో పాటు పేర్ల మార్పుపై కసరత్తు కొలిక్కి వచ్చింది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల, గ్రామ సరిహద్దులు, పేర్ల మార్పునకు ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం మధ్యాహ్నం సిఎం చంద్రబాబుతో సమావేశం కానుంది. జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు, పేర్ల మార్పులపై అందిన అర్జీలపై ఆయనతో చర్చిస్తారు. ఆయన సూచనలు తీసుకుని తుది నివేదిక రూపొందించనున్నారు. నవంబరు 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. తర్వాత ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరిస్తారు. అనంతరం గెజిట్ విడుదల చేస్తారు. జనగణన నేపథ్యంలో డిసెంబరు 31వ తేదీలోగానే మొత్తం ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంది. మార్కాపురం కేంద్రంగా కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం, దర్శి, మార్కాపురం నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటుకు మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేసినట్లు సమాచారం. రామాయపట్నం పోర్టు ఏర్పాటు నేపథ్యంలో.. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలోకి తిరిగి చేర్చడంపై సందేహాలు నెలకొన్నాయి. దీన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగించాలా..? ప్రకాశం జిల్లాలో చేర్చాలా అనే అంశంపైనా సీఎంతో జరిగే సమావేశంలో స్పష్టత రానుంది.
ఏజెన్సీ ప్రాంతంలో కొత్త జిల్లా ఏర్పాటుకు సీఎం చంద్రబాబు గతంలో హామీ ఇచ్చారు. రంపచోడవరం నుంచి జిల్లా కేంద్రమైన పాడేరుకు 187 కిలోమీటర్ల దూరం ఉంది. దీంతో రంపచోడవరం, చింతూరు డివిజన్లతో పాటు 4 విలీన మండలాలతో జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు తెలిసింది. అమరావతి కేంద్రంగా పల్నాడు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని నియోజకవర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు ప్రతిపాదన ఉంది. రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీతోపాటు కొత్త భవనాల నిర్మాణమూ పూర్తి కావస్తోంది. కన్వెన్షన్ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రస్థాయి కార్యక్రమాలకూ వేదిక అవుతోంది. వీటితోపాటు శాంతిభద్రతల నిర్వహణ, ప్రోటోకాల్ విధులు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త జిల్లా ఏర్పాటుపై ఆలోచిస్తున్నట్లు తెలిసింది. మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై నివేదికలో వివరించనున్నారు.
అద్దంకి, మడకశిర సహా 10 కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేశారు. ఒక నియోజకవర్గం రెండు, మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఉంటే పరిపాలనా సౌలభ్యం మేరకు ఒకే నియోజకవర్గ పరిధిలోకి తేవాలని యోచిస్తున్నారు. ఆదోని మండలంలో లక్షా 50 వేల మంది జనాభా ఉన్న నేపథ్యంలో మండలాన్ని విభజించాలనే వినతులు వచ్చాయి. ఇలాంటి వినతులపైనా నిర్ణయం తీసుకోనున్నారు. మండపేట, కొత్తపేట, ఎస్.కోట సహా కొన్ని నియోజకవర్గాల్ని ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు మార్చాలనే ప్రతిపాదనలు అందాయి. కొన్ని నియోజకవర్గాల పునర్విభజనపై కూడా ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఉన్న గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని యోచిస్తున్నారు. దీని వల్ల ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ తూర్పు, పశ్చిమ, మధ్య, తిరువూరు, మైలవరం, గన్నవరం, పెనమలూరు సహా ఏడు నియోజకవర్గాలు ఉంటాయి. అదే విధంగా శృంగవరపుకోట నియోజకవర్గాన్ని విశాఖ జిల్లాలో, మండపేటను తూర్పుగోదావరిలో, రామచంద్రపురంను కాకినాడ జిల్లాలో చేర్చే అవకాశం ఉంది. కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలో చేర్చాలని ప్రతిపాదనలు వచ్చాయి. జిల్లాల పునర్వ్యవస్థీకరణ సాధారణ పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాదు. ఇది ప్రజల జీవితాలపై, అభివృద్ధి అవకాశాలపై నేరుగా ప్రభావం చూపుతుంది. అందుకే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. డిసెంబరు 31 గడువు సమీపిస్తున్న తరుణంలో కొత్త జిల్లాల తుది మార్పులపై ఆసక్తి నెలకొంది.



## ముంచుకొస్తున్న మొంథా తుపాను...
# మున్సిపాలిటీల్లో కంట్రోల్ రూంలు

విజయవాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని మున్సిపల కమీషనర్లతో పురపాలక శాఖ మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చేపట్టాల్సిన చర్యలపై ఆయన పలు సూచనలు చేశారు. 'తుపానుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి. అన్ని మున్సిపాలిటీల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలి. ప్రజలకు ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారం అందేలా చూడాలి. రోడ్లపై చెట్లు కూలితే వెంటనే తొలగించేలా ఏర్పాట్లు చేయాలి. పునరావాస శిబిరాల సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలి. తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి' అని మంత్రి దిశానిర్దేశం చేశారు. మచిలీపట్నం- కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో మంగళవారం తీరం దాటే అవకాశం ఉంది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90-110 కి.మీల వేగంతో గాలులు వీచే వీలుంది' అని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. అధికారులకు సెలవులు రద్దు చేశామన్నారు. ఎన్డీఆర్‌ఎఫ్, ఏపీఎస్‌డీఎంఏ కేంద్రాలు, 16 శాటిలైట్ ఫోన్లు ఏర్పాటు చేశారు. 57 తీర ప్రాంత మండలాల పరిధిలో 219 తుపాను షెల్టర్లు ఏర్పాటు చేశారు. సముద్రంలోని 62 మెకనైజ్డ్ బోట్లను ఒడ్డుకు రప్పిస్తున్నారు. సముద్ర తీరాల్లో పర్యాటకుల రాకపోకలపై నిషేధం విధించారు.



# ఇద్దరు డిఎస్పీలు ఒక్కటయ్యారు..!

ఏలూరు, అక్టోబరు 27 ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో ఘనంగా డిఎస్పీ వివాహ మహోత్సవం జరిగింది. గతంలో చందోలు పోలీస్ స్టేషన్‌లో ట్రైనింగ్ డిఎస్పీగా విధులు నిర్వహించి, ప్రస్తుతం కృష్ణా జిల్లా అవనిగడ్డ డిఎస్పీగా పనిచేస్తున్న విద్యశ్రీ, పల్నాడు జిల్లా గురజాల డిఎస్పీగా పనిచేస్తున్న జగదీష్ వివాహ వేడుక కన్నుల పండుగగా జరిగింది. పోలీసు శాఖలో ఒకే క్యాడర్‌లో ఉన్న అధికారులు ప్రేమ వివాహం చేసుకోవడం విశేషంగా మారింది. పలువురు పోలీసు అధికారులు పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# సియోల్‌లో శ్రీసిటీ బృందం



శ్రీసిటీ (తడ), అక్టోబరు 27 ప్రభాతవార్త: విదేశీ పెట్టుబడులు, వ్యాపార విస్తరణలో భాగంగా శ్రీసిటీ మార్కెటింగ్ బృందం కొరియా పర్యటించింది. ఈ సందర్భంగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.శివశంకర్ నేతృత్వంలో సియోల్‌లోని భారత రాయబార కార్యాలయం డిప్యూటీ మిషన్ చీఫ్ నిషికాంత్ సింగ్ మరియు జపాన్ ఉన్నతాధికారులను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతి, 31 దేశాలకు చెందిన 240కు పైగా పరిశ్రమలను ఆకర్షించడంలో శ్రీసిటీ కీలక పాత్రను హైలైట్ చేశారు. ఎల్జీ, సోలుమ్, హ్యుందాయ్ ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్ ఎస్కె ప్యుకోర్, ఎల్జీ పాలిమర్స్ వంటి ప్రముఖ కొరియన్ కంపెనీలు ఇప్పటికే శ్రీసిటీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వారికి వివరించారు. అలాగే సియోల్‌లో జరిగిన కొరియాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్, ఐటీ ప్రదర్శన (కెఇఎస్ 2025)ను సందర్శించారు. అధికారులు, ఇతర వ్యాపార సమూహాలతో వ్యూహాత్మక సమావేశాలు నిర్వహించి, పెట్టుబడి భాగస్వామ్య అవకాశాలను చర్చించారు. శ్రీసిటీ వేగవంతమైన పురోగతిని ప్రశంసించిన నిషికాంత్ సింగ్, భవిష్యత్ కొరియా పెట్టుబడులకు తన మద్దతు తెలిపారు. ఈ పర్యటన శ్రీసిటీ, కొరియన్ పరిశ్రమల భాగస్వామ్యాన్ని బలపరుస్తుందని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

28-8-TERA PAGE 8.qxd:28-8-TERA PAGE 8.qxd 1/1/02 6:05 AM Page 1



# 'కృష్ణ లీల' మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నా.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత సురేష్ బాబు

యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ 'కృష్ణ లీల'. 'తిరిగొచ్చిన కాలం'అనేది ట్యాగ్ లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్ పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ మాటలు అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమా టైటిల్ మోషన్ పోస్టర్, టీజర్, ఫస్ట్ సింగిల్ కి కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో మాజీ సిబిఐ జే.డి.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, యువతరం ఏది చేసినా ప్యాషన్ తో చేయమని చెబుతుంటాను. అలాంటి పాషన్‌తో వర్క్ చేస్తున్న దేవన్‌ని చూసిన తర్వాత ఎలాగైనా ఈ అబ్బాయిని సపోర్ట్ చేయాలనిపించింది. రామానాయుడు తెలుగు సినిమాకి చేసిన సేవలు అమోఘం ఆయన మూవీ మొఘల్. చదువుకున్న రోజుల నుంచి ఆయనతో నాకు మంచి అనుబంధం ఉంది. సురేష్ బాబు ఈ ట్రైలర్‌ని లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. రైటర్ కిరణ్ కుమార్ మాకు మంచి ఫ్రెండ్. ఆయన ఆలోచనలు చాలా బాగుంటాయి. ఈ సినిమా చాలా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్.నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ, . అనిల్ చాలా అద్భుతంగా ఈ స్టోరీ ని రాశారు. చాలా పాజిటివ్ గా ఉంది. నిర్మాత జోష్ణకి బెస్ట్ విషెస్. దేవన్ హీరోగా డైరెక్టర్ గా వస్తున్నారు, చాలా పాషన్ తో తీశారు. తప్పకుండా సినిమాకి మంచి పాజిటివ్ రిజల్ట్ ఉంటుంది. ఈవెంట్ కి వచ్చి జెడికి థాంక్యూ. సినిమాకి పాజిటివ్ రిజల్ట్ ఉంటుంది. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. హీరో దేవన్ మాట్లాడుతూ, సురేష్ బాబుకి లక్ష్మినారాయణకి కృతజ్ఞతలు. సురేష్ బాబు గారు మాకు చాలా సపోర్ట్ చేశారు. అలాగే ఇండస్ట్రీలో చాలామంది పాజిటివ్‌గా రెస్పాండ్ అయ్యారు. హానెస్ట్‌గా సినిమా తీస్తే అందరూ సపోర్ట్ చేస్తారని మా కృష్ణలీల సినిమా మరోసారి ప్రూవ్ చేసింది. కృష్ణ లీల ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. ప్రేమంటే ఒక త్యాగం ప్రేమంటే ఒక యుద్ధం. మనం ప్రేమించిన వారి కోసం మనం ఎంత దూరం వెళ్తాం ఏ స్థాయి వరకు వెళ్తామనేది అసలైన ప్రేమ. ప్రేమ కోసం ఎన్ని త్యాగాలైనా



యుద్ధాలు అయినా చేస్తూనే ఉండాలి చివరిగా ప్రేమను గెలిపించడమే నిజమైన ప్రేమ. ఆ ప్రేమని కృష్ణ లీలలో చాలా వండర్ఫుల్‌గా థ్రిల్లింగ్ గా చూపించాం. ఈ సినిమాకి రండి. వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన అందరికీ థాంక్యూ.హీరోయిన్ ధన్య బాలకృష్ణ మాట్లాడుతూ, సురేష్ బాబుకి, జెడి లక్ష్మీనారాయణకి హృదయపూర్వక కృతజ్ఞతలు. చాలా సిన్సియర్‌గా తీసిన సినిమా ఇది. నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా సినిమా తీశారు. దేవన్ చాలా హార్డ్ వర్క్ తో ఈ ప్రాజెక్ట్ ని మీ ముందుకు తీసుకు వస్తున్నాడు. ఈ సినిమాని అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. నిర్మాత జ్యోత్స్న మాట్లాడుతూ, ఇది టీం వర్క్. మా నటీనటులు టెక్నికల్ టీం చాలా అద్భుతంగా వర్క్ చేశారు. దేవన్ చాలా అద్భుతంగా సినిమాని ముందుకు తీసుకెళ్లారు. ధన్య చాలా చక్కగా నటించారు. ఈ సినిమా తప్పకుండా మీ అందరిని అలరిస్తుంది.రైటర్ అనిల్ కిరణ్ మాట్లాడుతూ. ప్రేమనేది ఒక త్యాగం. ఒకరపట్ల మంచి భావం. ఇలాంటి గొప్ప లక్షణాల్లో ఎవరు కలిగి ఉంటారో వాళ్ళే ఈ ప్రేమ అనే ఫీలింగ్ ని మరొకరికి ఇవ్వగలరు. ఇందులో ప్రేమ కథ రెగ్యులర్ ఫార్మేట్ లో కాకుండా చాలా కొత్తగా ఉంటుంది. కచ్చితంగా ఈ జనరేషన్ పై ఈ ప్రేమ కథ చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. దేవన్ అద్భుతంగా నటించారు.చాలా హార్డ్ వర్క్ చేశారు. ఇక్కడికి సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.నటీనటులు: దేవన్, ధన్య బాలకృష్ణన్, వినోద్ కుమార్, పృధ్వి (పెళ్లి), రవి కాలే, తులసి, 7ఆర్ట్ సరయు, ఆనంద్ భరత్,సిబ్బంది:దర్శకత్వం : దేవన్, నిర్మాత : జ్యోత్స్న బ్యానర్: మహాసేన్ విజువల్స్ కథ,సంభాషణలు అనిల్ కిరణ్ కుమార్ జి డీవోపీ : సతీష్‌ముత్యాల,సంగీతం: భీమ్స్: సిసిరోలియో .

# వెంకీ అట్లూరి సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ రవీనా టండన్



వెంకీ కోలీవుడ్ స్టార్ హీరో సూర్య లీడ్ రోల్ లో వెంకీ అట్లూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా సెట్స్ మీద కోలీవుడ్ స్టార్ హీరో సూర్య లీడ్ రోల్‌లో వెంకీ అట్లూరి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న సినిమా సెట్స్ మీద ఉంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. ఐతే సినిమాలో బాలీవుడ్ ఒకప్పటి స్టార్ హీరోయిన్ రవీనా టాండన్ నటిస్తున్నట్టు తెలుస్తుంది. రవీనా టాండన్ తెలుగు ఆడియన్స్‌కు సుపరిచితురాలే. బాలకృష్ణతో బంగారు బుల్లోడు, నాగార్జునతో ఆకాశవీధిలో సినిమాలు చేసింది రవీనా. అప్పట్లోనే తన గ్లామర్ తో తెలుగు ఆడియన్స్ మనసులు గెలుచుకుంది. రవీనా టాండన్.. హీరోయిన్‌గా సినిమాలు చేయకపోయినా సినిమాలు, వెబ్ సీరీస్ లతో తన ప్రెజన్స్‌తో సర్ ప్రైజ్ చేస్తుంది. యష్, ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన కె.జి.ఎఫ్ 2లో నటించింది రవీనా టాండన్. .ఐతే ఇన్నాళ్లకు రవీనా మళ్లీ తెలుగు తెరపై కనిపించబోతుంది.

ఈ సినిమాలో ఆమె పాత్ర కూడా ఆడియన్స్‌ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. తొలిప్రేమ, సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో సక్సెస్ అందుకున్న డైరెక్టర్ వెంకీ అట్లూరి ఈసారి సూర్యతో మరో డిఫరెంట్ కథతో రాబోతున్నారు. ఈ సినిమాలో రాధికశరత్ కుమార్ కూడా మరో ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తున్నారు.

# 36 మిలియన్ వ్యూస్‌తో 13 రోజులుగా ఇండియాలో నంబర్ 1 ట్రెండింగ్

మెగాస్టార్‌చిరంజీవి'మన శంకరవరప్రసాద్ గారు' ఫస్ట్ సింగిల్



మీసాల పిల్ల వైరల్ సెన్సేషన్, 36 మిలియన్ వ్యూస్‌తో గత 13 రోజులుగా ఇండియాలో నంబర్ 1 ట్రెండింగ్ మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ మీసాల పిల్లతో మెగాస్టార్ చిరంజీవి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ఎనర్జిటిక్ మెలోడీ ఇన్స్టంట్ చార్ట్‌బస్టర్‌గా మారడమే కాకుండా, తెలుగు పాటకు దేశవ్యాప్తంగా అరుదైన ఘనతను సాధించింది.విడుదలైన కొద్ది రోజుల్లోనే, మీసాల పిల్ల యూట్యూబ్ మ్యూజిక్ ఇండియాలో నంబర్ 1 స్థానానికి చేరుకుంది, వరుసగా 13 రోజులు అగ్రస్థానాన్ని కొనసాగించి 36 మిలియన్లకు పైగా వ్యూస్ సంపాదించింది. ఈ పాట పాన్‌ఇండియా సంచలనంగా మారింది, నేషనల్ మ్యూజిక్ స్టేజ్ పై తెలుగు సినిమాకు ఇది ప్రౌడ్ మూమెంట్.మన శంకర వర ప్రసాద్ గారు పండుగ వాతావరణంలో కుటుంబ భావోద్వేగాలు, వినోదం, నాస్టాల్జియాతో నిండిన ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది.'మీసాల పిల్ల' పాట చిరంజీవి టైమ్‌లెస్ చార్మ్, అద్భుతమైన డాన్స్ మూవ్స్, హ్యూమర్ తో ఆకట్టుకుంటోంది. ఇందులో హీరోయిన్‌గా నటించిన నయనతారతో ఆయన కెమిస్ట్రీ కొత్తదనాన్ని తీసుకొచ్చింది.ఈ పాటలోని ఎనర్జిటిక్ బీట్‌లు సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో అద్భుతంగా సమకూర్చారు. ఉదిత్ నారాయణ్, శ్వేతా మోహన్ వోకల్స్ పాటకు నాస్టాల్జిక్ టచ్ ఇచ్చి అందరికీ ఒకేలా కనెక్ట్ అవుతోంది.

ఈ పాటలోని క్యాచీ హుక్ స్టెప్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానులు పెద్ద ఎత్తున రీ క్రియేట్ చేస్తున్నారు.విక్టరీ వెంకటేశ్ ఈ చిత్రంలో పూర్తి స్థాయి కీలక పాత్రలో కనిపించనుండటం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లోని భారీ సెట్‌పై వేగంగా సాగుతోంది.

సాహూ గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతి గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది.

# 'జటాధర 'ఖచ్చితంగా గ్రేట్‌ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది: శిల్పా శిరోద్కర్



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్‌ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హాల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ఈ సినిమాతో తెలుగులో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

బ్రహ్మ తర్వాత ఈ సినిమాతో మళ్లీ తెలుగులోకి వస్తున్నాను. చాలా ఆనందంగా ఉంది. ఇందులో శోభ అనే క్యారెక్టర్ కనిపిస్తాను. చాలా ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. తనకి డబ్బంటే అత్యాశ. ఎలాగైనా సరే రిచ్ అయిపోవాలి అనుకునే క్యారెక్టర్. సినిమాలో చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది.ఈ క్యారెక్టర్ ప్లే చేయడం చాలా చాలెంజింగ్ గా అనిపించింది.జటాధరతో రీఎంట్రీ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది.

**సుధీర్ బాబుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

సుధీర్ బాబుతో కలిసి వర్క్ చేయడం మంచి ఎక్స్పీరియన్స్. ఈ జనరేషన్ యాక్టర్స్ నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. సుదీర్ బాబుచాలా డెడికేషన్ తో ఈ ప్రాజెక్ట్ చేశారు. తన 100 ఎఫర్ట్ పెట్టారు. ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్.

**జటాధర ఎలాంటి సినిమా?**

ఇది మంచి సూపర్ నేచురల్ థ్రిల్లర్. స్టన్నింగ్ విజువల్స్ ఉంటాయి. ఎమోషన్స్ కూడా చాలా అద్భుతంగా ఉంటాయి. మంచి మ్యూజిక్ ఉంటుంది. అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా ఇది. ఖచ్చితంగా ఆడియన్స్ కి చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**వెంకట కళ్యాణ్ అభిషేక్ డైరెక్షన్ గురించి?**

వెంకట్ అభిషేక్ చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్స్. యాక్టర్స్ నుంచి ఏం కావాలో వాళ్ళకి తెలుసు. ప్రతి యాక్టర్ నుంచి మంచి పెర్ఫార్మెన్స్ ని రాబట్టుకున్నారు.

**హిందీలో ఎలాంటి రెస్పాన్స్ ఉంది?**

సినిమా కోసం తెలుగు హిందీ అన్నిచోట్ల చాలా క్యూరియస్ గా ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత అంచనాలు మరింతగా పెరిగాయి. నవంబర్ 7న ఖచ్చితంగా ఒక అద్భుతమైన సినిమాని చూడబోతున్నారు.

**మీకు ఇష్టమైన జానర్, డ్రీం రోల్?**

నాకు రొమాంటిక్ కామెడీలు ఇష్టం, మంచి సినిమాలు చేయడమే నా డ్రీం.

# '12ఎ రైల్వే కాలనీ' నవంబర్ 21న రిలీజ్



అల్లరి నరేష్ నటించిన యూనిక్ థ్రిల్లర్ '12ఎ రైల్వే కాలనీ' ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకుంది. పొలిమేర, పొలిమేర 2 చిత్రాలతో గుర్తింపు తెచుకున్న డాక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ చిత్రానికి షోరన్నర్‌గా వ్యవహరిస్తూనే కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ప్రతిష్టాత్మక శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రంలో నాని కాసరగడ్డ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆయనే ఎడిటర్.ఈరోజు ఈ చిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. 12ఎ రైల్వే కాలనీ నవంబర్ 21న ప్రపంచవ్యాప్తంగా బిగ్ స్క్రీన్‌లలోకి రానుంది. ఆ వారంలో బిగ్ రిలీజెస్ ఏవీ లేకపోవడంతో ఈ చిత్రంకు బాక్సాఫీస్ వద్ద స్ట్రాంగ్ ఎడ్వాంటేజ్ కానుంది.రిలీజ్ డేట్ పోస్టర్‌లో అల్లరి నరేష్ ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫోజ్‌లో డ్యాన్సర్స్ గ్రూప్‌తో కలిసి కనిపిస్తున్నారు. మేకర్స్ విడుదల చేసిన స్పెషల్ వీడియో ఆకట్టుకుంది.ఈ సినిమా టైటిల్ టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అల్లరినరేష్ ఈ చిత్రంలో డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రను పోషిస్తున్నారు. పొలిమేర సిరీస్‌లో ఆకట్టుకున్న డాక్టర్ కామాక్షి భాస్కర్ల ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు.కుశేంద్ర రమేష్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.విడుదల తేదీని ప్రకటించడంతో, మేకర్స్ త్వరలో ప్రమోషనల్ కాంపైయన్‌ని వేగవంతం చేయడానికి సిద్ధమవుతున్నారు.నటీనటులు: అల్లరి నరేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, సాయికుమార్, వైవాహర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్‌కుమార్, గగన్ విహారి, అనీష్ కురువిల్లా, మధుమణి.సాంకేతిక సిబ్బంది:బ్యానర్: శ్రీనివాస సిల్వర్ స్క్రీన్‌నిర్మాత: శ్రీనివాస చిట్టూరి, సమర్పణ: పవన్ కుమార్‌కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్,షోరన్నర్: డాక్టర్ అనిల్ విశ్వనాథ్‌ఎడిటర్,డైరెక్టర్: నాని కాసరగడ్డ, డిఓపి: కుశేందర్ రమేష్ రెడ్డి,సంగీతం: భీమ్స్ సిసిరోలియోవిఎఫ్ఎక్స్: త్రివేణి కాసరగడ్డ (నియో స్టూడియోస్)సౌండ్ డిజైన్: రఘునాథ్‌డిఐ: అన్నపూర్ణ స్టూడియోస్,కలరిస్ట్ : రఘు తమ్మారెడ్డిసౌండ్‌మిక్స్ ఇంజనీర్: కృష్ణ రాజ్ .

# 'బ్యాడ్ బాయ్ కార్తీక్' నుంచి అందమైన ఫిగరు నువ్వా సాంగ్ రిలీజ్



హీరో నాగశౌర్య కంప్లీట్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ బ్యాడ్‌బాయ్ కార్తీక్‌లోపవర్‌ఫుల్ పాత్రలో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. నూతన దర్శకుడు రామ్ దేసినా (రమేష్) దర్శకత్వంలో శ్రీ వైష్ణవిఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటివరకు విడుదలైన పాటలు సూపర్ హిట్ అయ్యాయి. టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా అందమైన ఫిగరు నువ్వా సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. హారిస్ జయరాజ్ రొమాంటిక్ ఫుట్ ట్యాపింగ్ నెంబర్ గా కంపోజ్ చేశారు. కృష్ణకాంత్ ఆకట్టుకునే లిరిక్స్ రాశారు. శ్రీధర్ సేన, ప్రియా జెర్సన్ వోకల్స్ మరింత మెలోడీని యాడ్ చేశాయి. సాంగ్‌లో నాగ శౌర్య, విధి కెమిస్ట్రీ అదిరిపోయింది. ఈ సాంగ్‌కి సోషల్ మీడియాలో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈచిత్రంలో సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తున్నారు. రామాంజ నేయులు ఆర్ట్ డైరెక్టర్ కాగ, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. నటీనటులు: నాగ శౌర్య, విధి, సముద్రఖని, నరేష్ వీకే, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వీ, అజయ్, ప్రియ నెల్లాలు

# ట్రాలాలా ప్రొడక్షన్ నెం.2గా 'మా యింటి బంగారం ' ప్రారంభం

ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం.2గా ప్రారంభమైన 'మా ఇంటి బంగారం ' ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.2గా మా ఇంటి బంగారం'ను సగర్వంగా ప్రారంభించినట్లు అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ ఏడాది బ్యానర్ నుంచి వచ్చిన 'శుభం'సినిమా బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. 'మా ఇంటి బంగారం సినిమాలో సమంత, దిగంత్, గుల్షన్ దేవయ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రానికి సమంత, రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరు నిర్మాతలు. ఓ బేబి వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా ఇది. ఈ చిత్రానికి ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా... సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు. సీతా మీనన్. వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. పల్లవి సింగ్ కాస్ట్యూమర్, ఉల్లాస్ హైదర్ ప్రొడక్షన్ డిజైనర్, ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్‌చేస్తున్నారు.సన్నిహితులు, శ్రేయోభిలాషుల ఆత్మీయ కలయిక, ఆశీర్వాదాలతో సినిమా ప్రారంభమైంది. మూవీ ఫస్ట్ లుక్‌ను గమనిస్తే గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా అనిపించింది. అద్భుతమైన యాక్షన్ బ్యాంగ్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తామని ఈ సందర్భంగా మేకర్స్ తెలియజేశారు. సినిమా షూటింగ్ ప్రారంభమైందని, మరిన్ని వివరాలను తెలిజేస్తామని మేకర్స్ పేర్కొన్నారు.



# 'సంతాన ప్రాప్తిరస్తు' మ్యూజికల్ హిట్ అవుతుంది సాంగ్ లాంచ్ ఈవెంట్ లో ప్రొడ్యూసర్ సురేష్ బాబు

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు "సినిమా నవంబర్ 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ సినిమా నుంచి తెలుసా నీ కోసమే లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు అతిథిగా రిలీజ్ చేశారు. "ఆయ్", "సేవ్ ది టైగర్స్"వంటి సక్సెస్ ఫుల్ ప్రాజెక్ట్స్ కు వర్క్ చేసిన టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ తెలుసా నీ కోసమే. పాటను బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. శ్రీమణి ఆకట్టుకునే లిరిక్స్



అందించగా.. అర్మాన్ మాలిక్ మనసుకు హత్తుకునే పాడారు. ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్ లో.. స్క్రీన్ ప్లే రైటర్‌షేక్ దావూద్. జి. మాట్లాడుతూ, జనాభాలో భారత్ చైనాను దాటేసింది. మనది ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం. మరోవైపు ఐవీఎఫ్, ఫర్టిలిటీ సెంటర్స్ చాలా పెరిగాయి. ఎందుకు అనే పాయింట్ ను డిస్కస్ చేస్తూ ఎంటర్ టైనింగ్ వే లో రాసుకున్న స్టోరీ ఇది. 'సంతాన ప్రాప్తిరస్తు' మంచి ఎంటర్ టైనింగ్ మూవీ. మీరంతా ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది. ఈ చిత్రంలో మంచి వినోదం ఉంటుందని మేమంతా గట్టిగా చెప్పగలం. మా సినిమాకు మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం. అన్నారు.వప్రొడ్యూసర్ మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, అత్యధిక జనాభా ఉన్న మన దేశంలో పెద్ద సంఖ్యలో ఫర్టిలిటీ సెంటర్స్ ఉన్నాయి. ఈ పాయింట్ నుంచే కథ మొదలైంది. పిల్లలు పుట్టకపోవడం అనేది బిజీ లైఫ్ లో ఉన్న సాఫ్ట్ వేర్ ఇంజినీర్స్‌గానీ ఇతర ప్రొఫెషన్స్‌లో ఉన్న వాళ్ల జీవితాల్లో పెద్ద సమస్యగా మారింది. ఆయనకు టీజర్, ట్రైలర్ చూపించాం. "సంతాన ప్రాప్తిరస్తు సినిమా కాంటెంపరరీగా ఉంటూ ఎంటర్ టైన్ చేస్తుంది, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది. తెలుసా నీ కోసమే బ్యూటిఫుల్ సాంగ్, కథలోనుంచి వచ్చిన పాట ఇది. తప్పకుండా ఛాట్ బస్టర్ అవుతుంది. డైరెక్టర్ సంజీవ్ సిన్సియర్‌గా వర్క్ చేస్తారు. ఏబీసీడీ మూవీ నుంచి మేము కలిసి ట్రావెల్ చేస్తున్నాం. ఈ కథకు మంచి హీరో కావాలని చాలా రోజులు చూశాం. మాకు విక్రాంత్ దొరికాడు.నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ, 'సంతాన ప్రాప్తిరస్తు'టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా.ఆయన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ నుంచి ప్రొడ్యూసర్‌గా మారారు. సినిమా అంటే ఎంతో ప్యాషన్ తో ఉంటారు. ఆయన ఎఫర్ట్స్ ఎప్పుడూ ఫెయిల్ కాలేదు. 'సంతాన ప్రాప్తిరస్తు' సాంగ్స్ చాలా బాగున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ కు కంగ్రాట్స్. ఈ సినిమా మంచి మ్యూజికల్ హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

28-10pg10.qxd:28-10pg10.qxd 1/1/02 6:00 AM Page 1





## ఆసియా యూత్ గేమ్స్
# స్వర్ణం సహా ప్రీతికి డబుల్ మెడల్స్

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025, వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ప్రీతిస్మిత భోయ్ యూత్ వరల్డ్ రికార్డ్ సృష్టించింది. ఈ గేమ్స్‌లోని వివిధ విభాగాల్లో ప్రీతి స్వర్ణం, రజత పతకాలను సాధించింది. బహ్రెయిన్‌లోని మనామాలో సోమవారం జరిగిన ఆసియా యూత్ గేమ్స్‌లో ప్రీతిస్మిత భోయ్ 92 కిలోల బరువును ఎత్తి యూత్ వరల్డ్ రికార్డ్‌తో వెయిట్ లిఫ్టింగ్‌లో క్లీన్ జెర్క్ స్వర్ణం సాధించింది. ఆమె స్నాచ్ విభాగంలో 66 కిలోల ఎత్తి రజత పతకాన్ని కూడా గెలుచుకుంది, కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లలో ఆమె మునుపటి యూత్ నేషనల్ రికార్డును ఈ సారి 3 కిలోలు అధిగమించింది. గత సంవత్సరం యూత్ వరల్డ్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 76 కిలోల లిఫ్ట్‌తో ఆమె నెలకొల్పిన 40 కిలోల కేటగిరీ రికార్డు తర్వాత, 16 ఏళ్ల ఆమె సాధించిన రెండవ యూత్ ప్రపంచ రికార్డు ఇది. ఆమె తన మొదటి ప్రయత్నంలోనే స్నాచ్‌లో విజయవంతంగా 66 కిలోల బరువును ఎత్తడంతో రోజును ప్రారంభించింది. కానీ తదుపరి రెండు ప్రయత్నాలలో వరుసగా 68 కిలోలు మరియు 69 కిలోలు ఎత్తడంలో విఫలమైంది. దీని వలన ఆమె డబుల్ స్వర్ణం సాధించే అవకాశాన్ని కోల్పోయింది, ఎందుకంటే చైనాకు చెందిన జిహాంగ్ వు స్నాచ్‌లో ఆమెను అధిగమించి 68 కిలోల ఉత్తమ ప్రదర్శనతో బంగారు పతకాన్ని సాధించింది.



## కెనడా మహిళల ఓపెన్
# వరల్డ్ ర్యాంకర్‌ను ఓడించిన అనాహత్

**న్యూఢిల్లీ:** కెనడా మహిళల స్క్వాష్ ఓపెన్‌లో ప్రపంచ 20వ ర్యాంకర్‌ను అనాహత్ సింగ్ ఓడించింది. టొరంటోలో జరిగిన కెనడియన్ మహిళల ఓపెన్ స్క్వాష్‌లో భారత క్రీడాకారిణి అనాహత్ సింగ్ విజయంతో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. ప్రపంచ ర్యాంక్‌లో 43వ స్థానంలో ఉన్న 17 ఏళ్ల అమ్మాయి అనహత్, ఫ్రాన్స్‌కు చెందిన ఆరో సీడ్ మెలిస్సా అల్వేస్‌ను 17 నిమిషాల్లో 3-1 (12-10, 12-10, 8-11, 11 -2) తేడాతో ఓడించింది. ఆమె తదుపరి మంగళవారం బెల్జియంకు చెందిన ప్రపంచ 6వ ర్యాంకర్ మరియు రెండవ సీడ్ టిన్నె గిలిస్‌తో తలపడనుంది. కాగా ఈ నెల ప్రారంభంలో, ఐదు ఆటల థ్రిల్లర్‌లో ఈజిప్టుకు చెందిన జానా స్వైఫీ చేతిలో ఓడిపోయిన తర్వాత అనాహత్ బోస్టన్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్ నుంచి నిష్క్రమించింది. అయితే ఆగస్టులో అనాహత్ ఏడు స్థానాలు ఎగబాకి కెరీర్‌లో అత్యుత్తమ ప్రపంచ ర్యాంకింగ్ 46కి చేరుకున్నప్పుడు మొదటిసారి టాప్ 50లోకి ప్రవేశించింది.

## మహిళల వన్డే వరల్డ్ కప్..
# సెమీస్‌కు వర్షం ఎఫెక్ట్
### ఇండియా, ఆస్ట్రేలియా ఫైనల్?





**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్ సెమీఫైనల్స్ నాలుగు జట్ల మధ్య జరగనుంది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, భారత జట్టు సెమీఫైనల్స్‌లో తలపడేందుకు సిద్ధమయ్యాయి. ఆస్ట్రేలియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. టీమిండియా నాల్గవ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అందువల్ల, భారత్, ఆస్ట్రేలియా సెమీఫైనల్స్‌లో తలపడతాయి.





ఆట

ఈ రెంటి మధ్య సెమీఫైనల్స్ మ్యాచ్ ఈ నెల 30న జరుగుతుంది. అలాగే ఇంగ్లాండ్ రెండవ సెమీఫైనల్లో ఈ నెల 29న దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. సెమీఫైనల్ చిత్రం స్పష్టంగా ఉన్నప్పటికీ, వర్షం భయం ఉంది. శ్రీలంకలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో ఇప్పటికే 5 మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. ఇప్పుడు మొంథా తుపాన్ ప్రభావంతో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. అందువల్ల, సెమీఫైనల్‌లో వర్షం పడితే విజేతను ఎలా నిర్ణయిస్తారనే ప్రశ్న తలెత్తుతుంది. గ్రూప్ దశలో వర్షం పడి మ్యాచ్ రద్దు అయితే, రెండు జట్లకు చెరో పాయింట్ ఇవ్వనున్నారు. కానీ, ఈ నియమం సెమీఫైనల్‌కు వర్తించదు. కాబట్టి, సెమీఫైనల్‌లో వర్షం పడి మ్యాచ్ రద్దు చేస్తే, ఫలితం ఎలా నిర్ణయించనున్నారో అనేది చర్చ జరుగుతోంది. సెమీఫైనల్స్‌లో వర్షం పడితే మ్యాచ్‌ను కొనసాగించడానికి రిజర్వ్ డేను నిర్ణయించారు. షెడ్యూల్ చేసిన రోజున మ్యాచ్ జరగకపోతే, మరుసటి రోజు మ్యాచ్ జరుగుతుంది. అంటే, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ మధ్య జరిగే మ్యాచ్‌లో వర్షం పడితే, ఆ మ్యాచ్‌ను మరుసటి రోజు నిర్వహిస్తారు. మరోవైపు, భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగే మ్యాచ్‌లో కూడా అదే పరిస్థితి తలెత్తితే, ఈ నెల 31ని రిజర్వ్ డేగా పక్కన పెట్టారు. రిజర్వ్ డేన కూడా వర్షం కారణంగా మ్యాచ్ జరగకపోతే, పాయింట్ల పట్టిక ఆధారంగా ఫలితం నిర్ణయించబడుతుంది. అంటే, వర్షం కారణంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ జరగకపోతే, ఆస్ట్రేలియాకు చివరి రౌండ్‌కు టికెట్ లభిస్తుంది. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ మ్యాచ్‌కు కూడా ఇదే పరిస్థితి ఉంటుంది. పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉన్న జట్టుకు ముందుకు సాగే అవకాశం లభిస్తుంది. ఇక ఫైనల్స్‌కు రిజర్వ్ డేను రిజర్వ్ చేశారు. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 2న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. వర్షం కారణంగా ఆ రోజు మ్యాచ్ జరగకపోతే, నవంబర్ 3న జరుగుతుంది. అయితే, ఈ రోజు కూడా మ్యాచ్ జరగకపోతే, ఫైనల్‌కు అర్హత సాధించిన రెండు జట్లను విజేతలుగా ప్రకటిస్తారు.

## ఆసియా రగ్బీ ట్రోఫీలో..
# రన్నరప్‌గా భారత్



**న్యూఢిల్లీ:** ఆసియా రగ్బీ ఎమిరేట్స్ ట్రోఫీ-2025లో భారత్ రన్నరప్‌గా నిలిచింది. కోచ్ బెన్ గొల్లింగ్స్ నేతృత్వంలోని భారత్ జట్టు ఆసియా టాప్‌టైర్ సెవెన్స్ సిరీస్‌కు అర్హత సాధించింది. మస్కట్‌లో జరిగిన ఆసియా రగ్బీ ఎమిరేట్స్ సెవెన్స్ ట్రోఫీలో భారత సీనియర్ పురుషుల రగ్బీ సెవెన్స్ జట్టు రన్నరప్‌గా ప్రచారాన్ని ముగించింది. అగ్రశ్రేణి రగ్బీ సెవెన్స్ పోటీ అయిన ఆసియా రగ్బీ ఎమిరేట్స్ సెవెన్స్ సిరీస్ కి ప్రమోషన్‌ను సంపాదించింది. మాజీ ఇంగ్లాండ్ అంతర్జాతీయ ఆటగాడు, ప్రధాన కోచ్ బెన్ గొల్లింగ్స్ నేతృత్వంలో, భారత జట్టు టోర్నమెంట్ అంతటా క్రమశిక్షణ, నైపుణ్యం మరియు స్థితిస్థాపకతను ప్రదర్శించింది. లెబనాన్‌పై 14-10 తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో భారత్ తన ప్రచారాన్ని ప్రారంభించింది, ఆ తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌పై 26-5 తేడాతో విజయం సాధించి గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది. నాకౌట్ దశల వరకు ఈ జోరు కొనసాగింది. క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ ఇరాన్‌ను 21-7 తేడాతో ఓడించి, సౌదీ అరేబియాపై 17-0 సెమీఫైనల్ విజయాన్ని నమోదు చేసి ఫైనల్‌కు చేరుకుంది. టైటిల్ పోరులో, భారత్ రగ్బీ జట్టు తీవ్రంగా పోరాడినా కాని కజకిస్తాన్ చేతిలో 0-27 తేడాతో ఓడిపోయి రన్నరప్‌గా మిగిలింది.

# రంజీలో చరిత్రాత్మక విజయం

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ చరిత్రలో అరుదైన సంఘటన నమోదైంది. కేవలం 90 ఓవర్లలోనే మ్యాచ్ ముగిసింది. 91 ఏళ్ల రంజీ ట్రోఫీ హిస్టరీలో ఇంత తొందరగా (ఓవర్ల పరంగా) ముగిసిన మ్యాచ్ ఇదే కావడం విశేషం. పూర్తిగా బౌలర్ల ఆధిపత్యం కనబర్చిన ఈ మ్యాచ్‌లో 4 ఇన్నింగ్స్‌ల్లో కలిపి 32 వికెట్లు నేలకూలాయి. ఓవరాల్‌గా 359 రన్స్ నమోదు అయ్యాయి. 2025 -26 రంజీలో భాగంగా రెండో రౌండ్ మ్యాచ్‌లో ఎలైట్ గ్రూప్ సి నుంచి సర్వీసెస్-అసోం జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో మొదట బ్యాటింగ్ చేసిన అసోం 17.2 ఓవర్లలో 103 రన్స్‌కు ఆలౌట్ అయ్యింది. అనంతరం బరిలోకి దిగిన సర్వీసెస్ 29.2 ఓవర్లకు 108 రన్స్‌కు కుప్పకూలింది. దీంతో తొలి రోజు ముగియక ముందే మొదటి ఇన్నింగ్స్‌ల్లో రెండు జట్లు ఆలౌట్ అయ్యా యి.చివరి సెషన్‌లోఅసోం రెండోఇన్నింగ్స్‌బ్యాటింగ్ ప్రారం భించింది. ఇందులో కూడా తొలిరోజే అసోం5వికెట్లు కోల్పోయింది. 565 స్కోర్‌తో తొలి రోజు ఆట ముగిసింది. ఇక రెండో రోజు మొదటి సెషన్ లోనే అసోం ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్ 565కు అసోం కేవలం 19 రన్స్



జోడించి మిగిలిన 5 వికెట్లు కోల్పోయి 29.3 ఓవర్లలో 75 పరుగులకు కుప్పకూలింది. ఇక71పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు 13.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇలా ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు కలిపి మొత్తం 540 బంతులు మాత్రమే ఆడాయి. దీంతో ఓవరాల్‌గా రంజీ చరిత్రలోనే అతి తక్కువ ఓవర్లలో ముగిసిన మ్యాచ్‌గా రికార్డు కొట్టింది.

# దలాల్‌స్ట్రీట్‌లో ఈక్విటీ సూచీల ర్యాలీ



**ముంబయి, అక్టోబరు 27:** దేశీయ స్టాక్ సూచీలో వారం ప్రారంభంలో లాభాలతో పరుగులు తీసాయి. త్రైమాసిక ఫలితాలు,అ ంతర్జాతీయ ధోరణులు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ఇంధనం, ప్రభుత్వరంగ బ్యాంకులు, మెటల్‌స్టాక్స్ భారీగా ర్యాలీ తీసాయి. అమెరికా చైనా వాణిజ్య చర్చలు కొలిక్కివస్తున్నాయన్న వార్తలకు తోడు అమెరికా ద్రవ్యోల్బణం కొంతమేర దిగిరావడం కూడా ఫెడ్‌రిజర్వు రేట్ కట్‌లకు మార్గం ఏర్పరిచిందని ఇన్వెస్టర్ల అంచనా. బిఎస్‌ఇ సెన్సెక్స్ 566.96 పాయింట్లు పెరిగి 84,788.84 పాయింట్లవద్దముగిసింది. నిఫ్టీ సూచీ కూడా 170.90 పాయింట్లు పెరిగి 25,966.05 పాయింట్లవద్దముగిసింది. ఇక కంపెనీలపరంగాచూస్తే భారతి ఎయిర్‌టెల్ 2.56శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.24శాతం, హెచ్‌డిఎఫ్‌సి 0.82శాతం పెరిగాయి. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.72శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.51శాతం పెరిగాయి. మొత్తం 2178 కంపెనీలషేర్లుపెరిగితే 2114 షేర్లు క్షీణించాయి. మరో 218 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. భారత విదేశీకరెన్సీ రిజర్వులు 4.496 బిలియన్‌డాలర్లుపెరిగి రికార్డుస్థాయి అంటే 702.28 బిలియన్ డాలర్లకు చేరడం మార్కెట్లకు కలిసొచ్చింది. బంగారం నిల్వలు కూడా 6.181 బిలియన్‌డాలర్లు పెరిగి 108.546 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 87.83వద్ద స్థిరపడింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ 1.44శాతం క్షీణించి 1,21,676వద్ద కొనసాగాయి. బ్రెంట్ ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 44సెంట్లు పెరిగి 65.50డాలర్లుగా కొనసాగాయి. డౌజోన్స్ ఫ్యూచర్స్ ప్రస్తుతం 259 పాయింట్లుపెరిగింది. యూరోపియన్ సూచీలు అన్నీ కూడా ఫెడ్‌రిజర్వు నిర్ణయాలకు అనుగుణంగా కదిలాయి. జపాన్‌నిక్కీ రెండుశాతంపెరిగి 50వేల మార్కును చేరింది. నిఫ్టీలో పిఎస్‌యు సూచీ 2.22శాతం పెరిగింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా 5.05, కెనరా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా 3.38శాతం, సెంట్రల్ బ్యాంకు 2.88శాతం, పీఎన్‌బి 2.78 శాతం, యుకోబ్యాంకు 2.65శాతం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2.63శ్శాతం, ఎస్‌బిఐ 2.48శాతం, ఐఒబి 2.15శాతం, పంజాబ్‌సింధ్ బ్యాంకు 1.66శాతం, ఇండియన్ బ్యాంకు 1.63 శాతం బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 0.53శాతం చొప్పున పెరిగాయి. కోటక్ బ్యాంకు 1.74శాతం క్షీణించింది.

# డెట్ సెక్యూరిటీల్లో రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రాధాన్యం
### ఎక్కువ డిస్కౌంట్లు, ఎక్కువ కూపన్‌రేట్ల ఆఫర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 27:**స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ డెట్ సెక్యూరిటీల మార్కెట్‌లో రిటైల్ ఇన్వెస్టర్లను ప్రోత్సహవించాలని నిర్ణయించింది. డెట్‌సెక్యూరిటీల పబ్లిక్ ఇష్యూల్లో వీరికి ప్రాధాన్యత ఇచ్చేందుకుగాను ఒక సంప్రదింపుల పత్రం విడుదలచేసింద.ఇ సెబీ ఇందుకోసం కొన్ని ప్రోత్సాహకాలు కూడా సిఫారసుచేసింది. వీరికి ఎక్కువ కూపన్‌రేటు లేదా ఎక్కువ డిస్కౌంట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఇష్యూధరకంటే మరికొంత ప్రోత్సాహకం ఉంటే వారి భాగస్వామ్యం పెరుగుతుందని అంచనా. సీనియర్ సిటిజన్లు, మహిళలు, సాయుధదళాల సిబ్బంది వంటి కేటగిరీలకు ఎక్కువప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవలి ఇష్యూ అయిన ఎన్సీడీలలో 81.49 బిలియన్ రూపాయలకు తగ్గడాన్ని సెబీ సీరియస్‌గా తీసుకుంది. అదే గత ఏడాది అయితే 191.68 బిలియన్ రూపాయలు పబ్లిక్ ఇష్యూలో వచ్చాయి. ఈ తగ్గుదలను భర్తీ చేసేందుకు రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రాధాన్యం పెంచాలని నిర్ణయించింది. అయితే సెబీ జారీ చేసిన ఈ సంప్రదింపుల పత్రంపై సంబంధిత వర్గాల నుంచి అభిప్రాయాలను కోరింది. వచ్చే నెల 17వ తేదీలోపు తమకు తెలియజేయాలని సూచించింది.

# అదానీ ఎనర్జీ నికరలాభం రూ.557 కోట్లు




**ముంబయి, అక్టోబరు 27:** ఆదాని ఎనర్జీ సొల్యూషన్స్ రెండోత్రైమాసికంలో 21శాతం నికరలాభాలను పెంచుకోగలి గింది. 557 కోట్లు ఆర్జించినట్లు ఎక్చేంజిలకు నివేదిం చ్చింది. ఏడాదిక్రితం ఇదే కాలంలో 314 కోట్లు ఆర్జించిన కంపెనీ ఈ త్రమాసికంలో 557కోట్లు రా బట్టింది. ఇక రాబడులు మొత్తం 6767 కోట్లుగా ఉన్నాయి. మొదటి ఆరునెలల కాలంలోనే 13,793కోట్లు ఆర్జించామని కంపెనీ ప్రకటిం చింది. ఇబిటిడా అయితే 2126 కోట్లుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే 12శాతం పెరిగింది. స్మార్ట్ మీటరింగ్ బిజినెస్‌లో పంపిణీ విభాగం రాబడులు పెరిగాయి. అర్ధసంవత్సర కాలంలో ఎబి టిడా 13శాతం పెరిగి రూ.4144కోట్లుగా ఉంది. మొదటి ఆరునెలల కాలంలోనే 1404 కోట్లుగా ఉంది. రెండో త్రైమాసికంలో 25శాతం పెరిగింది. మార్కెట్ సమయం ముగిసిన తర్వాత కంపెనీ తన ఫలితాలు ప్రకటించింది. కంపెనీ షేర్లు 0.16శాతం పెరిగి బిఎస్‌ఇలో రూ.946 వద్ద ట్రేడ్ అయ్యాయి.




వాణిజ్యం

## ఇండియన్ ఆయిల్ నికరలాభం
# 7817.55 కోట్లు

**ముంబయి, అక్టోబరు 27:** ప్రభుత్వరంగంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రెండోత్రైమాసికంలో 7817.55 కోట్ల నికరలాభం ప్రకటించింది. అదే గత ఏడాది ఇదే కాలంలో 169.58 కోట్ల నికరనష్టం చవిచూసిన సంస్థ ఈ ఏడాది లాభాల్లో దూసుకుపోయింది. అంతర్జాతీయంగా ముడిచమురుదరలు తగ్గడంతో ప్రతి బ్యారెల్‌ముడిచమురుపైనా 19.6 డాలర్లు రాబడి సాధించింది. ఏప్రిల్ సెప్టెంబరుకాలంలో స్థూల రిఫైనింగ్ మార్జిన్ బ్యారెల్‌కు 6.32 డాలర్లుగా ఉంది. అంతకుముందు 4.08 డాలర్లు మాత్రమే ఉండేది. కార్యకలాపాలద్వారా రాబడులు 2.06 లక్షల కోట్లు సాధించింది. వార్షికపద్ధతిలోచూస్తే 3.9శాతం నమోదుచేసింది. మొత్తం వ్యయాలు 1.96 లక్షలకోట్లుగా చూపింది. అంతకుముందు ఏడాది రెండోత్రైమాసికంలో 2.01 లక్షలకోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో కూడా 2.14 లక్షలకోట్లు వ్యయాలుచూపించింది. కంపెనీ ఇప్పటివరకూ 17.609 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడిచమురును శుద్ధిచేసింది. స్థూలంగా చెప్పాలంటే రాబడులు 2.06 లక్షల కోట్లుకాగా నికరలాభం 7817.55 కోట్లు, ప్రతి వాటాకు రాబడి 5.68 రూపాయలుగా ఉంది.

## టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు
# రూ.148.16 కోట్లు లాభం

**ముంబయి, అక్టోబరు 27:** టాటాస్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ రెండోత్రైమాసికంలో నికరలాభం 19.8శాతం పెంచుకోగలిగింది. 148.16 కోట్ల నికరలాభం అర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో 123.69 కోట్లు ఆర్జించిన టాటా ఇన్వెస్ట్‌మెంట్‌కార్పొరేషన్ ఈసారి లాభాలు పెంచుకోగలిగింది. కార్యకలాపాల ద్వారా వచ్చిన రాబడులు 153.98 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 142.48 కోట్లు





రాబడులు నమోదు చేసింది. టాటా గ్రూప్ లో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థగా కొనసాగుతున్న మధ్యస్థాయి హోదాతో నడుస్తోంది. రెండో త్రైమాసికంలో డివిడెండ్ల ద్వారా కేవలం 116.44 కోట్లు ఆర్జించింది. కంపెనీ అంతకు ముందు ఏడాది 102.14 కోట్లు రాబట్టినసంగతి తెలిసిందే. ఇక కంపెనీ వ్యయాలు 11.40 కోట్లు పెరిగాయి. అంతకుముందు ఏడాది 9.43కోట్లు మాత్రమే ఉన్నాయి. సోమవారం కంపెనీ స్టాక్ 837.20 వద్దముగిసింది. ముందురోజు కంటే 0.03శాతం క్షీణించినట్లు కనిపించింది.

# డిహెచ్‌ఎఫ్‌ఎల్ ఎండి బెయిల్ పిటిషన్‌పై సిబిఐకి నోటీసులు



**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** డిహెచ్‌ఎఫ్‌ఎల్ ఎండి కపిల్‌వాద్వాన్ దాఖలుచేసుకున్న బెయిల్‌పిటిషన్‌పై అభ్యంతరాలుంటే వెంటనే వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐని ఆదేశించింది. కంపెనీ వేలాదికోట్ల అవినీతి కుంభకోణానికి పాల్పడిన కేసులో వాద్వాన్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ జెకె మహేశ్వరి, విజయక్ష బిష్ణోయ్‌లతో కూడిన బెంచ్ ఇందుకు సంబంధించి తన వివరణ ఇవ్వాలని సిబిఐకి నోటీసులు జారీ చేసింది. అలాగే ఢిల్లీ హైకోర్టు తన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించడాన్ని కూడా వాద్వాన్ సుప్రీంలో సవాల్‌చేసారు. సిబిఐనుంచి వివరణ అందిన తర్వాత సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయం ప్రకటిస్తామని చెప్పింది. కపిల్‌వాద్వాన్ ఆయన సోదరుడు ధీరజ్ వాద్వాన్‌లు భారీ ఎత్తున ఆర్తిక మోసాలకు పాల్పడ్డారని, 34,900 కోట్లరూపాయలు 17 బ్యాంకులనుంచి తీసుకున్న రుణమొత్తాన్ని దారిమళ్లించారని సిబిఐ ఆరోపించింది. మొత్తం 87 డొల్ల కంపెనీలను సృష్టించి తమ అసోసియేట్లు, ఉద్యోగులపేరిట ఏర్పాటుచేసి నిధులను మళ్లించినట్లు సిబిఐ గుర్తించింది. మనుగడలోలేని బాంద్రా బ్రాంచ్ 001 పేరిట గృహరుణాలు ఇచ్చినట్లుగా చూపించింది. సిబిఐ వాద్వాన్‌ను 2022 జులైలోనే అరెస్టుచేసింది. అదే ఏడాది ఆయనకు దిగువకోర్టు బెయిల్ మంజూరుచేసింది. అయితే సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను 2024 జనవరిలో పక్కనపెట్టింది. కేసులో తీవ్రస్థాయి ఆర్తికనేరాలున్నందున బెయిల్ రద్దుచేసినట్లు వెల్లడించింది. అలాగే ఢిల్లీ హైకోర్టుకూడా ఈ ఏడాది ఆగస్టులో బెయిల్ తిరస్కరించింది. ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నందున వీలుకాదని చెప్పింది. ఈ అవినీతి ఆర్థిక వ్యవస్థకు విఘాతం కలిగించేదిగా ఉందని అందువల్ల కస్టడీలోనే ఉంచాలని కోర్టు ఆదేశించింది. అయితేరుణాలరూపంలో సేకరించిన ఈ నిధులను వివిధ సంస్థలకు మళ్లించారని, ఇవన్నీ కూడా వాద్వాన్ కుటుం బం, వారి అనుబంధ సంస్థల్లోకి వెళ్లాయని, వాటికి రుణాలు మంజూరు చేసినట్లుగా రికార్డుల్లో చూపించారన్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకుల్లోకి 49% విదేశీ పెట్టుబడులు
### ఆర్బీఐ అభిప్రాయం కోరిన ఆర్థికశాఖ




**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ప్రభుత్వరంగ బ్యాంకుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 49శాతంగా ఉండేవిధంగా ఆర్థికశాఖ సూచిస్తోంది. ఇందుకు ఆర్బీఐ అభిప్రాయాన్ని కూడా కోరింది. ప్రస్తుతం విదేశీ పెట్టుబడులను 20శాతానికి మాత్రమే పరిమితంచేసారు. ప్రైవేటు బ్యాంకులు మాత్రం 74శాతం వరకూ విదేశీ యాజమాన్య హక్కులు పొందేవిధంగా ఫ్‌డిఐకి అనుమతులిచ్చినట్లు తెలిపింది. భారత్‌లోప్రస్తుతం 12 ప్రభుత్వరంగ బ్యాంకులున్నాయి.వాటి మొత్తం ఆస్తుల విలువ 1.95 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. దేశ బ్యాంకింగ్ రంగంలో వీటి వాటా 55శాతంగా ఉంది. ప్రభుత్వం కనీసం 51శాతం వాటాలను ఈ బ్యాంకుల్లో సర్కారువాటాగా ఉంచి మిగిలిన మొత్తానికి విదేశీ పెట్టుబడులను ఆమోదించాలని చూస్తోంది. బ్యాంకింగ్ రంగ మనుగడకోసమే ఈ చర్యలు అవసరమని ఆర్థికశాఖ చెపుతోంది. దుబాయి కేంద్రంగా ఉన్న ఎమిరేట్స్‌కు చెందిన ఎన్బీడీ ఆర్బీఎల్ బ్యాంకులో 60శాతం వాటా కొనుగోలుకు ముందుకువచ్చింది. ఈ డీల్ విలువ 300 కోట్ల డాలర్లు. ప్రిఫరెన్షియల్ ఇష్యూగా 51శాతం వాటాకు ముందుకువచ్చింది. అలాగే జపాన్‌కు చెందిన సుమితోమో మిట్సుయి బ్యాంకింగ్‌కార్పొరేషన్ 20శాతం వాటాను ఎస్‌బ్యాంకులో కొనుగోలుచేసింది. సింగపూర్ డిబిఎస్, కెనడా ఫెయిర్‌ఫ్యాక్స్ సంస్థలుకూడా బ్యాంకుల్లో వాటాలు కొంటున్నాయి. అయితే ఇవి కేవలం ప్రైవేటు బ్యాంకులకే పరిమితం అయ్యాయి. ఈ డీల్స్ ప్రభుత్వరంగ బ్యాంకుల్లో దీర్ఘకాలిక డీల్‌గా ఉండాలని సంస్థాగత ఇన్వెస్టర్లనుంచి అయితే మరింతగా మేలుజరుగుతుందని ఆర్థికశాఖ అధికారులు చెపుతున్నారు. ఇపుడు ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కూడా ఎఫ్‌డిఐల పరిమితిని పెంచేందుకు నిర్ణయించడంవల్ల ఆర్థికంగా బ్యాంకులు మరింతగా నిలదొక్కుకోగలవని అంచనా.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# భక్తిశ్రద్ధలతో కార్తీక మాసం మొదటి సోమవారం పూజలు

**వేకువ జాము నుండే ఆలయాల వద్ద రద్దీ -సాయంత్రం ఆలయ గంటస్తంభం వద్ద నేతి దీపాలు వెలిగించి పూజలు**

విశాఖపట్నం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో శివనామ స్మరణతో శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. మహాశివునికి పలు రకాల పళ్ళ రసాలు, మారేడు దళాలు, ఆవుపాలతో అభిషేకాలు చేశారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కూడా లెక్కచేయకుండా భక్తులు శివాలయాలకు చేరుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ వర్గాలు 10వ పేజీలో

# తుఫాను కారణంగా రోడ్లు జలమయం

**పలుచోట్ల విరిగి పడుతున్న చెట్లు -అవసరమైతే గాని బయటికి రావొద్దు అంటున్న ప్రభుత్వాధికారులు**



10లో

# అక్రమ భవన నిర్మాణదారులకు శుభవార్త

**భవనాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిన ప్రభుత్వం -క్రమబద్ధీకరణతో 'గ్రేటర్'కు రూ.100 కోట్లకు పైగా ఆదాయం!**

(విశాఖపట్నం-ప్రభాతవార్త)

అక్రమ భవన నిర్మాణాల క్రమబద్ధీకరణ (బీపీఎస్)కు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీకి ముందుగా నిర్మించిన అక్రమ నిర్మాణ భవనాలకు మాత్రం వర్తిస్తోందని ప్రభుత్వం సోమవారం జారీచేసిన జీవోలో పేర్కొంది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారం(2014 నుంచి 2019 మధ్య)లో వుండేటప్పుడు అక్రమ భవన నిర్మాణాల క్రమబద్ధీకరణ బీపీఎస్‌ను తెరపైకి తెచ్చింది. ఆ తరువాత అధికారంలోకి 10వ పేజీలో

## తీర, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో

# అప్రమత్తత అవసరం

**తుపాను పునరావాస కేంద్రాలలో మౌళిక సదుపాయలు కల్పించాలి -మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి : తుపాను జిల్లా ప్రత్యేక అధికారి వి.వినయ్‌చంద్**



అనకాపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త

మొంథా తుఫాను కారణంగా ప్రభావితమయ్యే తీర, నదీపరివాహక మరియు ఇతర ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్ ఆదేశించారు. మొంథా తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యలు, ఏర్పాట్లపై సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జిల్లాకలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా ఎస్.పి.తుహిన్ సిన్హాలతో కలిసి జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి వి.వినయ్‌చంద్ శాఖల వారీగా చేసిన ముందస్తు ఏర్పాట్లను అడిగి తెలుసుకొని, అదనంగా చేపట్టవలసిన పనులగూర్చి ఆదేశాలు జారీచేసారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాను 28వ తేది మద్యాహ్నం నాటికి తీరందాటే అవకాశం ఉందని, తుఫానుకు ప్రభావితమయ్యే తీరప్రాంత, నదీపరివాహక గ్రామాలు, ప్రాంతాలను గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి వారి కార్యస్థానంలోనే ఉండాలని, తుఫాను ముందస్తు రక్షణ చర్యలలో అశ్రద్ధ వహంచే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ అత్యవసరవిధులలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని కూడా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం గుర్తించిన గ్రామాలు కాకుండా ఏవైనా గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలనన్నింటిని మ్యాపింగు చేసుకొని అక్కడ సచివాలయ సిబ్బందిని నియమించాలన్నారు. గుర్తించిన గ్రామాలలోని ప్రజలను తుఫాను షెల్టర్లకు తరలించాలని, అదనంగా పాఠశాలలు, కాలేజీ భవనాలను గుర్తించి సిద్దంగా ఉంచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శిథిలమైన, పాడుబడిన, వర్షాలకు నానిపోయి కూలిపోయేందుకు అవకాశంగల గృహాలలో 10వ పేజీలో

## వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# 'తిప్పల దేవన్ రెడ్డి' ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ





10లో

# సిటీ ఆపరేషన్స్ సెంటర్‌ను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



10లో

## విశాఖ పోర్ట్ అథారిటీలో..

# ఘనంగా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు ప్రారంభం



# మొంథా తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జీరో క్యాజువాలిటీ ఉండేలా వ్యూహాత్మకంగా వ్యవహరించాలి -శిథిల భవనాలు, గోడల విషయంలో ముందస్తు చర్యలు చేపట్టాలి -హోర్డింగులు, విరగడానికి అవకాశం ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలి : జిల్లా అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్**



10లో

# విద్యుత్ పునరుద్ధరణకు ఏపీఈపీడీసీఎల్ సిద్ధం

**ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి**



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మొంథా తుపాను ప్రభావంతో విద్యుత్ సరఫరా వ్యవస్థలో ఏర్పడే అంతరాయాలను అత్యంత వేగంగా పునరుద్ధరించేందుకు ఏపీఈపీడీసీఎల్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖలకు సూచనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తిన వెంటనే గంటల వ్యవధిలోనే పునరుద్ధరణ చేపట్టాలని, దీనికి అవసరమైన సిబ్బంది, 10వ పేజీలో

## రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ఆధ్వర్యంలో...

# రూ.40 లక్షల విలువైన వైద్య పరికరాలు కేజీహెచ్‌కు అందజేత

**వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా 2 వెంటిలేటర్స్, 10 సిరంజి పంప్స్, 40 వీల్ చైర్స్, 100 కాట్స్, 5 రెస్పెటరీ హ్యూమిడిఫైర్స్ అందజేత**




10లో

# 'బ్రాండిక్స్'ను ఆదుకునేందుకు మంత్రి లోకేష్ హామీ

**పలు అంశాలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లిన బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి**



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ట్రంప్ అదనపు టారిఫ్‌ల కారణంగా తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్న బ్రాండిక్స్ ఇండియా సంస్థను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, పరిస్థితిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చించి ఉపశమన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. బ్రాండిక్స్ ఇండియా డైరెక్టర్, భారతీయ భాగస్వామి పి. సి. దొరస్వామి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా 10వ పేజీలో

## నదీ ప్రవాహక గ్రామాలను సందర్శించిన

# ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్



10లో

# బల్క్ డ్రగ్స్ పార్కును అడ్డుకుంటాను..

**ధైర్యంగా ఉండండి.. కేంద్ర పెద్దలు దృష్టికి తీసుకువెళ్తా.. మత్స్యకారులు పోరాటానికి మద్దతు: బీసీవై పార్టీ అధినేత బోడె "రామచంద్ర యాదవ్**



# మొంథా తుఫాను ముప్పు.. పౌరులు అప్రమత్తంగా ఉండాలి..

**ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**



10లో

# జీవీఎంసీలో అవినీతి ఊడలు 10లో

# మొంథా తుఫాన్ కారణంగా 43 రైళ్లు రద్దు.. 10లో

# మెనోపాజ్ ముగింపు కాదు శక్తివంతమైన కొత్త ఆరంభం

**గీతం ఆసుపత్రి ఆధ్వర్యంలో స్త్రీలకు అవగాహన** 10లో

## మెనోపాజ్ ముగింపు కాదు

విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

స్త్రీలలో సహజంగా 45 సంవత్సరాల అనంతరం శరీరంలో వచ్చే మార్పులు ముఖ్యంగా మెనోపాజ్‌లో ఎదురయ్యే సమస్యలపై అక్టోబర్ నెల చివరి వరకు పలు అవగాహనా కార్యక్రమాలు, ప్రత్యేకవైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గీతం ఆసుపత్రి గైనకాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.గీతా కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మెనోపాజ్ గురించి వివరిస్తూ దేశంలో చాలా మంది మహిళలు సుమారు 46 ఏళ్ల వయసులో మెనోపాజ్ దశను చేరుకుంటారని ముఖ్యంగా భారతదేశంలో మెనోపాజ్ అనంతరం జీవించే మహిళల సంఖ్య వేగంగా పెరుగుతోందని 2026 నాటికి ఇది సుమారు 10.3 కోట్లు ఉంటుందని అంచనా కాగా వీరిలో సుమారు 33.1% మహిళలకు ఆస్టియోపోరోసిస్ (ఎముకల బలహీనత) సమస్య ఉంటుందని వెల్లడించారు. ఈ నెల చివరి వరకు గీతంలోని తమ విభాగంలో స్త్రీలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని, అందులో భాగంగా లిపిడ్ ప్రొఫైల్, హెచ్‌బిఏ1సి, రీనల్ ఫంక్షన్ టెస్టులు (ఆర్ఎఫ్‌టీ), బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## నదీ ప్రవాహక గ్రామాలను సందర్శించిన..

విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజక వర్గంలో మొంథా తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గంలో సముద్రతీర ప్రాంతాలను, నదీ ప్రవాహక గ్రామాల ను నియోజకవర్గ అధికార బృందంతో కలిసి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సందర్శించారు. నియోజక వర్గంలో సోమవారం ఉదయం నుంచి రాంబిల్లి, మునగపాక. అచ్యుతాపురం. మండలాల్లో సముద్ర తీర ప్రాంతాలను సందర్శించి, అక్కడ మత్స్యకారులకు జాగ్రత్తలు సూచించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు సముద్రంలో వేటకు వెళ్లవద్దని సూచించారు. శారదానది పరీవాహక ప్రాంతాలలో గల గ్రామాల ను సందర్శించి నదీ వర్షాలకు ఎగువ నుంచి నీరు ప్రవాహ పరిస్థితులను అధికార బృందంతో కలిసి సమీక్షించి, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ శారదానదికి దగ్గరలో ఉన్న పొలాల గట్టు కొట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా రిజర్వాయర్లను కూడా పరిశీలిస్తున్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తీర, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో..

9వ పేజీ తరువాయి ..

నివశిస్తున్న వారిని కూడా ముందుగానే సురక్షిత భవనాలలోనికి తరలించాలని, ప్రజలను తరలించుటకు అవసరమైన చోట్ల పోలీసు వారి సహకారం తీసుకోవాలన్నారు. నిత్యావసర సరుకులు ముందుగానే ఆయా గ్రామాలకు తరలించాలని, సురక్షిత ప్రాంతాలలో నిల్వచేసుకోవాలన్నారు. ప్రతి పునరావాస కేంద్రానికి ఇంచార్జి అధికారిని నియమించాలని, ప్రతి కేంద్రంలోను ఆహారం, మంచినీరు, కరెంటు, చిన్నపిల్లలకు పాలు, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, మెడికల్ టీం సిద్ధంగా ఉండాలని, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రోడ్లపై చెట్లు పడిపోతే వెంటనే తొలగించి, రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలని రోడ్లుభవనాలు,పంచాయతీరాజ్, పోలీసు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అదనపు కరెంటు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడైనా కరెంటు స్థంబాలు విరిగిపోతే వెంటనే మార్చాలని, విద్యుత్ పునరుద్ధరణ చేయాలని తెలిపారు. సమాచారం అంతరాయం కలుగకుండా సెల్ టవర్ల వద్ద జనరేటర్లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన డీజిల్ నిల్వచేసుకోవాలన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం ప్రస్తుతం పాయకరావుపేటలో సిద్ధంగా ఉందని, మరొక ఎన్.డి.ఆర్.ఎఫ్. బృంధం జిల్లా కేంద్రంలో సిద్ధంగా ఉందని అవసరాన్నిబట్టి మోహరించడం జరుగుతుందని తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ఆధ్వర్యంలో...

విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ఆధ్వర్యంలో రూ. 40 లక్షల విలువైన వైద్య పరికరాలను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా కేజీహెచ్ కు అందజేశారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రోటరీ క్లబ్లో ఎంతోమంది ప్రముఖులు అనేక రకమైన సేవా కార్యక్రమంలో విరివిగా చేస్తున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలో విద్యకు, వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ సందర్భంగా ప్రముఖులకు నియోజకవర్గంలో పలు పాఠశాలలకు, కళాశాలలకు రోటరీ క్లబ్ వారు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. 2 వెంటిలేటర్స్, 10 సిరంజి పంప్స్, 40 వీల్ చైర్స్, 100 కాట్స్, 5 రెస్పెటరీ హ్యూమిడైఫైర్స్ అందజేశారు. కార్యక్రమంలో సూపరిండెంట్ వాణి, రోటరీ క్లబ్ పెద్దలు శోభన్ ప్రకాష్, ప్రిన్సిపాల్ సంధ్యాదేవి, పెద్దలు రాంప్రసాద్, నహదా, కృష్ణ కుమార్ తో పాటు జనసేన పార్టీ వార్డ్ అధ్యక్షురాలు యజ్ఞశ్రీ, కూటమి నేతలు జోగి రాజు, మహి, డిప్యూటీ సూపర్డెంట్ వాసవి లత, సీఎంఆర్వో శ్రీహరి, ఏవో పలువిభాగాల అధిపతిలు, డాక్టర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ పునరుద్ధరణకు ఏపీఈపీడీసీఎల్ సిద్ధం

9వ పేజీ తరువాయి ..

వనరులు, సామాగ్రి సర్వసన్నద్ధంగా ఉన్నాయని తెలిపారు. సంస్థ పరిధిలోని 11 జిల్లాల అధికారులను ముందుగానే అప్రమత్తం చేశామని, ముఖ్యంగా తుపాను ప్రభావిత ప్రాంతాలైన కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, విశాఖపట్నం, అనకాపల్లి, ఏ.ఎస్.ఆర్. పాడేరు జిల్లాల్లో ప్రతి మండలానికి పునరుద్ధరణ చర్యల కోసం విస్తృత ఏర్పాట్లు చేశామని తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ చర్యల కోసం సుమారు 15,000 విద్యుత్ స్తంభాలు, 950 ట్రాన్స్ఫార్మర్లు, 115 క్రేన్లు, 80 జేసీబీలు, 144 వైర్‌లెస్ హ్యాండ్‌సెట్లు, 285 పవర్‌సాలు, 254 పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు మరియు మొబైల్ డీటీఆర్ రిపేర్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. తుపాను ప్రభావంతో ఏర్పడే విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 లేదాకంట్రోల్ రూమ్ నంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## తుఫాను కారణంగా రోడ్లు జలమయం

విశాఖపట్నం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం ఉదయం నుండి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ తుఫాను వల్ల పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాన్వెంట్ జంక్షన్, పూర్ణ మార్కెట్, రైల్వే న్యూ కాలనీ, కంచరపాలెం, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డు, ఎన్ఏడి కొత్త రోడ్డు, గాజువాకతోపాటు మరి కొన్ని ప్రాంతాలు నీటితో మునిగిపోయింది. మరోవైపు ఉదయం నుండి పడుతున్న వర్షాలకు పలుచోట్ల చెట్లు కొమ్మలు విరిగి పడుతున్నాయి.కొండవాలు ప్రాంతాల్లో నివాసముంటున్న వాళ్లకు అవసరమైతే మరో ప్రాంతానికి తరలించేందుకు సిద్ధం చేస్తున్నారు. అవసరమైతే గాని బయటకు రావద్దని ప్రభుత్వాధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ మూడు రోజులు పాటు పాఠశాలలు కూడా సెలవులు ప్రకటించారు. ప్రభుత్వం ముందు నుండి ఈ తుఫాన్ కోసం మూడు రోజులు పాటు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అటు అధికారులతో ప్రభుత్వ ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు. జరగకుండా చర్యలు తీసుకోవాలని. ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

గాజువాక, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గాజువాకలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలోవైఎస్ఆర్టీయుసి రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి, వైఎస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కే కే రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పేద,మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ అరాచక పాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్య, వైద్య రంగాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటపరం చేస్తున్న కూటమి ప్రభుత్వం మొండి వైఖరికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణకు వైఎస్ జగన్మోహనరెడ్డి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. పేదలను,కార్మికుల ను అణచివేత కార్యక్రమం చేస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజలు విసుగుపోయారన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే లు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారన్నారు. విద్యుత్ రంగం లో స్మార్ట్ మీటర్లు పేరుతో 41 లక్షల కనెక్షణలు పెట్టేందుకు చూస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజలు తిరగబడతారు గౌతమ్ రెడ్డి అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అంగన్ వాడిలు, ప్రజలు ధర్నాలు చేస్తూ రోడ్డెక్కారని వివరించారు. కోటిసంతకాలు కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తున్నారు గౌతమ్ రెడ్డి అన్నారు.

## దొంగ నోట్ల తయారీ కేసులో మరో ముగ్గురు అరెస్టు

### - వివరాలు వెల్లడించిన ద్వారకా ఏసిపి అన్నెపు నరసింహమూర్తి



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

దొంగ నోట్ల తయారీ కేసులో మరో ముగ్గురుని ఎంఏపీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చారు. దీనికి సంబంధించిన వివరాలను ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి తెలియజేశారు. ఈనెల 22న ఎంవిపి కాలనీ, సెక్టార్ 11లో ఫ్లాట్ నెంబర్. 117, డోర్ నెంబర్. 2-51-14, వద్ద దొంగ నోట్లను తయారు చేస్తున్నట్లు అంజన సమాచారంతో ఎంవీపీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కేఎన్ఎస్వి ప్రసాద్, ఎస్సై షేక్ ఖాదర్ భాషా వారి సిబ్బంది, టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు వారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్సై హరీష్ సిబ్బందితో సదరు ప్రదేశంలో దాడి చేసి దొంగ నోట్లు తయారు చేస్తున్న శ్రీరామ్ అలియాస్ గుప్త అనే వ్యక్తినీ అరెస్ట్ చేసి దొంగ నోట్ల తయారీ సామాగ్రిని స్వాధీనం చేసుకునీ నిందితుడిని రిమాండ్‌కు తరలించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పాల వరప్రసాద్, కొత్త ఆనంద్, కొప్పల గంగాధర్‌లను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## విశాఖ పోర్ట్ అథారిటీలో..

విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను విశాఖ పోర్ట్ అథారిటీలో సోమవారం ఘనంగా ప్రారంభించారు. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 2 వరకూ జరిగే వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పోర్ట్ పరిపాలనా భవనంలోని సాంబమూర్తి ఆటోరియంలో నిర్వహించారు. విశాఖపట్నం పోర్ట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ అరుణ్ ప్రసాద్.టి, పోర్ట్ విభాగాధిపతులతో కలిసి అధికారులు, సిబ్బందితో "విజిలెన్స్ ప్రమాణం"చేయించారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, ఇతర విభాగాధిపతులు ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. అవినీతి నిరోధకత పై అవగాహన కల్పిస్తూ%ొ%ఏ సంస్థ పురోగతికి అయినా నైతిక విలువలు పునాది అని తెలిపారు. విజిలెన్స్ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కర్తవ్యనిష్ఠతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పోర్ట్ లో వారోత్సవాలకు అధికారులు శ్రీకారం చుట్టారు. వారోత్సవాలలో భాగంగా ఉద్యోగుల కోసం వివిధ పోటీలతో పాటు నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యువతలో నైతికత పట్ల అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం. సామాన్యులకు విజిలెన్స్‌పై అవగాహన కల్పించేందుకు..సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలు తెలిపేలా ప్రజా అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు.

## మొంథా తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్టణం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మొంథా తుపాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపాటి దుర్ఘటన కూడా జరగడానికి వీలులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సైక్లోన్ జిల్లా ప్రత్యేకాధికారి, స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ ఆదేశించారు. జీరో క్యాజువాలిటీ ఉండేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని, శిథిల భవనాలు, గోడలను ముందుగానే గుర్తించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. విరిగి పడడానికి అవకాశం ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు. గాలుల తీవ్రతకు హోర్డింగులు కూలిపోయే ప్రమాదం ఉందని, ముందుగానే వాటిని కూడా తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, తుపానుకు ముందు ప్రజలను అప్రమత్తం చేయాలని, తర్వాత యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు. మొంథా తుపాను నేపథ్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గాలుల తీవ్రతకు చెట్లు, కొమ్మలు పడిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ కటింగ్ యంత్రాలను, జేసీబీలను, లారీలను, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అజయ్ జైన్ సూచించారు.

### 29న టిఫన్, భోజనం ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలి

గంటకు 150 నుంచి 200 కి.మీ. వేగంతో తుపాను 28వ తేదీన తీరం దాటే అవకాశం ఉందని, ఈ ప్రభావంతో చాలా నష్టం వాటిల్ల వచ్చని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చని అజయ్ జైన్ పేర్కొన్నారు. కావున 29వ తేదీ ఉదయం, మధ్యాహ్నం నష్టం వాటిల్లిన ప్రాంత ప్రజలకు, తుపాను ప్రభావిత ప్రాంత పౌరులకు అల్పాహారం, భోజనం ప్యాకెట్లను అందించేందుకు యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని సచివాలయాల పరిధిలో ఆహార తయారీకి సంబంధించి ఏర్పాట్లు చేయాలని, ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని అజయ్ జైన్ అధికారులను ఆదేశించారు.

### జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది :జిల్లా కలెక్టర్

సమావేశంలో భాగంగా మొంథా తుపానును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉన్నామన్నారు. తీర ప్రాంత ప్రజలను, అధికారులను అప్రమత్తం చేశామని, మండల, నియోజకవర్గ స్థాయి అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారని చెప్పారు. జిల్లా కేంద్రంతో పాటు, ఆయా మండల కేంద్రాల్లో తుపాను కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామన్నారు. సముద్ర తీరంలో ఆరు మెకనైజడ్ బోట్లను, నేవీ, కోస్ట్ గార్డ్ పరిధిలో హెలిక్యాప్టర్లను సిద్ధంగా ఉంచామని కలెక్టర్ చెప్పారు.

### జీవీఎంసీ పరిధిలో ముమ్మర ఏర్పాట్లు

జిల్లా యంత్రాంగంతో కలిసి అదనంగా 38 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. 20 క్యూ.ఆర్.టి. (క్విక్ రెస్పాన్స్ టీమ్స్) బృందాలను నియమించామని, ఒక్కో జోన్ పరిధిలో రెండేసి బృందాలు ఉంటాయని చెప్పారు. ప్రతి బృందం జేసీబీ, ట్రిప్పర్, ట్రాక్టర్, ట్రీ కట్టర్, బెయిలింగ్ మెషిన్ కలిగి ఉంటాయని వివరించారు. ఈ విధంగా 29 జేసీబీలు, 82 స్ప్రెయిర్స్, 64 ఫాగింగ్ మెషీన్లు, 26 పవర్ రంపాలు, 2 శక్తిమాన్లు, 15 జనరేటర్లు, 108 కమ్యూనికేషన్ పరికరాలను, అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచుకున్నామని జీవీఎంసీ కమిషనర్ పేర్కొన్నారు.

## 'బ్రాండిక్స్'ను ఆదుకునేందుకు మంత్రి లోకేష్ హామీ

9వ పేజీ తరువాయి ..

కలిసి వినతిపత్రం సమర్పించడంతో పాటు ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను కూలంకషంగా వివరించారు. దేశవ్యాప్తంగా దుస్తుల తయారీ రంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ముఖ్యంగా రాష్ట్రానికి తలమానికంగా ఉన్న అతి పెద్ద వస్త్ర తయారీ పరిశ్రమ బ్రాండిక్స్ ఇండియా సంస్థను ఈ టారిఫ్‌లు తీవ్రంగా దెబ్బతీశాయని తెలిపారు. ఎస్, ఇ.జెడ్ పరిధిలోని బ్రాండిక్స్ 80 శాతం అమెరికా ఎగుమతులపైనే ఆధారపడి వున్నదని, వర్క్ ఆర్డర్లు లేకపోవడం మూలంగా ఇప్పటికే కొన్ని సందర్భాల్లో ఉద్యోగులకు సెలవులు ప్రకటిస్తున్న విషయంపై విచారం వ్యక్తం చేస్తూ వారి ఉద్యోగ భద్రతకు ఎటువంటి డోకా ఉండదని భరోసా ఇచ్చారు. "బ్రాండిక్స్ ఇండియా సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తలమానికమైన పరిశ్రమ మాత్రమే కాకుండా సామాజిక పరంగా కూడా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నదని" అన్నారు. ఇప్పటికే లక్ష మంది వరకూ ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రస్తుతం 20 వేల మందికి పైగా గ్రామీణ యువత, ముఖ్యంగా మహిళలకు ఉద్యోగాల కల్పనలో, గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో విశేష ఫలితాలు సాధిస్తున్నదని పేర్కొన్నారు., సంస్థను మరియు ఉద్యోగులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎస్ఈజెడ్ యూనిట్లకు ఆర్ ఎస్ సీ టీ ఎల్ ప్రయోజనాలను 5% రేటుతో మళ్లీ అమలు చేయాలని సూచించారు. ఎస్ఈజెడ్ యూనిట్లు దేశీయ మార్కెట్ తయారీదారులకు సబ్‌కాంట్రాక్టింగ్ చేయడానికి అనుమతించాలని, తద్వారా భారత మార్కెట్‌లో ఎస్ఈజెడ్‌ల సమగ్ర అనుసంధానం సులభతరం అవుతుందని వివరించారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ సంస్థలో ఉపాధి అవకాశాలకు ఎటువంటి నష్టం కలుగకుండా అత్యవసరంగా తీసుకోవాల్సిన ఈ చర్యల విషయమై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చిస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

## మొంథా తుఫాన్ కారణంగా 43 రైళ్లు రద్దు..

విశాఖపట్నం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మొంథా తుపాను వణికిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో తుఫాను ప్రభావం మొదలవ్వగా.. పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. మొంథా తుఫాను ఎఫెక్ట్‌తో రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మొంథా తుపాను ప్రభావం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో పట్టుకుని పలు రైళ్లను ఈస్ట్ కోస్ట్ రైల్వే రద్దు చేసింది. విశాఖపట్నం మీదుగా నడిచే 43 రైలు సర్వీసులను ఈస్ట్ కోస్ట్ రైల్వే రద్దు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. మొంథా తుఫాను ఎఫెక్ట్‌తో ఈనెల 27,28,29.తేదీల్లో విశాఖపట్నం మీదుగా నడిచే 43 రైళ్లను రద్దు చేస్తున్నట్లు ఈస్ట్ కోస్ట్ రైల్వే ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ 43 రైళ్లల్లో సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు ఉన్నాయి. రద్దైన ప్రధాన రైళ్లల్లో విశాఖపట్నం –హైదరాబాద్ గోదావరి ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం కిరండోల్ ఎక్స్‌ప్రెస్, కిరండోల్ –విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, రాజమండ్రి – విశాఖపట్నం, విశాఖపట్నం – తిరుపతి, తిరుపతి – విశాఖపట్నం, విశాఖపట్నం – గుంటూరు డబుల్ డెక్కర్, గుంటూరు – విశాఖ డబుల్ డెక్కర్, విశాఖపట్నం తిరుపతి డబుల్ డెక్కర్, విశాఖపట్నం– మహబూబ్ నగర్ సూపర్ ఫాస్ట్ ఇలా పలు రైళ్లు రద్దయినట్లు ప్రకటించారు.

## సిటీ ఆపరేషన్స్ సెంటర్‌ను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్


విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో వున్న సిటీ ఆపరేషన్స్ సెంటర్ ను కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం రాత్రి పరిశీలించారు.

ఈ పరిశీలనలో తుఫాను కు సంబంధించిన రిపోర్టులను జోన్ వారీగా నిశితంగా పరిశీలించి, ఏ ప్రాంతాల్లో వర్షాలు ఎక్కువగా నమోదయ్యాయి, నీరు ఎక్కువగా ఏ ఏ ప్రాంతాల్లో నిలిచి ఉన్నాయి, చెట్లు ఎన్ని విరిగి ఉన్నాయి, ఎన్ని పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయబడినవి అనే తదితర అంశాలతో కూడిన రిపోర్టులను పరిశీలించారు. రెండు రోజులు ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సహాయక చర్యల కొరకు ప్రజల నుండి ఎక్కువగా ఫిర్యాదులు స్వీకరించేందుకు సిటీ ఆపరేషన్స్ సెంటర్ సిబ్బంది, కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిటీ ఆపరేషన్స్ సెంటర్ నిర్వాహకులకు కమిషనర్ ఆదేశించారు. తుఫాను విపత్తుకు అధికారులు , జోనల్ కమిషనర్లు సిద్ధంగా ఉండాలని , విధులలో ఉన్న వారందరూ తప్పనిసరిగా జాగ్రత్త చర్యల దిశగా రైన్ కోట్లను ఉపయోగించుకోవాలన్నారు.

## జీవీఎంసీలో అవినీతి ఊడలు

**రెవెన్యూ శాఖలో అవినీతి ఉద్యోగుల పై ఏసీబీ పంజా -లంచం తీసుకొంటూ ఎసిబి కి జీవీఎంసీ జోన్- 1 ఆర్ఐ, సచివాల సెక్రెటరీ -ఇంటి పన్ను అసెస్ మెంట్ పేర్లు మార్చడానికి రూ.60 వేలు డిమాండ్ -రూ.50 వేలకి ఒప్పందం.. లంచం ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు -రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఆర్ఐ,సెక్రెటరీలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఎసిబి అధికారులు -కేసు నమోదు.. ఎ.సి.బి. ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా.. పాలకులు ఎంత మంది మారినా..జీవీఎంసీలోని దాదాపు అన్నీ శాఖల్లో అవినీతి కి మాత్రం అడ్డుకట్ట పడడంలేదు. ఏ పని జరగాలన్నా ఆయా ఉద్యోగుల స్థాయిని, సంబంధిత పనినిబట్టి లంచం డిమాండ్ చేయడం ఆనవాయితీగా మారింది. అవినీతి నిరోధక శాఖ దాడుల్లో పట్టుబడుతున్నా, కేసులు నమోదు అవుతున్నా.. లంచాలు తీసుకోవడానికి మాత్రం వెరవడంలేదు. ప్రతి పనికీ ఓ రేటు నిర్ణయించి, డబ్బులు దండుకుంటున్నారు. ముఖ్యంగా జీవీఎంసీ రెవెన్యూ,టౌన్ ప్లానింగ్ శాఖల్లో అవినీతి ఊడలు బలంగా నాటుకు పోయాయి..తాజాగా జీవీఎంసీ జోన్-1లోని ఆర్ఐ,సచివాలయం సెక్రెటరీల అవినీతి బాగోతం బట్టబయలు అయ్యింది.. మునిసిపల్ రికార్డులలో వున్న ఇంటి పన్ను అసెస్ మెంట్ ను మార్చడానికి లంచం తీసుకుంటుండగా ఏసీబీ కి పట్టుబడ్డారు.. వివరాల్లోకి వెళ్తే విశాఖపట్నం జిల్లా తగరపువలస గ్రామానికి చెందిన పిన్నింటి దుర్గారావు, అతని తాత పేరుమీద మునిసిపల్ రికార్డులలో వున్న ఇంటి పన్ను అసెస్ మెంట్ ను మార్చి, దాని స్థానంలో అతని భార్య, మరదలు పేరును చేర్చవలసినదిగా కోరుచూ, అన్ని ఆధారాలతో, భీమిలి మునిసిపల్ కార్పోరేషన్, జోన్-1 కార్యాలయానికి దరఖాస్తు చేసుకన్నాడు..ఈ మేరకు ఆ దరఖాస్తును ప్రాసెస్ చేసి వారి పేర్లమీద ఇంటి పన్ను అసెస్ మెంట్ ను మార్చడానికి అదే కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న బొగ్గు రోడ్డు - 2 వార్డు సచివాలయంలో టాక్స్ కలెక్టర్ ముగడ రాజు , వార్డు అడ్మిన్ సెక్రటరి గా పనిచేస్తున్న ఎర్నింటి స్వామి నాయుడు లు అతని వద్ద నుండి రూ.60 వేలు లంచంగా డిమాండ్ చేశారు.దీంతో దుర్గారావు అంత ఇచ్చుకోలేనని చెప్పడంతో రూ. 50 వేలు అయినా ఇవ్వమన్నారు. అయితే దుర్గారావుకు లంచం ఇవ్వడం ఇష్టం లేక ప్రస్తుతం తన వద్ద అన్ని డబ్బులు లేవని వారితో చెప్పాడు..దీంతో వారు మొదట రూ.30 వేలు ఇవ్వనని మిగిలిన రూ. 20 వేలు పని అయిపోయిన తరువాత ఇవ్వమని చెప్పారు. ఈ మేరకు బాధితుడు దుర్గారావుకు ఆ డబ్బులు కూడా ఇవ్వడం ఇష్టంలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.. బాధితుని ఫిర్యాదు మేరకు ఇద్దరు ఉద్యోగులపై కేసు నమోదు చేశారు..అనంతరం వలపన్ని అవినీతి ఉద్యోగులను లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అరెస్టు చేశారు.నిందితుల్ని మంగళవారం విశాఖపట్నం లోని ఎ.సి.బి. ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచ నున్నారు.ప్రభుత్వ కార్యాలయాలలో జరుగుచున్న అవినీతిని గురించి ఎవరైనా సంభందిత జిల్లా ఎ.సి.బి అధికారులకు కాని లేదా ఎ.సి.బి టోల్ ఫ్రీ నెంబరు 1064 లేదా ఎ.సి.బి మొబైల్ నెం. 94404 40057 కు కాని లేదా ఎ.సి.బి ఈ-మెయిల్ ఐ.డి. నెం. complaints-acb@ap.gov.in కు కానీ తెలియపరచవచ్చునీ ఏసీబీ అధికారులు తెలిపారు..

## బల్క్ డ్రగ్స్ పార్కును అడ్డుకుంటాను..



"(నక్కపల్లి, ప్రభాతవార్త)

బల్క్ డ్రగ్స్ పార్కు విషయమై మండలంలోని రాజయ్యపేట గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చేస్తున్న శాంతియుత పోరాటం న్యాయమైనదని, మీ పోరాటానికి పూర్తిస్థాయిలో బీసీవై పార్టీ అండగా నిలబడుతుందని, పూర్తిస్థాయిలో మద్దతును ఇస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. బల్క్ పార్క్ వ్యతిరేకంగా మత్స్యకారులు 44 రోజులుగా చేస్తున్న శాంతియుత పోరాటానికి మద్దతుగా సోమవారం ఉదయం రాజయ్యపేట గ్రామానికి వచ్చారు. ఆయనకు మత్స్యకారులు, మహిళలు, యాదవ సంఘాల నాయకులు స్వాగతం పలికారు. బల్క్ డ్రగ్స్ పార్కు విషయమై జరుగుతున్న పరిస్థితులు మత్స్యకార నాయకులు, యువకులు, మహిళలు వివరించారు. 44 రోజులుగా మత్స్య కారులు చేస్తున్న ఈ వ్యతిరేక పోరాటం పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయ మని, చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దారుణమైన చర్యని యాదవ్ అన్నారు. మత్స్యకారులు వృత్తిని దైవంగా భావిస్తారని, ఈ వృత్తి తప్ప వేరే వృత్తికి వెళ్ళరని, అటువంటి వారికి అన్యాయం చేయడం రాష్ట్ర పాలకులకు మంచిది కాదని, తీరసంపదలో వాటాలకు కక్కుర్తి పడి వీరి జీవితాలతో ఆడుకోవడం ఎంతవరకు న్యాయమని యాదవ్ ప్రశ్నించారు. రాజయ్యపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల మత్స్యకారులకు న్యాయం జరిగేంత వరకు బీసీవై పార్టీ పోరాడుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి సమాధానం చెప్పాల్సిన రోజు దగ్గర్లోనే ఉందని, అందుకోసం ఎటువంటి పోరాటానికైనా సిద్ధమేనని మత్స్యకారులకు ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఉన్నారు. మత్స్యకార నాయకులు, యువకులు ఈ ప్రాంతంలో మత్స్యకారులకు జరుగుతున్న పలు పరిస్థితులు వినతపత్రం రూపంలో బోడె రామచంద్ర యాదవ్‌కు అందజేశారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక మాసం మొదటి సోమవారం పూజలు

9వ పేజీ తరువాయి ..

తగిన ఏర్పాట్లు చేశారు. అభిషేకాలు చేసుకునే వారికి ప్రత్యేక లైను, దర్శనం చేసుకొని వెళ్ళిపోయే వరకు ఒక లైన్లో ఏర్పాటు చేసి అందరికీ స్వామివారి దర్శనాలు కలిగే విధంగా చర్యలు తీసుకున్నారు.మొదటి సోమవారం వర్షం కారణంగా సాయంత్రం వరకు ఉపవాసం ఉండి గంటస్తంభం వద్ద దీపాలు వెలిగించి పూజలు నిర్వహించిన అనంతరం భోజనం చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## అక్రమ భవన నిర్మాణదారులకు శుభవార్త

9వ పేజీ తరువాయి ..

వచ్చి,న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నిర్మాణాల క్రమబద్ధీకరణకు ఎటువంటి అవకాశం కల్పించలేదు. మరోమారు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. అయితే.. జీవీఎంసీ పరంగా ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీకి ముందుగా నిర్మించిన భవనాలను ఇప్పటికే గుర్తించింది. దాదాపు 20 వేల కట్టడాలు వుంటాయని నివేదిక సైతం ప్రభుత్వానికి సమర్పించినట్టు తెలుస్తోంది. ఆ తరువాత నిర్మించిన భవనాలను తక్షణం కూల్చివేయాలంటూ కూడా సోమవారం జారీచేసిన జీవోలో స్పష్టంచేసింది.

### 'గ్రేటర్'కు రూ.100 కోట్లకు పైగా ఆదాయం లభించే అవకాశం..

బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్(బీపీఎస్)తో 'గ్రేటర్'కు రూ.100 కోట్లకు పైగా మేర ఆదాయం వచ్చే అవకాశమున్నట్టు అదికారులు అంచనా వేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో కూడా జీవీఎంసీకి భారీ ఆదాయం లభించింది. అదే విధంగా ఈ సారి కూడా భారీగానే ఆదాయం వస్తోందనే యోచనలో జీవీఎంసీ యంత్రాంగం వున్నట్టు తెలుస్తోంది.

## మొంథా తుఫాను ముప్పు.. పౌరులు అప్రమత్తంగా ఉండాలి..

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

'మోంటా' తుఫాను తీరానికి దగ్గరగా వస్తున్నందున, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాక అంతటా పౌరులు అప్రమత్తంగా ఉండాలని, అత్యంత జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలను ఉటంకిస్తూ, అవసరమైతే నివాసితులు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, తీరప్రాంతాలలోని నివాసితులు సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. శ్రీనివాసరావు గాజువాకలోని టిడిపి కార్యాలయం నుండి పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్య, పశుసంవర్ధక, పౌర సరఫరాల శాఖల అధికారులతో నిరంతర సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రజా భద్రత మా ప్రధాన బాధ్యత అని శ్రీనివాసరావు ధృవీకరించారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, SAYYAD NAZEER (Old Name) S/o Sayyed Kalesha (Father's Name) born on 02/03/1978 (Date of Birth) residing at D.No: 13-23-70/1, Bhanoji Thota, Gajuwaka, Visakhapatnam-530026 , have changed my name from SAYYAD NAZEER (Old Name) To SAYYED NAZEER(New Name) for all further purposes.

(Ro.No. 27575)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**IDBI BANK** రిటైల్ అస్సెట్స్ సెంటర్, సిరిపురం, విశాఖపట్నం-530003

(రూలు 8(1)) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) ప్రకారము **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారు: మెసర్స్ అలియెన్స్ షిప్పింగ్ మరియు లాజిస్టిక్స్, శ్రీమతి వెంకట నాగజ్యోతి ఎన్ మరియు శ్రీ ఎన్.శ్రీధర్** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.09.05.2025** నాటికి **రూ.82,48,990.52** పై (అక్షరాల ఎనభై రెండు లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే) + వర్తించు వడ్డీ, సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.07.07.2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 4కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.23.10.2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.22.10.2025** నాటికి **రూ.36,17,094.52** పై (అక్షరాల ముప్పై ఆరు లక్షల పదిహేడు వేల తొంభై నాలుగు రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే) + వర్తించు వడ్డీ, సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు వారిచే తదుపరి చెల్లింపులు వున్నచో తీసివేయబడును)

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**తనఖా ఆస్తి: (శ్రీమతి వెంకటనాగజ్యోతి ఎన్ గారికి చెందిన ఆస్తి): విశాఖపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5241/2011:** విశాఖపట్నం, విశాఖపట్నం జాయింట్ సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, జివిఎంసి పరిధి, ఈస్ట్‌పాయింట్ కాలనీ, వాల్తేర్ వార్డు యొక్క సర్వే నెం.125, బ్లాక్ నెం.16, ప్లాటు నెం.38, డోర్ నెం.6-20-13తో గల 531.5 చ॥గ॥లు లేక 444.40 చ॥మీ॥లు స్థలం లోని 66.43 చ॥గ॥లు లేదా 55.54 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో "సుప్రాస్ స్నేహ అబోడ్" లోని 1450 చ॥అ॥ల క్రింద అంతస్తు (కామన్ ఏరియాలతో కలిపి) స్టిల్ట్ ఫ్లోర్ నందు 75+75 చ॥అ॥ల రెండు కార్ల పార్కింగ్ స్థలంలతో గల ఫ్లాట్ నెం.101 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ప్లాటు నెం.45, **దక్షిణం** : ప్లాటు నెం.37, **పడమర** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.39. **క్రింద అంతస్తులోని ఫ్లాట్ నెం.101కు హద్దులు : తూర్పు** : లిఫ్ట్, కామన్ కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం** : ఓపెన్ స్పేస్, **పడమర** : ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : ఓపెన్ స్పేస్, వాటిపై ఉన్న వర్తమాన మరియు భవిష్యత్తు నిర్మాణాలు మరియు నిర్మాణాలన్నింటినీ కలిపి.

తేది : 23-10-2025 సం/- అధీకృత అధికారి

స్థలం : విశాఖపట్నం ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

## ప్రజలతో పాటు టీడీపీ శ్రేణులకు అండగా ఉంటా

### -టీడీపీ అధ్యక్షులు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక,అక్టోబర్ 27,ప్రభాతవార్త

ప్రజలతో పాటు టీడీపీ శ్రేణుల కుటుంబాలకు అండగా ఉంటానని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక నియోజకవర్గం, 75వ వార్డు, పెదగంట్యాడ, దుర్గ వాన పాలెం గ్రామానికి చెందిన యలబిల్లి ఆకాష్ (18) ఆటోనగర్ ఇండస్ట్రీలో పనిచేస్తూ విద్యుత్ షాక్ తో ఈనెల 20వ తారీఖున మరణించడం జరిగింది. పార్టీ నాయకుల ద్వారా ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వెంటనే స్పందించి కలెక్టర్,ఎమ్మార్వో లతో సంప్రదింపులు జరిపి యాజమాన్యం నుండి 12 లక్షలు నష్టపరిహారం కుటుంబానికి వచ్చేలా కృషి చేశారు. సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతుడు తల్లిదండ్రులకి మనోధైర్యం చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రమాద ఘటనను వివరించి తెలుగుదేశం పార్టీ నుండి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామని పల్లా హామీ ఇచ్చారు. ఏపీఐసీ డైరెక్టర్ ప్రసాదుల శీను, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, వార్డు ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పలరాజు, వంగలపూడి అప్పలరాజు, ఎల్లబిల్లి గోవిందు తెదేపా నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దేశ సాంస్కృతిక సంపద ఆదర్శనీయం విశ్వఖ్యాతివారధులు కళాకారులు

### నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి

విశాఖపట్నం, అక్టోబర్ 27,ప్రభాతవార్త



మన దేశ సాంస్కృతిక సంపద ఆదర్శనీయమైనదని నగర పోలీస్ కమిషనర్ సంఖ బ్రత బాగ్చి పేర్కొన్నారు. సోమవారం సీతమ్మధార ఏపీ ఎస్ ఈ బి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్లో స్కూల్ ఆఫ్ థియేటర్స్, ప్రజాపిత బ్రహ్మకుమారీశ్వర్య విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన జాతీయ కళాకారుల సత్కార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాకారుల ప్రతిభకు ఎల్లలు ఉండవన్నారు. విశ్వ సమైక్యతకు కళాకారులే వారధులు అని పేర్కొన్నారు.మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ జానపద కళారూపాలను పరిరక్షించుకునే బాధ్యత అందరిదీ అన్నారు. బా జాపా మహిళా నాయకురాలు బాగాది శ్యామల మన సాంప్రదాయ కళలు విశ్వ ఖ్యాతిని ఆర్జిస్తున్నాయన్నారు. ఇంటర్నేషనల్ వాకర్స్ అవార్డు గ్రహీత డాక్టర్ కమల్ బెయిద్ మాట్లాడుతూ విశాఖలో క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభావంతులకు కొదవ లేదన్నారు.విశాఖ జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ విశాఖలో సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రభుత్వ వేదిక అవసరం ఉందన్నారు.దేశంలోని బహు భాషా నృత్య కళాకారులను విశాఖపట్నం తీసుకు వచ్చి ఇక్కడి కళాభిమానులు విభిన్న నృత్య రీతులను చూసే అవకాశాన్ని కల్పిస్తున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ నిర్వాహకులను అభినందించారు. బ్రహ్మ కుమారి రామేశ్వరి స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ అంతర్జాతీయ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజు పట్నాయక్ లు మాట్లాడుతూ విశాఖలో విభిన్న దేశాల జానపద నృత్య సమ్మేళనం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా వెస్ట్ బెంగాల్, విశాఖపట్నం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులను సత్కరించారు. కొండ్రు రామారావు బి. గురునాధరావు, బాగాది శ్యామల ప్రవల్లిక నాయుడు, కుమారి పాల్గొన్నారు. అనంతరం వెస్ట్ బెంగాల్, విశాఖ కళాకారుల జానపద నృత్యాలు ప్రదర్శించారు.

## మొదటి కార్తీక సోమవారంతో భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



పద్మనాభం,అక్టోబరు 27, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో ఉన్న శివాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మాసంలో మొదటి సోమవారం కావడంతో శివాలాయాలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుండి ఆలయాలలో భక్తులు బారులు తీరారు. పద్మనాభం, కుర్రపల్లి, గందవరం, బి తాళ్లవలస, అనంతవరం, పొట్నూరు, విలాసఖాన పాలెం, మద్ది, రెడ్డిపల్లి, తునివలస,కొవ్వాడ గ్రామాలలో ఉన్న శివాలయాలలో శివునికి అభిషేకాలు నిర్వహిం చారు. ఓం నమః శివాయ నామంతో ఆలయాలు భక్తులు ఆలయ ప్రదక్షిణలు చేసారు. ధ్వజస్తంభం వద్ద మహిళలు దీపారాధన చేసారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరిస్తే సహించం

### -రాష్ట్రా వైఎస్ఆర్టీయూసీ అధ్యక్షులు పూనూరు గౌతమ్ రెడ్డి


గాజువాక,అక్టోబర్ 27,ప్రభాతవార్త



వైకాపా ప్రభుత్వంలో మంజూరై,నిర్మాణం జరుగుతున్న 17 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించేందుకు ప్రయత్నం చేస్తే వైకాపా చూస్తూ ఊరుకోదని రాష్ట్రా వై ఎస్ ఆర్ టీ యూ సీ అధ్యక్షులు పూనూరు గౌతమ్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గాజువాక నియోజకవర్గం వై ఎస్ ఆర్టీ యూ సీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం మద్దతుగా సోమవారం కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ రోడ్డు గాజువాక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో రాష్ట్రా వై ఎస్ ఆర్ టీ యూ సీ అధ్యక్షులు పూనూరు గౌతమ్ రెడ్డి,వై సీ పి జిల్లా అధ్యక్షులు కె కె రాజు, గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 28వ తేదీన వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం కార్యక్రమానికి పిలుపు నిచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు వైద్యం అందేవిదంగా జిల్లాల వ్యాప్తంగా వైకాపా మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే,కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయడానికి ఏర్పాట్లు చేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు.అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ భాగంగా విఆర్ఎస్ ద్వారా 1600 ఉద్యోగులను, 5500 మంది కాంట్రాక్టు కార్మికులను ముందుగా ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా చట్ట వ్యతిరేకంగా తొలగించడం దుర్మార్గమని అన్నారు. అలాగే పెద గంట్యాడ కాలనీ ఆనుకొని రాష్ట్ర ప్రభుత్వం అంభుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులు ఇవ్వటం అత్యంత దుర్మార్గం అని అన్నారు. వెంటనే అనుమతులు రద్దు చెయ్యాలని డిమాండ్ చేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 28వ తేదీన గాజువాక నియోజకవర్గం లో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పి వి సురేష్,నాయకులు మార్ధుపూడి పరదేశి, పల్లా చిన్నతల్లి, ఎండి గౌస్ నక్క వెంకటరమణ,పిట్టా రెడ్డి , గొందేసి వెంకటరమణారెడ్డి, సంపంగి ఈశ్వర్ రావు,ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫానుతో పద్మనాభం మండలంలో విస్తృతంగా పర్యటించిన అధికారులు

పద్మనాభం, అక్టోబరు 27, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్పడిన మంథా తుఫాను సందర్భంగా ప్రజలను అప్రమత్తం చేయడానికి మండల ప్రత్యేక అధికారిణి జ్ఞానవేణి, తహశీల్దారు కె.ఆనందరావు,ఎంపిడిఒ కె.రూపేష్ , సి.ఐ.సి హెచ్ శ్రీధర్, పోలీసులు విస్తృతంగా పర్యటించారు. గోస్తనీ నది పరివాహక ప్రాంతాలైన పాండ్రంగి, సామయ్యవలస, పొట్నూరు,మద్ది గ్రామాలలో పర్యటించి సుమారు ముప్పై రెండు కుటుంబాలను మజ్జివలస,రెడ్డిపల్లి, పొట్నూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరాస కేంద్రాలకు తరలిం చారు. అలాగే పాండ్రంగి గ్రామంలో ఉన్న బిబిజి లేఅవుట్ వల్ల నీటి ముంపునకు గురుకావడంతో ట్రెంచ్ కొట్టిం చారు. అలాగే గోస్తనీ నదిలో స్నానాలకు వెళ్లకూడదని హెచ్చరిక బోర్డులను పోలీసులు ఏర్పాటు చేసారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఆనందపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:



తుఫాన్ కారణంగా ఏర్పడే ఇబ్బందులను తొలగించడానికి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల ప్రత్యేక అధికారి కె.రామారావు ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా విద్యుత్ లేని సమయంలో జనరేటర్ తో అన్ని మంచి నీటి ట్యాంక్ లను నీటితో నింపి క్లోరినేషన్ చేయాలన్నారు. అలాగే చెరువు గట్టులు తెగితే నష్ట నివారణ చర్యలు చేపట్టడానికి ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి సచివాలయంలో హెల్ప్ లైన్ ఫోన్ నంబరు పెట్టి వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానకి, తహసీల్దార్ శ్రీనుబాబు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైజాగ్ మారథాన్- 4వ సంచిక

### మన వైజాగ్ - మన మారథాన్ టీ-షర్ట్ , మెడల్ ఆవిష్కరణ




విశాఖపట్నం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మాదకద్రవ్య రహిత, పర్యావరణ అనుకూల విశాఖను ప్రోత్సహించడమే మారథాన్ లక్ష్యమని ప్రెసిడెంట్ బాలకృష్ణ రాయ్ తెలిపారు. సోమవారం వైజాగ్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో నవంబర్ 30 న జరగనున్న, సంధ్యా మెరైన్స్ వైజాగ్ మారథాన్ 4వ సంచిక (మన వైజాగ్ - మన మారథాన్) కోసం ప్రత్యేకంగా రూపొందించిన టీ-షర్ట్‌తోపాటు మెడల్‌ను ఆవిష్కరించారు. ఆరోగ్యం, ఐక్యత, సమాజ స్ఫూర్తిని ప్రోత్సహించే ఈ వేడుకలో ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఫిట్‌నెస్ ప్రియులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఎడిషన్ టీ-షర్ట్ రంగులు ప్రకృతి యొక్క ఐదు మూలకాలను ప్రతిబింబిస్తున్నాయని వివరించారు. తెలుపు - గాలి (1వ ఎడిషన్), నీలం - నీరు (2వ ఎడిషన్), నారింజ - అగ్ని (3వ ఎడిషన్), ఆకుపచ్చ- భూమి (4వ ఎడిషన్) "ఆనందం పొందడానికి లేదా ఒత్తిడిని తగ్గించుకోవడానికి మాదకద్రవ్యాలు అవసరం లేదు అన్నారు. ఒక మంచి పరుగే మన మనసును శుభ్రపరచి సహజ ఉల్లాసాన్ని కలిగిస్తుంది అని చెప్పారు. మాదకద్రవ్య రహిత విశాఖ కోసం పరుగెత్తడం ప్రారంభిద్దాం." అని ఆయన పిలుపునిచ్చారు. "ఈ సంవత్సరం విశాఖ ప్రజల హృదయాల్లో దశాబ్దాలుగా స్థిరంగా ఉన్న ఆధ్యాత్మిక గిరి ప్రదక్షిణ సంప్రదాయాన్ని ఆధారంగా చేసుకుని, 20 మైలర్ కేటగిరీని ప్రవేశపెడుతున్నాం అని ప్రకటించారు. నగరవాసులు గిరిప్రదక్షిణ ని ఎలా విజయవంతంగా పూర్తి చేస్తున్నారో, అదే స్ఫూర్తితో ఈ కార్యక్రమంలో కూడా పాల్గొని విజయవంతం చేయాలి అని కోరారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

### శివాలయాలకు బారులు తీరిన భక్తులు

గాజువాక,అక్టోబర్ 27,ప్రభాతవార్త



నియోజకవర్గంలోని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారు మ్రోగాయి కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు బారులు తీరారు. పలు శివాలయాలలో తెల్లవారుజాము నుండి శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గాజువాక, అప్పికొండ, మింది,పెద గంట్యాడ,అక్కిరెడ్డిపాలెం, స్టీల్‌ప్లాంట్, కూర్మన్నపాలెం,అగనంపూడి, ములగాడ, సింధియా, శ్రీహరిపురం తదితర ప్రాంతాలలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వర్షాన్ని లెక్క చేయకుండా భక్తులు ఆలయాలకు చేరుకొని అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారికి విశిష్ట పూజలు నిర్వహిం చారు. పలు స్వచ్ఛంద సంస్థలు ఆలయంలో ప్రసాదాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కల్గకుండా దేవాదాయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయాలలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. స్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్తీక మాసం విశిష్టతను వివరిస్తూ అన్నీమసాలాల్లో కార్తీకమాసం అత్యంత పవిత్రమైన మాసమని ఆలయఅర్చకులు తీయియజేసారు. ఈ మాసంలో శివుని ఆరాధిస్తే కోరిన కోర్కెలు, మోక్షం లభిస్తుందని భక్తులు వెల్లడించారు.

### అప్పికొండ దేవాలయంలో..

కార్తీక సోమవారం సందర్భంగా అప్పికొండ సోమశేఖర స్వామి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు నాగరాజు ఆధ్వర్యంలో భక్తులు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మెంథ తుఫాన్ కారణంగా మధ్యాహ్నం వరకు ఆలయాన్ని తెరిచారు.అనంతరం ఇ ఓ కె పద్మావతి సమక్షంలో ఆలయాన్ని మూసివేశారు. దీంతో స్వామి వారి దర్శనం లేక భక్తులు కొంత నిరాశ చెందారు. బయట నుంచే స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం ఘనంగా అన్న సమారాధన చేపట్టారు. 3000కు పైగా భక్తులు పాల్గొన్నారని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## విజయ మెడికల్ సెంటర్‌తో న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్ భాగస్వామ్యం




ఆరిలోవ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

న్యూబెర్గ్ దయాగ్నోస్టిక్స్ విజయ మెడికల్ సెంటర్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం చేసుకోవటం ద్వారా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరింప చేస్తునమని, ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రాల్లో న్యూబెర్గ్ యొక్క కార్యకలాపాలను విస్తృతం చేయటంతో పాటుగా, న్యూబెర్గ్ యొక్క ప్రపంచ నైపుణ్యాన్ని విజయ యొక్క 40 సంవత్సరాల విశ్వసనీయ ప్రాంతీయ వారసత్వాన్ని మిళితం లోచేస్తోందని న్యూబెర్గ్ దయాగ్నోస్టిక్స్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ కే వేలు, విజయ మెడికల్ సెంటర్ డైరెక్టర్, రేడియాలజీ చీఫ్ డాక్టర్ సుమన్ కలగర తెలిపారు. ఈ మేరకు ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న విజయ మెడికల్ సెంటర్ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాథాలజీ, రేడియాలజీ, నివారణ ఆరోగ్య సేవలను విస్తృత శ్రేణిలో వేగవంతమైన, మరింత ఖచ్చితమైన, నమ్మదగిన ఫలితాల నుండి రోగులు ప్రయోజనం పొందేలా ఈ ఏకీకరణ చేస్తుందన్నారు. ఈ కేంద్రం విస్తృత శ్రేణిలో పాథాలజీ, రేడియాలజీ, మాలిక్యులర్ ఇమేజింగ్, ప్రివెంటివ్ వెల్‌నెస్ సేవలను ఒకే చోట అందిస్తుందన్నారు. ఈ నూతన ఒప్పందం ప్రకారం తమ సేవలను మరింత విస్తృతం చేస్తూ, పునరుత్పత్తి , వారసత్వ జన్యుశాస్త్రం, ఆంకాలజీ పాథాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఇమ్యునాలజీ, జినోమిక్స్, ప్రోటీమిక్స్, రిటైల్ హెల్త్ చెక్ అప్‌లతో సహా అధునాతన మాలిక్యులర్, జెనెటిక్ టెస్టింగ్ సామర్థ్యాలను న్యూబెర్గ్ పరిచయం చేయనుందన్నారు. ఏపీ, తెలంగాణ అంతటా పాథాలజీ లేబరేటరీలను న్యూబెర్గ్ కలిగిఉందని, ఈ నగరాల్లో ఈ భాగస్వామ్యం రాబోయే రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 59 జిల్లాల్లో ప్రత్యక్ష దయాగ్నోస్టిక్స్ కార్యకలాపాలను నిర్వహించాలని యోచిస్తోందన్నారు. ఈ భాగస్వామ్యం ఒక కీలక మైలురాయి అని, న్యూబెర్గ్ అత్యాధునిక ప్రపంచ సాంకేతికత , ఏఐ ఆధారిత ఐటి కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్‌లోని విజయ బలమైన స్థానిక వారసత్వంతో మిళితం చేయటం ద్వారా, ఈ ప్రాంతం దయాగ్నోస్టిక్ వాతావరణంను పునర్నిర్వచించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. న్యూబెర్గ్ దయాగ్నోస్టిక్స్ ప్రతినిధులు సందీప్ షా, శ్రీ గణేశన్, కావ్య, విజయ మెడికల్ సెంటర్ డైరెక్టర్లు డాక్టర్ సుమన్ కలగర, డాక్టర్ మదన్ కలగర, డాక్టర్ సూర్యనారాయణ కొప్పాక, డాక్టర్ సత్యనారాయణ ఎం.టి.వి.వి తదితరులు పాల్గొన్నారు.

## గంభీరం, బోని ప్రాంతాలలో అధికారుల పర్యటన

ఆనందపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని గంభీరం రిజర్వాయర్ ప్రాంతాన్ని, బోని గ్రామం వద్ద గోస్తని నది ప్రాంతాన్ని మండల ప్రత్యేక అధికారి కె.రామారావు, తహసీల్దార్ శ్రీనుబాబు, ఎంపీడీవో జానకి, సిఐ వాసు నాయుడు, ఇరిగేషన్ శాఖ ఏఈ విజయ్ కుమార్ తదితరులు సందర్శించారు. గోస్తని నది ఉధృతి పెరిగితే బోని గ్రామంలోకి నీరు చేరే ప్రమాదం ఉండడంతో అక్కడ ప్రజలను అప్రమత్తం చేశారు. రాత్రి వేళ సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. మంగళ, బుధవారాలలో తుఫాన్ తీవ్రత ఎక్కువుగా ఉండనుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గంభీరం రిజర్వాయర్ సరాసరి నిండి వరద నీరు కిందకు ప్రవహిస్తుండడంతో లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేయడంతో పాటు రిజర్వాయర్ వద్దకు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసులోవాలని, తాగునీరు, విద్యుత్ సమస్యలను ఎప్పుడుకప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటారని ఎక్కడ సమస్య ఎదురైనా వెంటనే అధికారులకు తెలియ జేయాలని అధికారుల బృందం తెలిపింది.

## 12 మంది రౌడీషీటర్లపై చర్యలు

### పెందుర్తి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచిన పోలీసులు - ప్రతి ఒక్కరి నుండి రూ.3 లక్షల స్వీయ బాండ్ తీసుకొని బైండోవర్ విధింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేరప్రవృత్తి కలిగిన 12 మంది రౌడీషీటర్లపై పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ చర్యలు తీసుకున్నారు. రౌడీ షీటర్లు తిరిగి నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు, సంబంధిత సమాచారంతో వారిని పెందుర్తి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఈ మేరకు మేజిస్ట్రేట్ వారికి ఆరు నెలలపాటు శాంతి భద్రతలు కాపాడాలని ఆదేశించి, ప్రతి వ్యక్తి నుండి రూ.3 లక్షల విలువైన స్వీయ బాండ్ తీసుకొని వారికి బైండోవర్ విధించారు. ఈ కాలంలో వారు మళ్లీ ఎటువంటి నేరాలకు పాల్పడితే, బాండ్‌లో పేర్కొన్న మొత్తం కోర్టు ఖజానాకు జమ చేయవలసి ఉంటుంది. అలా చేయకపోతే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారనీ స్పష్టం చేశారు.పోలీస్ శాఖ ప్రజల భద్రత , శాంతి కాపాడటంలో ఎల్లప్పుడూ కృషి చేస్తోందనీ, ప్రజలు కూడా ఇలాంటి చర్యలకు సహకరించి, క్రైమ్-ఫ్రీ పెందుర్తి కోసం పోలీసులతో కలసి పనిచేయాలని సిఐ సతీష్ కుమార్ కోరారు.



## ఆటో డ్రైవర్‌పై దాడి

### ఇద్దరు యువకులు అరెస్టు -మద్యం సేవించి అల్లర్లు చేయడం లేదా ఇతరులపై దాడి చేయడం తీవ్ర నేరం -పి.ఎం.పాలెం సిఐ బాలకృష్ణ



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆటో డ్రైవర్ దాడి చేసిన ఘటనలో ఇద్దరు యువకులను పి.ఎం.పాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆటో డ్రైవర్ పెద్ది అనిల్ కుమార్ (27) అక్టోబర్ 25వ తేదీ రాత్రి మారికవలస ప్రాంతంలో టిఫిన్ తీసుకొని ఇంటికి వస్తుండగా, తన కాలనీకి చెందిన ఇద్దరు యువకులు పుత్తి అభిషేక్ రెడ్డి (19), కొటిపల్లి అచ్చుటరావు అలియాస్ అచ్చు (20) మద్యం మత్తులో వచ్చి డబ్బు అడిగారు. దీంతో సదరు అనిల్ కుమార్ నిరాకరించడంతో ఇద్దరూ అతనిపై దాడి చేసి గాయపరిచారు.ఈ మేరకు అతనిని చికిత్స నిమిత్తం గాయత్రీ ఆసుపత్రికి తరలించారు. పిఎంపాలెం సిఐ బాలకృష్ణ పర్యవేక్షణలో ఎస్సై కె.భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.మద్యం సేవించి అల్లర్లు చేయడం లేదా ఇతరులపై దాడి చేయడం తీవ్ర నేరమని ఈ సందర్భంగా పిఎంపాలెం సిఐ బాలకృష్ణ అన్నారు.ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా గమనించినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

ఆరిలోవ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



చినగదిలి శ్రీనార్త్ షిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం ఆలయంలో వినాయక, కుమారస్వామి, అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా తెల్లవారుజామునుండి దేవతామూర్తులకు విశేష అభిషేకములు ఆలయ అర్చకులు నగేష్ శర్మ ,ప్రభాస్ నిర్వహించారు.ప్రతి ఏడాది మాదిరిగానే అయ్యప్ప స్వాముల కు మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని నేటి నుండి 48 రోజులు పాటు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు. సోమవారం అప్పారావు ప్రథమ విరాళం తో జరిగిన అన్నదానం లో 200 మంది అయ్యప్ప స్వాములు పాల్గున్నారు. సాయంత్రం కార్తీక సోమవారం సందర్భంగా జ్యోతిర్లింగార్చన కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## 41వ వార్డులో పునరావాస కేంద్రాలు లేవు...

### పొంగిపొర్లుతున్న జ్ఞానాపురం ఎర్రిగెడ్డ - ప్రాణ, ఆస్తి నష్టం జరిగితే పూర్తి బాధ్యత జెడ్.సి దే -41వ వార్డ్ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్



విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మెంథా తుఫాన్ నేపథ్యంలో ముంపుకు గురవుతున్న 41 వ వార్డు జ్ఞానపురాన్ని పట్టించుకోవడంలో జోనల్ కమిషనర్ 5 బి రాము నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని 41 వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ ఆరోపించారు. చిన్న వర్షాలకే జ్ఞానాపురం నీట మునుగుతుంది. ఎర్రిగడ్డలో పూడికలు తొలగించడానికి అనేకమార్లు స్థానిక కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ జోనల్ కార్యాలయం, ఇక్కడి జెడ్ సి రాముకు ఫిర్యాదులు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. గతంలో ఎర్రి గడ్డ పూడికలు తొలగించడానికి 200, 75, 75 సామర్థ్యం గల జెసిబిలు మూడు పనిచేసేవని, ప్రస్తుతం కేవలం 75 సామర్థ్యం గల జెసిబి ఒక్కటే నామమాత్రంగా పనిచేస్తుందని కోడిగుడ్ల శ్రీధర్ వెల్లడించారు. దీంతో ఎర్రగడ్డ పూడికలు అక్కడ నుండి కనీసం తొలగించడం లేదన్నారు. ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఇక్కడి ప్రాంత ప్రజలు ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని వెల్లడించారు. డ్రైనేజీలు కాలువలు పొంగిపొర్లతూ డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని చెప్పారు. ప్రజలు అనారోగ్య పాలవకుండా కాపాడాల్సిన జీవీఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతున్నారని చెప్పారు. జ్ఞానాపురంలో నూతన ప్రాంతం వల్ల తేలికపాటి వర్షం పడిన ముంపున గురవుతుండడం పరిపాటి కనుక ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలను కేంద్రాలకు తరలించడానికి జ్ఞానాపురంలో ఒక్క పునరావస్ కేంద్రం కూడా లేదు ఇదివరకు వర్షాలు పడినప్పుడు బిషప్‌కి మరీదాస్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసి ప్రజలు అక్కడికి తరలించేవారు ఇప్పుడు ప్రస్తుతం అది శిథిలావస్థలో ఉండడం వలన నిర్మాణం కొరకు విరగ్గొట్టడం జరిగింది వారం కాలనీలో కట్టినటువంటి కమ్యూనిటీ హాలు ఒక ప్రైవేటు వ్యక్తి వద్ద తాళాలు చెవులు పెట్టుకొని ఆయన సొంత పనులకు వాడుకుంటున్నారు ఈ విషయమే జానల కమిషనర్ గారిని ఎన్నిసార్లు అడిగినా మాకు సంబంధం లేదని చెప్తూ ఉన్నారు ప్రజల కోసం కఠిన కమ్యూనిటీ హాలు ప్రజలకు అందకుండా ప్రైవేటు వ్యక్తుల పరం చేయడం ఎంతవరకు సమంజసం అని కోడిగుడ్ల శ్రీధర్ ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జ్ఞానాపురం, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎర్రగడ్డ, పొంగిపొర్లుతున్న కాలువలు పూడికలు తొలగించాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేలా శాశ్వత చర్యలు చేపట్టాలని కోడిగుడ్ల శ్రీధర్ డిమాండ్ చేశారు.

## జలపాతం కాదు... హైవే రోడ్డు వరద..!

ఆనందపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:



మీరు జలపాతాలు చూడాలంటే ఎక్కడో సుదూరంగా ఉన్న కొండ ప్రాంతాలకు వెళ్ళనక్కర లేదు. ఆనందపురం మండలంలోని వెల్లంకి జాతీయ రహదారి వద్దకు వెళ్తే సరిపోతుంది. అక్కడ ఒకే దగ్గర ఐదు జలపాతాలు దర్శనమిస్తాయి. అవి నిజమైన జలపాతాలను తలపి స్తున్నా జాతీయ రహదారి పై నిలిసిన వరద నీరు దిగు వునా ఉన్న సర్వీసు రోడ్డులోకి జారువాలుతుండడంతో జలపాతాలను తలపిస్తున్నాయి. వాటిని ప్రయాణికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. అక్కడ వరద నీరు పోవడానికి సరైన ఏర్పాట్లు చేయక పోవడంతో పరిస్థితి అధ్వా న్నగా తయారైంది. సర్వీడు రోడ్డుని వరద నీరు ముంచెత్తడంతో వాహన చోదకలు ఇబ్బందులు పడుతున్నారు.

## గాజువాకలో రోడ్లన్నీ జలమయం-స్తంభించిన జనజీవనం

గాజువాక,అక్టోబర్ 27,ప్రభాతవార్త :



మొంథా తుఫాన్ ప్రభావంతో గాజువాక లోని ప్రధాన రోడ్లు వర్షపునీరుతో బ్లాక్ అయిపోయాయి. రోడ్ల మీద నీరు పొంగి పొర్లుతుంది. డ్రైనేజీ సంక్రమంగా లేక పోవడం వలన వర్షపు నీరు నిలిచిపోయి,జన జీవనం స్తంభించింది. ప్రజలు ఇంటికే పరిమితమైయ్యారు. 27,28తేదీలలో తుఫాన్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉండడంతో అధికారులు స్కూల్స్‌కి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇంటికే పరిమితమయ్యారు. కణితి రోడ్డు,బీసీ రోడ్డు,100 అడుగుల రోడ్డు, జగ్గుజంక్షన్ లుపూర్తిగా చిత్తడి చిత్తడిగా మారడంతో వాహనదారులు ఇబ్బందులకు గురైయ్యారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వలన నిత్యావసరసరుకులు,కాయగూరలు షాపు మూసి ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఇక సింధియా నుంచి గాజువాక వెళ్లే మార్గం నోసనబాగ్ ప్రధాన జంక్షన్లో మోకాల లోతు నీరు నిలిచిపోయింది. దీంతో అటుగా రాకపోకలకు స్తంభించాయి. ద్విచక్ర వాహనదారులు నీటి ప్రవాహానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హుటాహుటిన స్పందించిన మల్కాపురం పోలీసులు వాహన రాకపోకలకు చర్యలు చేపట్టారు.

### కొండవాలు ప్రాంతంలో బిక్కుబిక్కుమంటూ జీవనం......

మొంథా తుఫాన్ నేపథ్యంలో గాజువాక,పశ్చిమ నియోజకవర్గంపారిశ్రామికప్రాంతంలోని కొండవాలు ప్రాంతంలో నివాసితులు బిక్కుబిక్కుమంటున్నారు. సోమవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షంతో పాటు గాలి వీస్తుండడంతో ఆందో ళన చెందుతున్నారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురిస్తే కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. దాదాపుగా కొండకు సగం వరకు నివాసాలు ఉన్నాయి. అయితే తుఫాను వచ్చినప్పుడల్లా తమ పరిస్థితి అగమ్య గోచరంగానే మారుతుందని,తమకు తగిన రక్షణ కల్గించడంలో అధికారులు,ప్రజాప్రతినిధులు పూర్తిగావిఫలంఅవుతున్నారనిఆవేదనలనువ్యక్తంచేస్తున్నారు.

### అప్రమత్తంగా ఉండాలి.....

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇంటి నుంచి అవసరం ఉంటే తప్ప బయటకు వెళ్లోద్దని అధికారులు తెలిపారు. కొండ ప్రాంత వాసులు యారాడ తీర ప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఏదైనా అవసరం ఉంటే కంట్రోల్ రూమ్‌కు కాల్ చేసి సహాయ సహకారాలనుపొందాలని అధికారులు సూచించారు.

## మంథా తుఫానుతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి

పద్మనాభం, అక్టోబరు 27, ప్రభాతవార్త:

బంగాళాఖాతంలో ఏర్పడిన మంథా తుఫాను వల్ల మండల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారిణి జ్ఞానవేణి మండల అధికారులను కోరారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో మంథా తుఫానుపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తాగునీరు, కరెంటు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎప్పటికపుడు గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టాలని కోరారు. తుఫాను వల్ల వీచే ఈదురు గాలులతో కరెంటు పోయినపుడు తాగునీరు సరఫరా చేయడానికి ఇసుకులపాలెం ఉన్న సి డబ్ల్యు ఎస్ పథకం వద్ద, అలాగే ప్రతి పంచాయితీ నీటిట్యాకుల వద్ద జనరేటర్లును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో తుఫాను వల్ల అవకాశం మేరకు నష్టం రాకుండా చూడాలని అన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/27/2025 11:26 PM Page 1






# తుఫానును ఎదుర్కొనడానికి సర్వసన్నద్ధం

- నష్ట నివారణకు ముందుజాగ్రత్త చర్యలను చేపట్టాం
- గ్రామస్థాయిలో అప్రమత్తత.. పునరావాస కేంద్రాలను, ఆహార పదార్థాలను సిద్ధం చేశాం
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

మొంథా తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అప్రమత్తంగా ఉన్నామని అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మీడియా తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను సన్నద్ధతను వివరించారు. రేపు మొంథా తుఫాను కాకినాడ వద్ద తీరాన్ని తాకే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో వరుసగా మూడు రోజులపాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అధికారులు ఇచ్చే సూచనలు పాటిస్తూ, యంత్రాంగానికి ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. జిల్లాలో తుఫాను ప్రభావం పడే అవకాశం ఉన్న 163 గ్రామాలను ముందే గుర్తించామని, అక్కడి యంత్రాంగాన్ని మరింత అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తుఫాను ప్రభావం పడే 12 మండలాలలో పరిధిలో ముందస్తు చర్యలను చేపట్టామని, పోలీసు సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచామని చెప్పారు. జిల్లా లో 63 పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని, ఆహార పదార్థాలు, మందులు తదితర అత్యవసరమైన వాటిని సిద్ధంగా ఉంచామని తెలిపారు. వాగులు, గెడ్డలు, రిజర్వాయర్లు, నదుల్లో నిరంతరం నీటి మట్టాన్ని గమనిస్తూ, ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నామన్నారు. నిండుగా ఉన్న రిజర్వాయర్లలో ముందుజాగ్రత్త చర్యగా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. గండ్లు పడే అవకాశం ఉన్నచోట ఏఈలకు పర్యవేక్షణా బాధ్యతలను అప్పగించామన్నారు. పంటనష్టం కలగకుండా పంటలను బట్టి వ్యవసాయ శాఖాధికారులచేత సూచనలు అందిస్తున్నామన్నారు. 11 హెలి ప్యాడ్స్ అత్యవసర పరిస్థితిలో పెట్టడం జరిగిందని చెప్పారు. కమ్యూనికేషన్ కి ఎటువంటి ఇబ్బంది రాకుండా అయా మొబైల్ నెట్వర్క్ సంస్థల నుండి ప్రత్యక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శాటిలైట్ ఫోన్స్ ఏర్పాటు చేశాము అన్నారు. రహదారుల మరామత్తుల కోసం 14 ప్రత్యక బృందాలు ఏర్పాటు చేసాము అన్నారు. 82 దుర్లభమైన పాయింట్స్ గుర్తించి అక్కడ పోలీస్ మరియు రెవెన్యూ శాఖాల సిబ్బందని యేపాటు చేసామని చెప్పారు. ప్రార్ధన స్థలాలు, పబ్లిక్ స్థలాలు, ఆటో ల లౌడ్ స్పీకర్స్ తో తుఫాను హేచ్చరికలను గురుంచి ప్రజలకు చేరవేయడం జరిగిందని అన్నారు. ప్రజలు అత్యావసర పరిస్థితి అయితే తప్పించి బయటకి రావద్దని తెలిపారు. విద్యాసంస్థల కు రెండు రోజులపాటు సెలవులు ప్రకటించామని, సంక్షేమ వసతిగృహాల పిల్లలను బయటకు వదలకుండా చూడాలని సూచించామన్నారు. చెట్లు, కొమ్మలు విరిగిపడే అవకాశం ఉన్నందున, వాటిని వెంట వెంటనే తొలగించేందుకు 21 క్రేన్స్ , పవర్ సా తదితర పరికరాలను జిల్లా కు 5 చెక్ పోస్ట్స్ దెగ్గర సిద్దంగా ఉంచామని చెప్పారు. విద్యుత్ అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేయడంతోపాటు, సబ్ స్టేషన్లలో అదనపు సిబ్బందిని సైతం సిద్దంగా ఉంచమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రసవానికి 10 రోజులు గడువు ఉన్న గర్భిణులను సైతం ముందుజాగ్రత్తగా ఆసుపత్రికి తరలిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులంతా సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకున్నామని, అందరూ ప్రస్తుతం తమ గ్రామాల్లోనే ఉన్నారని సమాచారం వచ్చిందని కలెక్టర్ వివరించారు. .ఈ కార్యక్రమంలో ఎస్ పి అమిత్ బర్దర్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐ టి డి ఏ పి ఓ తిరుమణి శ్రీపూజ, ఆర్డిఓ లోకేశ్వర్‌రావు తదితరులు పాల్గున్నారు.



## ముంథ తుఫాన్ కారణంగా సీలేరు,భద్రాచలం బస్సులు రద్దు

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 27 ప్రభాతవార్త**



"ముంథ" తుఫాన్ ప్రభావం వల్ల విశాఖపట్నం నుండి సీలేరు మీదుగా భద్రాచలం బస్సు సర్వీసులను తాత్కాలికంగా నేటి సాయంత్రం నుండి బుధవారం వరకు రద్దు చేస్తున్నట్టుగా ఏ.పీ.ఎస్.ఆర్టీ.సీ విశాఖపట్నం డి.ఎం మాధురి తెలిపారు. తుఫాన్ కారణంగా కొండ చర్యలు విరిగిపడే అవకాశం ఉన్నందున గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితులలో తప్ప ఈ మార్గంలో ప్రయాణాలు చేయవద్దని రోడ్డు పరిస్థితి సురక్షితంగా మారిన తర్వాతే బస్సు సర్వీసులు పునరుద్ధరించబడతాయని గూడెం కొత్తవీధి ఎస్సై సురేష్ తెలిపారు.

## తుపాన్‌లో చిన్నారులను జాగ్రత్తగా పరిశీలించాలి: యం.పి.పి. వెంకటలక్ష్మి

**రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త**



తుపాన్ ప్రభావం వల్ల ఇంటిలో ఉన్న చిన్నారులను వాగులు, పాడుబడ్డ భవనాల వైపు వెళ్ళకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలను తీసుకోవాలని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి సూచిస్తున్నారు. ప్రజలు అత్యవసరమైతేనే ప్రయాణాలను చేయాలన్నారు. పంటల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై వ్యవసాయాధికారి సూచనలను రైతులు పాటించాలన్నారు. లబ్బర్తి గ్రామంలో మంచినీటి చేతి పంపు మరమ్మత్తులకు గురై నీటి సమస్యను ఎదుర్కొంటున్నట్లు గ్రామ మహిళలు ఎంపిడిఓ యాదగిరేశ్వరావు, ఎంపీపీ వెంకటలక్ష్మికి విన్నవించారు. సోమవారం ఎంపీపీ స్వయంగా దగ్గర ఉండి చేతి పంపును మరమ్మత్తులను చేయించి వినియోగంలోకి తెచ్చారు. వార్డు మెంబర్ లోకారపు శివమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఎస్. వరహాలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, కిషోర్, గ్రామస్తులు లోకారపు సత్తిబాబు, చిట్టిబాబు, యువకులు సహకారాన్ని అందించారు.

## తుఫాను ప్రభావంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

: జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల.దివ్యలత

**పాడేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



తుపాను దగ్గరకు వచ్చే కొద్ది తీవ్ర ప్రభావం ఉంటుందని పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ నేటి ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వాగులు వంకలు, దాటద్దని, కొండ ప్రాంతాల్లో ఉండద్దని జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల. దివ్యలత సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వాతావరణం ప్రశాంతంగా ఉందని అశ్రద్ధగా ఉండకండి, అప్రమత్తంగా ఉండండి అని ఆమె కోరారు. మొంథా తుఫాను ప్రభావం అల్లూరి జిల్లాలో అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలందరూ నిత్యావసర సరుకులు ముందుగానే తెచ్చుకొని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఆమె కోరారు. మోంథా తుఫానుపై ఆర్టీజీఎస్ లో అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షలు నిర్వహించారని, ఎప్పటికప్పుడు ప్రతి గంటకు తుఫాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల.పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. వర్షాలు, వరదలను అవకాశం ఉన్న ప్రాంతంల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సి ఏం అదేశించారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భయబ్రాంతులకు గురికాకుండా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని దివ్యలత సూచించారు.

## తుఫాన్ నేపథ్యంలో సచివాలయం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**పాడేరు,అక్టోబర్27, ప్రభాతవార్త**




మ్నొధాతుఫాన్ నేపథ్యంలో మేజర్ పంచాయతీ కొట్టగుల్లి ఉషారాణి అత్యవసర సమావేశం పంచాయితీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మేజర్ పంచాయితీలో ఉన్న మూడు సచివాలయ సిబ్బందికి తుఫాన్ లో అప్రమత్తం ఉంటూ పంచాయతీ స్వీపర్లు తుఫాను గురించి వివరిస్తూ పంచాయతీ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆమె ఆదేశించారు. అలాగే తగు జాగ్రత్తలు తీసుకోవాలని మూడు సచివాలయ సిబ్బంది ప్రజల వద్దకు వెళ్లి తగు జాగ్రత్తలు చెప్పాలన్నారు. అవసరం నిమిత్తమే ఇంటి బయటికి రావాలని సర్పంచ్ సూచించారు. మంచినీళ్ల సరఫరా, వైద్యం అందుబాటులో, కరెంటు జనరేటర్లు, లోతట్టు ప్రాంతాల్లోని కాలువలు క్లీనింగ్, చెట్లు మరియు కరెంటు పోల్లు విపత్తు జరిగితే జెసిబిలను అన్ని సమకూర్చుకొని ఉండాలని సచివాలయం సిబ్బందికి సర్పంచ్ ఉషారాణి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, పంచాయతీ ఈవో రమేష్ గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల అధికారుల సూచనలను పాటించాలి

- రాష్ట్ర జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్

**కొయ్యూరు అక్టోబర్ 27 ప్రభాతవార్త**



ముంచుకొస్తున్న మోంతా తుఫాను పట్ల ఉండాల్సి న అప్రమత్తతపై అధికారులు చేస్తున్న సూచనలను ప్రజలు విధిగా పాటించాలని టిడిపి నేత, రాష్ట్ర జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ కోరారు. సోమవారం స్థానిక విలేఖరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. తుఫాన్ తీవ్రత అధికంగా ఉన్నందున ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా ముందుగానే జాగ్రత్త వహించాలన్నారు. అత్యవసర సమయాలలో తప్పా అనవసర పనులకు బయటకు రాకూడదు అన్నారు. అనూహ్య విపత్కర పరిస్థితులు సంభవించినప్పుడు జిల్లా కలెక్టర్ విడుదల చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 7780292811ను సంప్రదించాలని కోరారు. ప్రజలు తమతో పాటు తమ తోటి వారు కూడా సురక్షితంగా ఉండేలా సూచించాలన్నారు. భారీ వర్షాలతో ప్రమాదం సుమీ నేతల హెచ్చరిమోంతా తుఫాను వలన కురిసే భారీ వర్షాల కారణంగా అశ్రద్ధగా ఉంటే ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చుల మంగ తల్లి, మండల సామాజిక కార్యకర్త సురేష్ పట్నాయక్, కోఫో కాన్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ బాకూరు పాండురాజు వేరువేరు ప్రకటనల ద్వారా కోరారు.

## ఉప్పొంగి ప్రవహిస్తున్న సీలేరు నది

**మోతుగూడెం, ప్రభాతవార్త**



మొంధా తుపాన్ ప్రభావం అల్లూరిసీతరామరాజు జిల్లా లో వర్షాభావం నెలకొనటంతో రిజర్వాయర్లు అన్ని నిండినవి ఒడిస్సా రాష్ట్రంలో ఉన్నా జోలాపుట్ బలిమెల పరిసర ప్రాంతాలలో ఎగువ కురిసిన బారి వర్షాలకు వరదనీరు ఉదృతంగా పెరగటం తో డోంకరాయి జలాశయం నకు 1037 అడుగుల నీటి నిల్వల సామర్థ్యానికి దాటి ప్రవహించే పరిస్థితి నెలకొనటంతో 1035 అడుగుల నిటిమట్టన్ని మెయింటెనన్స్ చెస్తూ స్థాయి దాటి వస్తున్నా ఇన్ ఫ్లో వరద నీరుని సోమవారం మధ్యహన్నం నుండి ఏడుగేట్లన ఎత్తివేసి 15 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులి వెసారు.లోతట్టు ప్రాంతాలవారిని అప్రమత్తం చెస్తు ఏపి జెన్ కొ అధికారులు సీఈ రాజారావు డిఈ బాలకృష్ణ డిఈటి వరప్రసాద్ వరద ఉదృతిపై అప్రమత్తంగా ఉంటు సంభందిత శాఖ విభాగాలవారికి సమాచారం అందిస్తున్నారు.పోల్లూరు తదితర జలపాతాలవద్దకు సీలేరు నది పిక్నిక్ స్పాట్ తదితర నీటిప్రవాహ ప్రదేశాలకు పర్యాటకులను గ్రామస్తులను ప్రవేశానికి సందర్శనను నిలిపివేసారు. అటవిశాఖ, రెవిన్యు పంచాయితి తదితర అధికారులు మరియు పోలీసు విభాగం ఎస్సై సాదిక్ తన సిబ్బందితో మొంధా తుపాన్ ప్రభావం నుండి ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా పర్యవేక్షిస్తున్నారు.

## పోలీసుల విధుల గురించి విద్యార్థులకు అవగాహన

**రంపచోడవరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ పర్యవేక్షణలో రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సన్యాసినాయుడు ఆధ్వర్యంలో సోమవారం నాడు రంపచోడవరం పోలీస్‌స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో ఉన్న ఆయుధాల పనితీరు గురించి అదే విధంగా మహిళలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయు విధానం, పోలీస్ కమ్యూనికేషన్ విధానం పోలీస్‌స్టేషన్లో నిర్వహించే వివిధ రికార్డ్స్ గురించి వివరించడం జరిగింది.

## శ్రీ సోమనాధేశ్వరుడు స్వామికి నాగ భరణం, కిరీటం బహుజరణ

**పాడేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ శ్రీ శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప స్వామి ఆలయం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు వద్ద శ్రీ సోమనాధేశ్వరుడు స్వామికి నాగ భరణం, కిరీటం అయ్యప్ప కిరాణా శ్రీనివాస్ రావు రమణి దంపతులు మరియు ఇత్తడి దీపం కుందులు గోకాడ రాజ నాగేంద్ర వెంకటలక్ష్మి దంపతులు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావుకి ఆలయంలో సోమవారం అందజేశారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి కి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ రోబ్బి రాము, ప్రచార కార్యదర్శి హోటల్ వర్మ,కోశాధికారి ఆదిత్య,దాము, కమిటీ సభ్యులు సత్తిబాబు, కుసుమ, సన్యాసిరావు, కార్ నాయుడు,అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ సమీపిస్తోంది.. జాగ్రత్తగా ఉండండి, సురక్షితంగా ఉండండి!

- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం రాత్రికి "మొంథా తుఫాన్"గా బలపడనుంది. దీని ప్రభావంతో అక్టోబర్ 28, 29 తేదీలలో అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకూ - పాడేరు - చింతపల్లి - లాంబసింగి - రంపచోడవరం ప్రాంతాల్లో భారీ వర్షాలు మరియు బలమైన ఈదురుగాలులు వీసే అవకాశం ఉందనీ కావునా ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్: పేర్కొన్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు సూచనలు: దయచేసి ఇంట్లోనే సురక్షితంగా ఉండండి. తుఫాన్ సమయంలో ఇంటి బయటకు రావద్దు. చెట్లు, విద్యుత్ తీగల దగ్గర నిలవకండి. ప్రభుత్వ అధికారులు ఇచ్చే సూచనలు తప్పక పాటించండి. వర్షం లేదా గాలి ఎక్కువగా ఉన్నప్పుడు ఘాట్ రోడ్లపై ప్రయాణం చేయవద్దు. గర్భిణీ స్త్రీలు మరియు చిన్న పిల్లలు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని కోరడమైనది జాగ్రత్తే జీవ రక్షణ: ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని మనవి. ప్రభుత్వ సూచనలు పాటించండి – మీ భద్రత మీ చేతుల్లోనే ఉందనీ కిడారి శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేసారు.

## ముంథ తుఫాన్ ముందస్తు చర్యలు చేపట్టాలి..

**గూడెం కొత్త వీధి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



"ముంథా" తుఫాన్ కారణంగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాలు వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడెం కొత్తవీధి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణబాబు ప్రజలను కోరారు. మండలంలో వరదలు, కొండ చర్యలు, విరిగిపడే ప్రాంతాలను గుర్తించి ఆస్తి ,ప్రాణ నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు .తుఫాను ముందు తర్వాత చేపట్టవలసిన చర్యలు గురించి చర్చించి ప్రమాదకరం వాగులు, కాలువలు పొంగే ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. కొండ చర్యలు, విరిగిన చెట్లను తొలగించడంలో మరియు విద్యుత్ సమస్యలు క్లియర్ చేయడం వంటి వాటిపై ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చామని మండల పరిధిలోని తోకరాయి,చట్టపల్లి,అగ్రహారం వంటి గ్రామాల్లో గత సంవత్సరం జరిగిన సంఘటనల దృశ్య ముందస్తు చర్యలు ముమ్మరం చేయాల్సిందిగా పేర్కొన్నారు. ఎస్ ఐ సురేష్ మాట్లాడుతూ ఏ విధమైన ప్రమాదం జరగకుండా ముందస్తు అవగాహన కల్పిస్తున్నామని ఎటువంటి ప్రమాదకర సంఘటనలు జరిగిన పోలీసువారికి సంప్రదించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఏ.ఈ జ్యోతి బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ కళ్యాణ్ రామ్ ,ఇరిగేషన్ ఏ.ఈ మరియు విద్యా,వైద్య, ఆర్.అండ్.బి, ఫారెస్ట్ శాఖల మండల స్థాయి ఉద్యోగులు మరియు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## సైక్లోన్ నేపథ్యంలో ప్రజలు ప్రమాదాలకు గురై గుండె ఆగిపోయిన..

- గ్యాస్ సిలిండర్ ఫైర్ ఆక్సిడెంట్ నివారణ పై ప్రజల్లో అవగాహన

**పాడేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



సోమవారం సాయంత్రం పాడేరు, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో అల్లూరి జిల్లా ఎస్పీ, అమిత్ బర్థర్ ఆదేశాల మేరకు పాడేరు డిఎస్పీ సహబాజ్ అహ్మద్,పాడేరు సిఐ దీనబంధు ఆధ్వర్యంలో పాడేరు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ సిబ్బంది, అగ్నిమాపక వారి సహకారంతో రానున్న సైక్లోన్ నేపథ్యంలో ప్రజలు ప్రమాదాలకు గురై గుండె ఆగిపోయిన సందర్భాలలో సిపీఆర్ విధానం ద్వారా పెద్దలకు మరియు పిల్లలకు మరల శ్వాస పునరుద్ధరించే విధానం గురించి మెడికల్ కాలేజ్ డాక్టర్స్ డెమో ఇవ్వడం జరిగింది. అలాగే ప్రమాదానికి గురైన బాధితులను అంబులెన్స్ ద్వారా సిబ్బంది తరలించే విధానం గురించి మరియు ఫైర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు ముఖ్యంగా గ్యాస్ సిలిండర్ ఫైర్ ఆక్సిడెంట్ జరిగినప్పుడు గ్యాస్ సిలిండర్ నుండి వచ్చే మంటలను ఏ విధంగా ఆపాలి మరియు వరదల్లో చిక్కుకుపోయిన, నీటిలో మునిగిపోయిన బాధితులను ఏ విధంగా రక్షించాలి అనే విషయాలపై డెమో ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాడేరు ఫైర్ స్టేషన్ కి సంబంధించిన డిఎఫ్ఓ బి.లక్ష్మణ స్వామి, సిబ్బంది జి. లక్ష్మణరావు, ఎల్. బాలకృష్ణ,బి వెంకటేష్ వరహాలు రాజు తదితరులు మరియు పాడేరు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ కి సంబంధించిన డాక్టర్లు ఎర్రయ్య, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఐద్వా మండల మహాసభను జయప్రదం చేయండి : ఎంపిపి లక్ష్మీ

**వి.ఆర్.పురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఐద్వా) మండల మహాసభలకు ఆర్థిక చేయుతను అందించి, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఎంపిపి కారం.లక్ష్మి పిలుపు నిచ్చారు. త్వరలో మండల కేంద్రం రేఖపల్లిలో ఐద్వా మండల మహాసభ జరుగనున్న నేపద్యంలో, సోమవారం ఆ సంఘం మహిళలు ఎంపిపి లక్ష్మి ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. విరాళాల సేకరణకు వెళ్ళిన ఐద్వా మహిళలకు చిరు వ్యాపారులు, పుర ప్రముఖులు సాదరంగా ఆహ్వానించి, మహాసభలకు తమ వంతుగా విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షులు మడివి.శ్రీదేవి, పంకు.భవాని, శాంత, కుమారి, మీన, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మ్నొథా తుఫాన్ కారణంగా ప్రజలు జాగ్రత్త వహించాలి

- గూడెం కొత్త వీధి సర్పంచ్ కె.సుభద్ర

**గూడెంకొత్త వీధి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



ముంథా తుఫాన్ కారణంగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడెం కొత్తవీధి సర్పంచ్ కె.సుభద్ర ప్రజలను కోరారు. తుఫాన్ కారణంగా వరదలు, కొండ చర్యలు విరిగిపడే ప్రాంతాలలో నివసించే గ్రామస్తులను సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లవలసిందిగా కోరారు. అలాగే తుఫాను కారణంగా చేపట్టవలసిన చర్యలను యుద్ధ ప్రాతికపదన చేపడతామని గ్రామస్తులు ఎవరు చింతించనవసరం లేదని వివరించారు.

## ప్రమాదకర వాగులను డిప్యూటీ కలెక్టర్ పరిశీలన

- బిసి వసతి గృహ విద్యార్థులు తరలింపు

**రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త**



తుపాన్ ప్రభావంలో పొంగే వాగులను సోమవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ మండలస్థాయి అధికారులతో కలిసి చూసారు. నెల్లిమెట్ల వాగు, ఎర్రంపాడు, సుబ్బంపాడు ప్రాంతాల్లో వాగులను పరిశీలించారు. వాగులు పొంగి ప్రవహిస్తే తీసుకోవాల్సి న చర్యలపై చర్చించారు. దూసరపాములో శిదిలా వస్థకు చేరిన అంగన్వాడీ భవనాన్ని చూసారు. రాజవొమ్మంగి పిహెచ్ సిని తనిఖీ చేసి బర్త్ వెయిటింగ్ హాలు, రోగులువార్డు చూసి మందులు వివరాలను అడిగి తెలుసుకొన్నారు. రాజవొమ్మంగి బి. సి. వసతి గృహ భవనాల పరిస్థితి రీత్యా కళాశాల, పాఠశాలల్లో చదివే విద్యార్థులను తుపాన్ తగ్గేవరకూ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ( తాళ్లపాలెం )కు మార్పు చేయించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు, తహసీల్దారు సత్యనారాయణ, యం. ఇ. ఓ లు సత్యనారాయణదొర, సూరయ్యరెడ్డి, రాజవొమ్మంగి ఎస్. ఐ. శివకుమార్, బి. సి వెల్ఫెర్ ఆఫీసర్ విజయ్ కుమార్, సిఆర్పి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రెండు పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్ ల్లో సోమవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాలు జరిగాయి. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ లో జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో సి. ఐ. గౌరీశంకర్ అధ్యక్షతన ఎస్. ఐ శివకుమార్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓపెన్ హౌస్ గురించి విద్యార్థులకు ఎస్. ఐ వివరించారు పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బంది ఎవరు ఇటువంటి ఉద్యోగాలు చేస్తారో వివరించారు, ఫిర్యాదులు రిసెప్షన్ కౌంటర్ ద్వారా స్వీకరించి సదరు ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయన్నారు పోలీస్ స్టేషన్లో ఆయుధాలు ఏ సందర్భాలలో ఉపయోగిస్తారని వివరించారు. ఆయుధాలను విద్యార్థులకు చూపించారు విహెచ్ఎఫ్ సెట్ ద్వారా ఏ విధంగా సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలో విద్యార్థులకు వివరించారు, అనంతరం అరెస్టు చేసిన నేరస్థులును ఉంచే లాకప్ సెల్ లను చూపించారు. జడ్డంగి పోలీస్ స్టేషన్ లో జెడ్.పి పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్. ఐ చినబాబు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్‌లో ఉండే పత్రాలు, ఆయుధాల గురించి వివరంగా తెలిపారు. అలాగే డయిల్ 100, 112 సేవల గురించి వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎస్.ఐ.చినబాబు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## పి.హెచ్.సిల్లో విధులకు సిద్ధమైనవైద్యులు

**పాడేరు / రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో గల 64 పి. హెచ్.సిలో పనిచేస్తున్న 105 మంది వైద్యులు 20 రోజులు పాటు సమ్మెలో ఉన్నారు. ఏజెన్సీ ప్రాంత పి. హెచ్. సి ల్లో పని చేస్తున్న వైద్యులకు ప్రమోషన్లు, అలవెన్స్ లు, 104 వైద్య సేవలకు ఇవ్వాల్సి న బకాయిలు ఇలా పలు సమస్యలపై సమ్మె, నిరాహరదీక్షలు చేయగా ప్రభుత్వం జరిపిన చర్చలకు అంగీకరించారు. పి. హెచ్. సి ల్లో విధుల్లోకి చేరుతున్నట్లుగా అల్లూరిజిల్లా వైద్యాధికారి కృష్ణమూర్తి నాయక్‌ను సోమవారం పాడేరులో కలిసి రిపోర్టు ఇచ్చారు. మంగళవారం నుండి విధుల్లోకి యదావిధిగా ప్రజలకు వైద్య సేవలను అందించ నున్నారు. 22 మండలాల వైద్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు లబ్ధిదారులు రాకుండా తెలియజేయండి: పి.డి.జాన్సీబాయి పడాల్

**పాడేరు / రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త**



మెండా తుపాన్ వల్ల మూడు రోజులు జిల్లాలో గల 3, 314 అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు రాకుండా తెలుపాలని జిల్లా పి. డి. జాన్సీబాయి పడాల్ సోమవారం సి. డి. పి. ఓ లకు ఆదేశాలను జారీ చేశారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అంగన్వాడీ కేంద్రాల్లో యధావిధిగా విధులకు హాజరు కావాలన్నారు. ప్రసవాలకు సిద్ధంగా ఉన్న గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రులకు తరలింపుకు సహకరించాలన్నారు. సి డి. పి. ఓ లు, సూపర్ వైజర్స్ కేటాయించిన సచివాలయాల్లో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో స్థాకు, భవనాల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంగన్వాడీ వర్కర్స్ పరిశీలించాలన్నారు. లబ్ధిదారులకు పాలు ఇచ్చి నమోదు చేయాలన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/27/2025 11:26 PM Page 1






## తుఫాను ప్రభావంతో రాంబిల్లి మండల ముంపు గ్రామాలు పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**ఎలమంచిలి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

నియోజకవర్గం రాంపల్లి మండలంలోని తుఫానుకు నింపుకు గురయ్యే గ్రామాలు, ప్రమాదకర కల్వర్టను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోమవారం మాజీ మండల పార్టీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు ,అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేవిసుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ,రానున్న మూడు రోజులు చాలా కీలకమైనవి అని తుఫాను ప్రభావంతో దెబ్బతినే కల్వర్టులను, శారదా నది గట్లను, పటిష్టపరచాలని అధికారులను ఆదేశించారు. శారదా నది పరివాహక ప్రాంతాలైన నారాయణపురం, మురకాడ, కట్టు బోలు, మగ్రిపాలెం, గ్రామాలను, పరిశీలించి అధికారులను అప్రమత్తం చేయడం జరిగింది. తుఫాన్ కారణంగా, గ్రామాల్లో ప్రజలకు కానీ, పశువులకు కానీ, ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎటువంటి విపత్కర పరిస్థితులను అయినా ఎదుర్కోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నివేళలా నేను, మండలాధికారులు, అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారు, కావున ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండల ఎమ్మార్వో, ఎంపీడిఓ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, హౌసింగ్ డిపార్ట్మెంట్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం.. అమ్మవారికి బోనాలు సమర్పణ.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని అమలాపురం గ్రామంలో కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్స వం సోమవారం ఘనంగా నిర్వహించారు. మొదటి వార్షికోత్స వం సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఘనంగా అమ్మవారిని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ వార్షికోత్స వ సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం లో భాగంగా గ్రామాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకుని, అమ్మవారి ప్రసాదాలు స్వీకరించారు.

## అమ్మవారిని దర్శించుకున్న వైకాపా రాష్ట్ర నేత "వీసం"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని అమలాపురంలో నిర్వహించిన కనకమాలక్ష్మి ఆలయ మొదటి వార్షికోత్స వం సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ సోమవారం ఉదయం దర్శించుకున్నారు గోత్రనామాలతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆయనతోపాటు తల్లా భార్గవ్ దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## తీర ప్రాంత గ్రామాల్లో నిల్వచేసిన బియ్యం



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మొంథా తూఫాన్ సందర్బంగా ముందస్తు చర్యల్లో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, సీఎస్ డిటిల పర్యవేక్షణలో ఆయా రేషన్ డిపోలో గ్రామస్తులకు ముందస్తుగా అవసరమైన బియ్యం నిల్వ చేశారు. ఈ మేరకు తుఫాన్ తీర ప్రాంతపు రేషన్ డీలర్స్ రాజయ్యపేట గ్రామ పంచాయతీ సచివాలయంలో రైస్ నిల్వలను అధికారులు క్షుణ్ణంగా సోమవారం పరిశీలించారు. ఎవరికైనా అత్యవసరమైతే తక్షణమే బియ్యం అందజేయాలని ఆదేశించారు. డీలర్లు గంగరాజు, కాసులమ్మ ఉన్నారు.

## తుఫాన్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**మాకవరపాలెం అక్టోబర్ 27 ప్రభాతవార్త**

తుఫాను కారణంగా విద్యార్థులు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని పీహెచ్సి వైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. ఈమెకు సోమవారం మండలంలోని భీమబోయినపాలెంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్య తనిఖీలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు అందజేశారు. తుఫాన్ ప్రభావంతో బయటకు వెళ్లే పరిస్థితి లేనందున అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న సమీప విలేజ్ క్లినిక్ సమాచారం అందజేయాలని డాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులకు తెలియజేశారు. తుఫాను ప్రభావం మూడు రోజులు విద్యార్థులు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. అదేవిధంగా భీమబోయినపాలెం విలేజ్ హెల్త్ క్లినిక్ లో రోగులకు పరీక్ష నిర్వహించి మందులు చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి త్రివేణి, ఎంఎల్ హెచ్ పి సుధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**మాకవరపాలెం, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ఈమెకు సోమవారం మండలంలోని పైడిపాల జంక్షన్లో ఉన్న శ్రీశ్రీశ్రీ ఉమావామలింగేశ్వర స్వామి ఆలయంతోపాటు, పీపీ అగ్రహారంలో వెంచేసిన అమృతేశ్వర ఆలయం, గిడుతూరులో గంగాధరేశ్వర ఆలయాలు భక్తులు దర్శించుకున్నారు. కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో సోమవారం తెల్లవారు జాము మూడు గంటల నుంచి దేవదేవునికి అభిషేకాల ప్రారంభించారు. వామలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు దొరబాబు స్వామి భక్తుల తాకిడిని ముందే గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేశారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఆలయానికి వచ్చే మహిళా భక్తులకు దశలు వారీగా శివార్చన కార్యక్రమాలను దొరబాబు స్వామి నిర్వహించారు. శివపార్వతులకు ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో వచ్చే మొదటి సోమవారానికి భక్తులు ప్రత్యేక పూజల నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగానే ఈరోజు తెల్లవారుజాము నుంచే భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి మహాశివునికి అభిషేకాలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దొరబాబు స్వామి భక్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. తుపాను ప్రభావంతో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్న భక్తులు లెక్కచేయకుండా శివనామస్మరణతో శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గంటా శ్రీనివాసరావును కలిసిన "తోట, కొయ్య".!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావును విశాఖపట్నంలోని తన స్వగృహంలో ఆదివారం సాయంత్రం రాష్ట్ర మాజీ టెక్నాలజీ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు తోట నగేష్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలు గంటా శ్రీనివాసరావు తో మాట్లాడారు.

## తుఫాను ప్రాంతాల్లో పర్యటించిన టిడిపి నాయకులు



**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ముందస్తు చర్యలో భాగంగా తీరప్రాంతాల్లో తుఫాను విషయంలో అప్రమత్తంగా ప్రతి ఒక్కరు ఉండాలని కోరుతూ సోమవారం టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,జిల్లా పార్టీ నాయకులు కురుందాసు నూకరాజు తదితరులు అమలాపురం, జి. జగన్నాథపురం, డిఎల్ పురం తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పలు సూచన చేశారు. అవసరమైతే తుఫాను భవనాలను ఉపయోగించుకోవాలని ,ఏ ఒక్కరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెంకటేష్ పలువురికి సూచించారు. ఆయనతోపాటు ఎరుపల్లి అప్పలరాజు, సత్తిబాబు ,వంకా సూరిబాబు,శివాజీ ,మోస గోవిందు ఉన్నారు.

## రామచంద్ర యాదవ్‌ని కలిసిన యాదవ సంఘం నాయకులు



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని రాజయ్యపేట పర్యటనకు సోమవారం వచ్చి నబి.సి. వై పార్టీ అధినేత, రాష్ట్ర అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ని నక్కపల్లిలో యాదవ సంఘం నాయకులు మర్యాదపూర్వక కలిశారు. ఆయన కలిసిన వారిలో యలమంచిలి చంద్రరావు, ప్రకాష్, గోవిందరావు, కుమార్, గిరిబాబు, జి .గోవిందు తదితరులు ఉన్నారు.

## వైసిపి కోటి సంతకాల సేకరణలో.. మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

**గొలుగొండ అక్టోబర్ 27, ప్రభాతవార్త**



ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ సిహెచ్ ఎర్రవరంలో పాల్గొన్నారు. మాకవరపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న ప్రభుత్వం మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేయొద్దంటూ నియోజకవర్గంలో అన్ని మండలాల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం వైసిపి చేపట్టింది. ఈ సందర్భంగా సి హెచ్ ఆర్ వారంలో మండల పార్టీ అధ్యక్షుడు కొరుప్రోలు ఫణి శాంతారం ముఖ్య కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఓటమి ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి ప్రైవేట్ పరం చేసి ప్రజా ఆరోగ్యాన్ని అమ్ముకునేందుకు చూస్తుందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్కు నివేదించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో గ్రామాల్లో సంతకాల సేకరణ ముమ్మరంగా సాగుతుందన్నారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారని అది కప్పిపుచ్చే అందుకే పెట్టుబడులు వేట అంటూ దేశాలు పట్టుకు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం లింగంపేట సర్పంచ్ తోకల సంతోష్ సంతోష్ తండ్రి ఇటీవలే మరణించడంతో లింగంపేటలో సంతోష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు జిల్లా కార్గవర్గ సభ్యులు మండల అనుబంధ విభాగ అధ్యక్షులు ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో ఉమ్మడి విశాఖ జిల్లాకు బంగారు పతకాలు

- విశాఖకు ఓవరల్ చాంపియన్ షిప్ 3వ స్థానం,బంగారు 8 రజతం 3,కాంస్య పతకాలు 1

**చోడవరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త**




ఈ నెల 25, 26 వ తేదీల లో అనంతపురం లో జయమ ణమ్మ ఇండోర్ కళ్యాణ మండపంలో 42 వ జూనియర్ రాష్ట్ర స్థాయి తైక్వాండో క్యొరుగి,15 వ ఫూమ్ సే తైక్వాండో పోటిలు నిర్వహించారు. ఈ పోటిలలో ఉమ్మడి విశాఖ జిల్లా క్రీడాకారులు బంగారు, రజతం, కాంస్య పతకాలు సాధించారు. విశాఖ జిల్లా చోడవరం కు చెందిన క్రీడాకారులు ఫూమ్ సే డివిజన్ లో మింద్రాన హేమ శ్రీ 2 బంగారు,ఫూమ్ సే అండ్ క్యొరుగి అండర్ 45 కెజి లడివిజన్ లలో గుడ్డేటి శశివర్దన్ కుమార్ బంగారు,రజతం,కాంస్య పతకాలు సాధించారు. అలాగే ఆరిలోవ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు గండి రిషీత ఫూమ్ సే డివిజన్ లో 2 బంగారు, క్యొరుగి అండర్ 42 కెజి ల డివిజన్ లో రజత పతకాలు సాధించగా, అల్లూరి జిల్లా జి మాడుగుల కస్తూరభా గాంది స్కూల్ కి చెందిన విద్యార్థులు క్యొరుగి అండర్ 46, 49 కెజి ల డివిజన్ లో పి ప్రవల్లిక సత్య వేణి,వి దివ్య లు బంగారు పతకాలు, 44 కెజి లో కె గోవిందమ్మలు కాంస్య పతకాలు సాధించారు. అలాగే విశాఖ కు ఓవరల్ చాంపియన్ షిప్ 3వ స్థానం లభించింది. బంగారు పతకాలు సాదించిన క్రీడాకారులు ఈ నెల 31 నుండి వచ్చే నెల 2వ తేది వరకు బెంగుళూరు లో జరగ బోయే జూనియర్ జాతీయ స్థాయి పోటిలకు ఎంపిక అయ్యారు.ఎంపికైన క్రీడాకారులను, పతకాలు సాధించిన క్రీడాకారులను, అలాగే సీనియర్ కోచ్ కె ప్రదీప్ కుమార్, అల్లూరి కోచ్ రాజేష్, కోచ్ గండి శేఖర్ బాబు, రీఫరీ అండ్ జిల్లా అసోసియేషన్ ట్రెజర్రర్ చవల చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరి కొండపల్లి సూర్య, గోపాల్, చిట్టిబాబు ల ను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్,ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు టి హర్ష వర్ధన్ ప్రసాద్, అభినందనలు తెలియజేశారని, ఉమ్మడి విశాఖ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ తెలిపారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పథకాలు సాధించిన పతంజలి యోగ కేంద్రం విద్యార్థులు

**చోడవరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

ఈనెల 25 26 తేదీలో విశాఖపట్నం సిఎంఆర్ ఫంక్షన్ హాల్లో విశాఖపట్నం యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పథకాల పంట పండించారు. 8 నుండి 14 ఏళ్ల బాలికల విభాగంలో ఓ. వర్షిని యాదవ్ రెండవ స్థానం, ఎం. దైవజ్ఞ నాలుగువ స్థానం, బాలురు విభాగంలో ఓ శ్యాం ప్రసాద్ యాదవ్ ఏడువ స్థానం, 14 నుండి 18 సంవత్సరాలు బాలికల విభాగంలో పి. వెన్నెల శ్రీ మొదటి స్థానం, 14 నుండి 18 సంవత్సరాలు బాలుర విభాగంలో జి. లయ వర్ధన్ రెండవ స్థానం, పి. పవన్ కుమార్ మూడో స్థానం సాధించారన్నారు. అలాగే 18 నుండి 24 సంవత్సరాల బాలికల విభాగంలో పి. జ్యోతిక మొదటి స్థానం, ఎం. శ్రీహిత మూడో స్థానం,14 నుండి 28 సంవత్సరాల స్త్రీలు విభాగంలో బి. అనూష మూడువ స్థానం , 30 నుండి 40 సంవత్సరాల పురుషుల విభాగంలో కె ప్రసాద్ మొదటి స్థానం,సంతోష్ నాలుగువ స్థానం , వి. రాజా ఏడువ స్థానం ఇక 30 నుండి 40 స్త్రీలు విభాగంలో మూడువ స్థానం సాధించి ఈ సంవత్సరం డిసెంబర్ లో 27 28 29 తేదీల్లో బాపట్ల లో జరగబోయే జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్టు చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు.ఈ విజేతలను పతంజలి శిక్షణ కేంద్రం చైర్మన్ పసుమర్తి అశోక్,ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, డాక్టర్ బంగారు కృష్ణ, రెడ్డి అప్పారావు,రవితేజ, యోగ టీచర్స్ బోగవెల్లి గణేష్, కోట్టాపు హరి కిరణ్,భరిణికాల మోహన్ కుమార్ యోగ కేంద్ర సభ్యులు చోడవరం ప్రముఖులు అభినందించారు.



## ఎట్టకేలకు స్పందించిన దేవాదాయ శాఖ ఆలయ హుండీకి సీల్



**అనకాపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

అలసత్వానికి మారు పేరైన దేవాదాయ శాఖ ఎట్టకేలకు కోర్టు జోక్యంతో అయిష్టంగా కదిలింది. మునగపాక మండలం, మల్లవరం గ్రామంలో గల శ్రీ దక్షిణ కాశీ విశ్వేశ్వరుని ఆలయంలో ఈ ఏడాది జూలై 26న దొంగతనం జరిగింది. కొంతమంది ముసుగు వేసుకున్న దొంగలు ఆలయంలో ప్రవేశించి హుండీ పగులగొట్టి సొమ్ము దొంగిలించుకుపోయారు. ఈ విషయమై వార్త దినపత్రికలో జూలై 28 న " శివునికే శఠగోపం హుండీ సొమ్ము చోరీ " శీర్షికన కథనం వెలువడింది. పత్రికలో కథనం వెలువడినప్పటికీ దేవాదాయ శాఖ అధికారులలో చలనం లేదు. దీంతో జరిగిన ఘటనపై గ్రామంలో కొందరు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా స్పందన కనిపించకపోవడంతో ఫిర్యాదుదారులు వార్త దినపత్రిక కథనంతో పాటు పీజీఆర్ ఎస్ లో చేసిన ఫిర్యాదును జత చేసి లోకాయుక్తను ఆశ్రయించారు. లోకాయుక్త నుంచి దేవాదాయ శాఖ కమిషనర్ కు నోటీసులు అందడంతో కదలిక వచ్చింది. దేవాదాయ శాఖ జిల్లా అధికారిణి సుధారాణి ఆదేశాల మేరకు ఎండోమెంట్ ఇన్ స్పెక్టర్ కుమార్ గ్రామంలోని శివాలయం కు వెళ్లి హుండీకి సీల్ వేసారు. సదరు ఎండోమెంట్ ఇన్ స్పెక్టర్ ను కార్తీకమాసం పూర్తి అయ్యేవరకూ ఇన్చార్జి గా నియమించారు. ఇంతవరకూ బాగానే ఉంది. జూలై లో దొంగతనం జరిగితే ఈరోజు వరకూ దేవాదాయ శాఖ అధికారులు పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు ? దోషులను ఎందుకు వెనకేసుకువస్తున్నారో తెలియాల్సి ఉంది. ఈ విషయమై లోకాయుక్త కు ఏ విధంగా నివేదిక ఇస్తారో వేచిచూడాలి.

## సుదర్శన కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నేత "కొప్పిశెట్టి"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

టిడిపి సీనియర్ నాయకులు జల్లూరి సుదర్శన్ కుటుంబాన్ని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ సోమవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో సుదర్శన్ మృతి చెందిన విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న వెంకటేష్ మండలంలోని జి. జగన్నాథపురం లో ఉన్న తన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి చెప్పి పార్టీ మీకు అండగా ఉంటుందని వెంకటేష్ చెప్పారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు దార్ల కృష్ణ,జిల్లా పార్టీ నాయ కులు కురం దాసు నూకరాజు, వైబోయిన వెంకటరమణ, నాణేపల్లి రాఘవులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా క్వాజా బాబా దర్గా శంకుస్థాపన.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

సోమవారం మండలం లోని బోదుగల్లం పంచాయతీ పరిధిలో గల రామకృష్ణ పురం లో అజ్మీర్ క్వాజా బాబా దర్గా శంకుస్థాపన కార్యక్రమం కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నక్కపల్లి మండల టీడీపీ అధ్యక్షులు లక్ష్మణరావు, బోదుగల్లం సర్పంచ్ మున్నిషా బేగం, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తుఫాన్ హెచ్చరికలతో ముందస్తు చర్యలు చేపట్టిన అధికారులు..

- పలు ప్రాంతాలలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పర్యటన..



**ఎలమంచిలి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

స్పెషలాఫీసర్ ప్రసాద్ పర్యవేక్షణలో సోమవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో తాసిల్దార్ వరహాలు, ఎంపీడీవో కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలలో గ్రామాలలో అధికారులు ఏఏ చర్యలు చేపట్టారు తుఫాను ఎదుర్కొనేందుకు ఎలా సిద్ధమయ్యారన్న విషయాన్ని స్పెషలాఫీసర్ ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ, ఎమ్మార్వో తో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. మండలంలో ఏఏ ప్రాంతాలు తుఫానుకు ఇబ్బంది గురవుతాయో వాటిని తెలుసుకొని అక్కడ పూర్తిస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. ఆరోగ్యశాఖ అధికారులతో తక్షణం అందరూ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మండలంలోని సామలింగపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ వారిని తుఫాన్ సందర్భంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల పర్యటనలు



**నక్కపల్లి, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహ మూర్తి, డిప్యూటీ ఎంపీడీవో కే చలపతిరావులు సంబంధిత సచివాలయ సిబ్బంది, పంచాయతీ, రెవిన్యూ కార్యదర్శులతో కలిసి పర్యటిస్తున్నారు. మండలంలోని రాజయ్యపేటలో పాటు ఎన్. నరసాపురం, అమలాపురం, డిఎల్ పురం, బోయపాడు, పెద్ద తీనార్ల ,చిన్నతీనర్ల, బంగారమ్మ పేట, మూలపర్ర ప్రాంతాల్లో పర్యటించడంతోపాటు మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దు సముద్ర వడ్డుకి అసలు వెళ్ళవద్దని సూచించారు. ఆయా గ్రామాల్లో ఉన్న తుఫాన్ సెంటర్లను పరిశీలించి గ్రామస్థాయి సచివాలయ సిబ్బందికి ఆయా తుఫాన్ సెంటర్లో వద్ద ఏర్పాటుచేసిన బాధ్యులకు తగు సూచనలు చేశారు. గ్రామాల్లో తుఫాను ప్రభావంతో పెద్ద ఎత్తున గాలులు ఉంటాయని ,ముందస్తు చర్యలో భాగంగా పలుచోట్ల ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు. అమలాపురం శివారు మూలపర్ర తోపాటు రాజయ్యపేట వద్ద ఉన్న ఉప్పుటేరును పరిశీలించారు. అన్ని గ్రామాల్లో అవసరమైన మంచినీటిని సిద్ధం చేసుకోవాలని, రేషన్ డిపోలో బియ్యం నిల్వ ఉంచేటట్లు చూసుకోవాలని తాసిల్దార్, ఎంపీడీవో సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు తక్షణమే సమాచారం అందజేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలని కోరారు.



వారితోపాటు డిప్యూటీ తాసిల్దార్ నారాయణరావు, కార్యదర్శులు పివిసి రాజశేఖర్, సత్యం, మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు ,కిరణ్, చిన్నమనాయుడు తదితరులు ఉన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/27/2025 11:26 PM Page 1



## గ్రామాల్లో తుఫాన్‌పై విస్తృతంగా హెచ్చరికలు

**గొలుగొండ అక్టోబర్ 27, ప్రభాతవార్త**



తుఫాన్ ప్రభావంతో మోస్తారుగా ప్రారంభమైన వర్షాలు విస్తృతమయ్యాయి. సోమవారం ఉదయం నుండి చిన్నపాటి జల్లులుగా మొందా తుఫాను ప్రారంభమై సాయంత్రానికి అధికమైంది. సోమవారం ఉదయం నుండి గ్రామాల్లో అధికారులు విస్తృతంగా తుఫాను హెచ్చరికలు సిబ్బందిచే జారీ చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పురాతన ఇల్లు, మట్టి ఇల్లు, హోర్డింగ్లు, గడ్డలు వాగులకు దూరంగా ఉండాలని సూచించారు. సురక్షిత ప్రాంతాలను ఎన్నుకోవాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు కూడా చేసిందని తెలిపారు. అత్యవసర సమయమైన ఇటువంటి పరిస్థితుల్లోనైనా మండల అధికారులకు సమాచారం ఇవ్వాలని పోలీస్, రెవెన్యూ, మండల అభివృద్ధి అధికారులు ప్రజలకు తెలియజేస్తున్నారు. తుఫాను తీవ్రత మంగళవారం నుండి మరింత అధికమవుతుందని తీరం దాటే వరకు ప్రజలు ఎవరు అత్యవసర సేవలకు తప్ప బయట తిరగవద్దని హెచ్చరిస్తున్నారు. ఎప్పటికీ అన్ని గ్రామాల్లో దండోరా, మైఖల్ ద్వారా తెలియజేశారు. మండల కేంద్రంలోని అన్ని అధికారులు,శాఖల సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## చోడవరం రోడ్ల పునర్నిర్మాణానికి
## ఆప్ నిరవధిక రీలే నిరాహార దీక్షలు ప్రారంభం

**చోడవరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గంలోని ప్రజల ప్రాణాలను తీస్తున్న అద్వాన్న రోడ్ల పరిస్థితిపై ప్రభుత్వాన్ని మేల్కొలిపేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిరవధిక రీలే నిరాహార దీక్షలు చోడవరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రారంభమైంది. న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కామిరెడ్డి వెంకట్రావు ప్రతినిధులకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు వెంకన్నపాలెం – చోడవరంమాడుగుల – పాడేరు – రోలుగుంట మార్గం లో ఉన్న రహదారులు పూర్తిగా ధ్వంసమై రోడ్లపై చెరువులు ఏర్పడినంత స్థాయికి చేరుకున్నాయి. ఈ రహదారుల కారణంగా రోజూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మరెందరో కాళ్లు , చేతులు విరగకొట్టుకుంటూ శాశ్వతంగా వికలాంగులుగా మారుతున్నారు. ఆసుపత్రులకు వెళ్లే అంబులెన్స్‌లు కూడా ఈ గుంతల రోడ్లలో వెళ్ళలేక ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గ్రామాల మధ్య రవాణా స్తంభించిపోవడంతో విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.ఈ నిరవధిక రీలే నిరాహార దీక్షను అనకాపల్లి జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ్‌బాబు చోడవరం ఆప్ ఇన్‌చార్జ్ వేగి మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రాధ్యక్షులు శీర రమేష్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ షీతల్ మదన్, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్ పావన్ కుమార్, కాంగ్రెస్ మడుగుల ఇన్‌చార్జ్ పడాల కొండలరావు, ఎమ్ నారాయణరావు, అప్పలభక్తుల త్రినాథరావు తదితరులు పాల్గొనగా, చోడవరం పరిసర ప్రాంతాల నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే రహదారుల పునర్నిర్మాణం చేపట్టి, ప్రజల జీవన భద్రతకు బాధ్యత వహించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజల పక్షాన నిలబడి, ప్రజల ప్రాణాలను రక్షించేందుకు నిరంతర పోరాటం కొనసాగిస్తుందని పార్టీ రాష్ట్ర నాయకత్వం స్పష్టం చేసింది.

## వర్షపు నీరుని తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని వేంపాడు గ్రామంలో తుఫాను కారణంగా వీధుల్లో ఎటువంటి మురుగునీరు నిల్వ లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులు సర్పంచ్ ,ఎంపీటీసీ సభ్యులు దగ్గరుండి వీధుల్లో పర్యటించి ఎక్కడ వర్షం నీరు తోపాటు మురుగునీరు రోడ్లపైకి రాకుండా చర్యలు దగ్గరుండి చేపడుతున్నారు. ఈ మేరకు గ్రామంలో సర్పంచ్ కుమారుడు ఏడిద సూర్యనారాయణ, ఎంపీటీసీకుంచే మధు, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లా రాంబాబు, కాండ్రకోట చిన్ని,అల్లు నాగసూరి, స్కూల్ కమిటీ చైర్మన్ కమిడి బాబురావు,కమ్మిళ శివరామకృష్ణన్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 8, 9 జరిగే ఆశ వర్కర్ల యూనియన్ రాష్ట్ర మహాసభలు

**నర్సీపట్నం,అక్టోబర్ 27,ప్రభాతవార్త**



నవంబర్ 8, 9 తేదీల్లో అనకాపల్లిలో ఆశ వర్కర్ల యూనియన్(సీఐటీయు) రాష్ట్ర మహా సభలు జరగనున్నాయని యూనియన్ జిల్లా కార్యదర్శి వజ్రపు సత్యవతి తెలిపారు. నర్సీ పట్నం సిఐటీయూ కార్యాలయంలో సోమ వారం ఈ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ 26 జిల్లాల నుండి 300 మంది ఆశ కార్యకర్తలు, జిల్లా నాయకులు మహాసభకు హాజరుకానున్నారన్నారు. ఈ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు దిశ నిర్దేశం చేయనున్నారన్నారు. ఆశా కార్యకర్తలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని, కనీస వేతనాలు అమలు కావడం లేదని, గత ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెరగక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వచ్చే జీవితంలో అధిక భాగం ప్రయాణాలకే ఖర్చు పెట్టాల్సి వస్తుందని వాపోయారు. పని భారం విపరీతంగా పెరిగిందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా కార్యకర్తలను పెంచాలని, రాజకీయ జోక్యాన్ని నివారించాలని రాజకీయ వేధింపులు ఎక్కువవుతున్నాయని వీటిని అరికట్టాలని, ఆశా వర్కర్లకు భద్రత కల్పించాలని రానున్న కాలంలో మరిన్ని పోరాటాలు రూపొందించుకొనుటకు జరుగు ఈ మహాసభను ప్రజలందరూ ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సత్యవతి, జిల్లా ఆఫీస్ బేరర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన...
## ఎట్టకేలకు కదిలిన జీవీఎంసీ అధికారులు
## గ్రౌండ్‌ను శుభ్రం చేసిన శానిటేషన్ సిబ్బంది

**అనకాపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



ఎట్టకేలకు వార్త కథనంపై జీవీఎంసీ అధికారులు స్పందించారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో దీపావళి పండుగ సందర్భంగా 44 స్టాల్స్ ఏర్పాటు చేసి బాణాసంచా విక్రయాలు జరిపారు. ఈ సందర్భంగా గ్రౌండ్ అంతటా ప్లాస్టిక్ కవర్లు, కాగితాలు, చెత్తా చెదారంతో అధ్వాన్నంగా మారింది. ఉదయం, సాయంత్రం నడక సాగించే వాకర్స్, యువత క్రీడలకు తీవ్ర అంతరాయం కలగడం, జీవీఎంసీ అధికారులకు మొర పెట్టుకున్నా ఉపయోగం లేకపోయింది. బాణాసంచా విక్రయాల ద్వారా లక్షలాది రూపాయల ఆదాయం పొందిన జీవీఎంసీ గ్రౌండ్ ను నిర్లక్ష్యంగా విడిచిపెట్టడం తో సోమవారం వార్త దినపత్రిక లో " లక్షలు మింగారు గాలికొదిలేశారు" శీర్షిక కథనం వెలువడింది. ఈ కథనానికి స్పందించిన జీవీఎంసీ కమిషనర్ చక్రవర్తి గ్రౌండ్ ను శుభ్రం చేయాలంటూ శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది గ్రౌండ్ ను శుభ్రం చేయడంతో వాకర్స్, యువత హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయులు అత్యవసర సేవలకు అందుబాటులో ఉండాలి:యం.ఇ.ఓ

**రాజవొమ్మంగి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



తుఫాన్ నేపథ్యంలో ఉపాధ్యాయులు విధులను నిర్వహిస్తున్న గ్రామాల్లో అత్యవసర సేవలకు అందుబాటులో ఉండాలని యం. ఇ. ఓ. కె. సత్యనారాయణ దొర ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యంఇఓ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు అపార్ ఐ. డి. ముఖ్యమని అన్నారు. ఐ. డి లేకపోతే వెంటనే చేయించాలన్నారు. 100 యాక్షన్ ప్లాన్ కూడా అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో యం. ఇ. ఓ లు కె. వి. సత్యనారాయణదొర, బి. సూరయ్యరెడ్డి, హెచ్. యం. లు ఆదిలక్ష్మి, రమేష్ బాబు, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది సుజాత, ఉష, ఏసుబాబు పాల్గొన్నారు.

## పేటలో తుఫాను షెల్టర్లను పరిశీలించిన ఆర్డీవో వివి రమణ

- పట్టణంలో 5 తుఫాన్ పునరావాస కేంద్రాల ఏర్పాటు

**పాయకరావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**





బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాను ప్రభావం కారణంగా మండల కేంద్రం పాయకరావుపేటలో ఏర్పాటుచేసిన ఐదు పునరావాస కేంద్రాలను నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ మండల స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. తీవ్రమవుతున్న మొంథా తుఫాను ప్రమాదం నేపథ్యంలో సోమవారం సాయంత్రం ఆయన స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి (సర్వ శిక్షా అభియాన్ పిఓ) జయ ప్రకాష్,పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్ప న్న సహా సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన తుఫాన్ షెల్టర్ జోన్లను పరిశీలించారు. పట్టణంలో గ లఇంద్ర కాలనీలో గ లప్రభుత్వ ఉన్నత పాఠశాల,కనోస ఇంగ్లీష్ మీడియం పాఠశాల, సమయమంతుల రెడ్డిఉన్నత పాఠశాల, మంగళవారం రోడ్ లో గల జడ్పీ బాలిక ఉన్నత పాఠశాల సహా పట్టణంలోని శ్రీ పాండురంగస్వామి వారి కళ్యాణ మండపం తదితర పునరావాస కేంద్రాలలో వున్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆర్డిఓ వివి రమణ,తహసిల్దార్ మహేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి జయప్రకాష్ సహ సిబ్బంది పునరావాస కేంద్రాలకు తరలించి ననిర్వాసితులకు బోజనాలు సహ వసతి నివాసం తదితర ఏర్పాట్లను పరిశీలించారు.

## తుఫాను ప్రభావిత గ్రామాల్లో తహశీల్దారు సుడిగాలి పర్యటన

**పాయకరావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**





సముద్ర తీరంలో అల్ప పీడన ద్రోణి కారణంగా ఏర్పడిన మొంథా తుఫాను ప్రభావంతో మండలంలోని 11 తీర ప్రాంత గ్రామాల్లో స్థానిక తహసీల్దార్ ఎస్ఏ మహేశ్వ రరావు మండల స్థాయిఈ అధికారులతో కలిసి సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మండల ప్రత్యేక అధికారి జయప్రకాష్, ఎంపీడీవో పి.విజయలక్ష్మి సహా పలు విభాగాల సిబ్బందితో కలిసి ఆయన కుమారపురం, గజపతినగరం, రత్నయ్యపేట,పాల్మన్ పేట, కొర్లయ్య పేట, పెంటకోట, రాజయ్యపేట మత్స్యకార గ్రామాల్లో ఉన్న తుఫాను షెల్టర్లను పరిశీలించిన మీదట అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. ఆ తర్వాత ఆయన మండల స్థాయి అధికారులతో కలిసి వెంకటనగరం, రాజానగరం,రాజవరం, ఈదటం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస్ కేంద్రాలను పరిశీలించారు. ఇందులో భాగంగా మండలంలోని సముద్రతీరానికి వెళ్లి నతహసిల్దార్ మహేశ్వర రావు మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యం తదితర కీలక అంశాల గురించి అక్కడ గల మత్యకారులతో చర్చించిన మీదట తీవ్రరూపం దాల్చనున్న తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు,పెను గాలులు వీచే ప్రమాదం పొంచి ఉండటంతో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు సలహాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ టి.త్రినాథ్,మెరైన్ సహ పోలీస్ విభాగం సిబ్బంది సహ మత్స్యకారులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...సి.ఐ కనప రాజు

**ఏటపాక, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



తుఫాన్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సి.ఐ కనప రాజు సోమవారం పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తుఫాన్ ప్రభావం తో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా, ఏదైనా ఆపద సంభవిస్తే ప్రజలు ఏవిధంగా స్పందించాలి అని అలాగే తద్వారా పోలీస్ ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఏవిధంగా స్పందిస్తారు అనే అంశాలు పై పరిధిలోని నెల్లి పాక గ్రామం లో జుళి పురం లో శబరి బ్రిడ్జి వద్ద మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.తుఫాన్ సందర్భంగా ప్రజలకు సహాయ సహకారాలు అందించుట కొరకు కావలసిన యంత్ర సామాగ్రి కూడా ఏర్పాటు చేసుకొని, ప్రజలకు మేము వున్నాం అనేవిధంగా వాటిని ప్రదర్శించడమైనది. ఈ కార్యక్రమం లో ఎస్సై అప్పల రాజు,పోలీస్ ఆరోగ్య శాఖ విద్యుత్ తదితర శాఖల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిపీసి తరహాలో పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ అమలు చర్యలు

*- గ్రీన్ ఎనర్జీ అనివార్యమైన అవసరం*


*- 400 మంది ప్రత్యేక్షంగా 3వేల మందికి పరోక్ష ఉపాధి*

*- ఎన్‌ఆర్‌ఈడిసిఏపీ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, జనరల్ మేనేజర్ శ్రీనివాస్*

**పాడేరు,అక్టోబర్27, ప్రభాతవార్త**



ప్రాతిపదిక పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్(పీఎస్ పి) ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క ఆవశ్యకత,ఈ ప్రాంతంలో గ్రీన్ ఎనర్జీ యొక్క అనివార్యమైన అవసరం గురించి అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టరేట్‌లో (పాడేరు) సోమవారం ఆంధ్ర ప్రదేశ్ నూతన మరియు పునరుత్పాదక శక్తి అభివృద్ధి సం స్థ(ఎన్‌ఆర్‌ఈడిసిఏపీ) మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు,జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,జాయింట్ కలెక్టర మరియు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ, అరకు లోయ, అనంతగిరి మరియు హుకుంపేట తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ (పీఎస్పి) ప్రాజెక్ట్ యొక్క ఆవశ్యకత, ఈ ప్రాంతంలో గ్రీన్ ఎనర్జీ యొక్క అనివార్యమైన అవసరాలు గురించి చర్చించారు. ప్రస్తుత జిఓ గుజ్జిలి మరియు చిట్టంవలస లోని రెండు (పీఎస్పి) ప్రాజెక్టుల గురించి మాట్లాడుతుందన్నారు. ఈ ప్రాజెక్టు 116 ఎకరాల అటవీ భూమి, 1302 ఎకరాల అటవీయేతర భూమిని ప్రభావితం చేస్తుందన్నారు. ప్రభావిత గ్రామాలు దూదికొండ, భీమవరం మరియు కుసుంవలస. ముంపు ప్రాంతం 304 ఎకరాలకే పరిమితం అవుతుందన్నారు. ఇందులో దూదికొండ (12 గుడిసెలు), ముశ్రీగూడ (52 గుడిసెలు), చిప్పపల్లి, డంబ్రిగూడ మరియు మజ్జివలస ఉన్నాయనీ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు,జనరల్ మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. తంగళగూడ, కొగువలస, అడ్డుమండ, శంకుపర్తి, దామపర్తి వంటి ఇతర గ్రామాలు, ప్రభావితమవుతాయని భయపడు తున్న ఏవైనా ఇతర గ్రామాలు ప్రాజెక్ట్ పరిధి పైన పేర్కొన్న పరిధికే పరిమితం అని హామీ ఇవ్వవచ్చనీ వారు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి 400 మంది ప్రత్యక్ష ఉపాధిని మరియు దాదాపు 3000మంది పరోక్ష ఉపాధిని కల్పిస్తాయని భావిస్తున్నా మన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ ప్రభుత్వ సంస్థ ఏండి స్పష్టం చేశారు. ఇందులో పాల్గొన్న ప్రైవేట్ కంపెనీలు నిర్మాణం, నిర్వహణ ఏజెన్సీలలో మాత్రమే నిమగ్నమై ఉన్నందున ఈ ప్రాజెక్ట్ నిబంధన 1/70కి అనుగుణంగా ఉందన్నారు. అలాగే దీనిని పునరుద్ఘాటించడానికి జిఓకు అవసరమైన మార్పులు చేయాలని సిఫార్సు చేయబడిందనీ ఆంధ్ర ప్రదేశ్ నూతన మరియు పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ ఏండి కమలాకర్ బాబు,జిఎం శ్రీనివాస్ తెలిపారు. భూగర్భ పైప్‌లైన్‌తో పాటు సమాంతర తాగునీటి పైప్‌లైన్ కోసం ఒక ప్రణాళికను రూపొందించడంపై చర్చలు జరిగిందన్నారు. దీని వలన ప్రభావితమైన అన్ని గ్రామాలు మరియు చుట్టుపక్కల గ్రామాలకు పైపుల ద్వారా తాగునీటిని అందించవచ్చన్నారు. ఎగువ జలాశయం, దిగువ జలాశయాలను అనుసంధానించే పైపులైన్ల అమరికను పూర్తి చేయడానికి మరియు ప్రాంతం యొక్క ముంపు ప్రభావిత నివాసాలను సరిగ్గా అంచనా వేయడానికి సర్వే చేయవలసి ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్ స్థానిక ప్రాంత అభివృద్ధిని తీసుకువస్తుందనీ ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఉదాహరణకు సిసి రోడ్లు,టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్, ఆరోగ్య క్లినిక్‌లు, కమ్యూనిటీ హాళ్లు మరియు రవాణా సౌకర్యాల ద్వారా కనెక్టివిటీ. పాఠశాల భవనాలు, నైపుణ్య అభివృద్ధి సంస్థలు, యువత శిక్షణా కేంద్రాలు వంటి విద్యా సౌకర్యాలు ఈ ప్రాజెక్టులో కూడా ఉన్నాయన్నారు.ఈ ప్రాజెక్ట్ పీ ఎస్ యు ల వలె ఎన్ టి పీ సి తరహాలో అమలు చేయబడుతుందన్నారు.ఈ ప్రాజెక్ట్ సరైన సామాజిక పర్యావరణ ప్రభావ అంచనా (ఎస్‌ఈఐఎ) తర్వాత తీసుకోబడుతుందన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ అర్ అండ్ అర్ చట్టం పరిధిలో సురక్షితమైన సకాలంలో పునరావాసం మరియు పునరావాసం ఉండేలా చేస్తుందనీ ఆంధ్ర ప్రదేశ్ నూతన పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ ఏండి కమలాకర్ బాబు, జిఎం శ్రీనివాస్ పేర్కొన్నారు.






## మొంథా తుఫాన్ ప్రభావంతో
## జిల్లాలో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తం

- 24 గంటలు అందుబాటులో పిహెచ్సిలు
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్

**పాడేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పరిధిలో నేటి నుంచి మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న వైద్యాధికారులు, సి.హెచ్.ఓ లు, ఆరోగ్య విస్తరణ అధికారులు మరియు ఆరోగ్య పర్య వేక్షకులు మరియు క్షేత్ర స్థాయి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ ఆదేశించారు.జిల్లా పరిధి సమ్మె బాట పట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు 105 మంది సోమవారం విధులలో చేరడం జరిగిందని పి.హెచ్.సి లలో అన్ని వేళల అందుబాటులో ఉంటూ శాఖాపరమైన సేవలను పటిష్టంగా అమలుపరచాలని, ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు వైద్యాదికారులకు, వైద్య సిబ్బందికి వ్యక్తిగత సెలవులను రద్దుచేసినట్టు డా. డి కృష్ణమూర్తి నాయక్ స్పష్టం జేశారు. జిల్లాలో మొంథా తుఫాన్ కారణంగా బారీ వర్షాలు, బలమైన గాలులు వీచే ప్రభావం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో 24 గంటలు మూడు షిఫ్ట్ లను ప్రణాళిక ద్వార ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుచేయడం జరిగిందని వీటి ద్వార అత్యవసర వైద్యం అవసరమైన చోటకు తక్షణమే తరలివెళ్లి వైద్య సహాయం కొరకు వేచిఉన్న వారికి తగిన సేవలు ఏర్పాట్లు చేయడం జరుగునని మరియు వైద్యాధికారి పర్యావేక్షణ ద్వార కమేండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తూ తక్షణ వైద్య సేవలకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. ముందస్తు చర్యలుగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా ఫార్మసిస్ట్ లు చూసుకోవాలని సూచించారు. కాన్పునకు సిద్దంగా ఉన్న గర్భిణిలను సుఖ ప్రసవాల కోసం బర్త్ వెయిటింగ్ హాల్‌కి తక్షణమే తరలించాలని, గర్భిణి స్త్రీలు, బాలింతలు, శిశువులు, అత్యంతర ప్రమాదకర కేసులను గుర్తించి సురక్షిత ప్రదేశంలో బద్రంగా ఉండునట్లు చర్యలు తీసుకోవాలని తన అన్నారు. అవసరమైన గ్రామాలలో వైద్య శిభిరాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాక్సిన్ల బద్రత కోరకు విధ్యుత్ సరపర అంతరాయంనకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అవసరమైన చోట అంబులెన్స్ సౌకర్యాలు మరియు బోట్ క్లీనిక్ లను ఏర్పాట్లు చేయవలసిందిగా సూచించారు. 108 అంబులెన్స్ లు మరియు ఐ.టి.డి.ఏ అంబులెన్స్ ల ద్వార ఈరోజు మొత్తం 92 మంది గర్భిణీలను మరియు రోగులను తరలించి వైద్య సేవలను అందించడం జరిగింది. వారిలో మొదటి ప్రససవం కొరకు ఉన్న గర్భిణిలు, ప్రమాదకర గర్భిణి లు మరియు సుఖ ప్రసవం కొరకు వేచిఉన్నవారు మొత్తం 75 మందిని సమీప ఆసుపత్రులకు తరలించడం జరిగిందన్నారు.పై ఆదేశాలను నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు జిల్లా క్షయ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం కమేండ్ కంట్రోల్ రూమ్ వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ ఎమ్మెల్యే శిరీషా దేవి పర్యటన

**కూనవరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



కూనవరం మండలంలో ఈనెల 31వ తేదీన పర్యటించనున్న రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి పర్యటన అనివార్య కారణాల వల్ల వాయిదా పడటం జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. మండలంలో తదుపరి ఎమ్మెల్యే పర్యటన వివరాలు త్వరలోనే తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే తాను స్వయంగా తెలిపినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమా మహేశ్వరరావు, పారి సోమయ్య, బూత్ ఇన్చార్జి ఎడ్ల రాంబాబు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఎడ్ల జగన్నాథం, మండల నాయకులు నాచుపల్లి వెంకటేశ్వర్లు, స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షులు హెచ్. రవి, పుట్టి ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి

**రంపచోడవరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త**




రంపచోడవరం మండల పరిధి లో ప్రతి పంచాయతీ, ప్రతి గ్రామం లోని సమస్యల పరిష్కారం పై ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతామని 19 పంచాయతీల గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్సులు, కార్యకర్తల సమావేశం లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్ హామీ ఇచ్చారు. ఇకపై ప్రతి పంచాయతీ లోని అన్ని గ్రామాలు సందర్శించి స్థానిక సమస్యలు తెలుసుకోవడం, వీలైనంత త్వరగా వాటిని పరిష్కారించేందుకు కృషి చేస్తామని అన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అన్ని పంచాయతీల్లోని కార్యకర్తలు వారి గ్రామసమస్యలు తెలియ చేసి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశం లో క్లస్టర్ ఇంచార్జి కారం సింహాచలం, పార్టీ మండల కార్యదర్శి నాగన్న దొర,ఎంపీటీసీ కూరా రమణమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మ్నొధా తుఫాన్ కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలి...!

- మండల వ్యవసాయాధికారిణి సిహెచ్ దేవి

**కూనవరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



మ్నొధా తుఫాన్ కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా పంటలు వేసిన పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి సిహెచ్ దేవి పేర్కొన్నారు. కూనవరం మండలం చిన్నార్కూర్ పంచాయతీ పరిధిలోని పంట పొలాలను ఆమె సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడారు. వరి పంట దుబ్బు దశలో ఉన్నప్పుడు పొలంలో నిల్వ ఉన్న నీటిని బయటకు తొలగించి పై పాటుగా ఎకరానికి యూరియా 20 కిలోలు, పొటాష్ 15 కిలోలు, పంట ఎదుగుదల కోసం చల్లాలి అని ఆమె పేర్కొన్నారు.తెగుళ్ల నివారణకు ఎకరానికి (పోపికొనజోల్ ట్రిల్ట్ ) 200 ఎంఎల్ స్ప్రే చేయాలనీ ఆమె తెలిపారు.అలాగే రైతులకు పలు విషయాలను వెల్లడించారు. ఈ పర్యటనలో అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మణ్ మరియు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదకర నివాసాల్లో ఉండకుండా చూడండి

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్

**రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త**



తుపాన్ ప్రభావంలో భాగంలో గ్రామాల్లో ప్రమాదకర గృహాల్లో నివాసాలు లేకుండా చూడాలని క్షేత్రస్థాయి ఉద్యోగులకు మండల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో తుపాన్ పై అన్ని శాఖల అధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ మండలంలో పెదగర్రంగి, జి. కొత్తపల్లి, వాతంగి, ఎర్రంపాడు, నెల్లిమెట్ల, శాంతినగర్, అప్పలరాజుపేట సమీపంలో వాగుల వద్ద ప్రత్యేకంగా కాపలా విధులను నిర్వహించాలన్నారు. ప్రజలకు అత్యవసర పరిస్థితులు,వైద్య సేవలకోసం ఇబ్బందులు పడకుండా అన్ని గ్రామాలకు వారికి ఫోన్ నంబర్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు, తహసీల్దారు సత్యనారాయణ, యం.ఇ.ఓలు సత్యనారాయణదొర, సూరయ్య రెడ్డి, మండల అధికారులు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఏపీ మార్క్ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు

భోగాపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి మొత్తాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ మార్క్ ఫెడ్ ఛైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జ్ కర్రోతు బంగారురాజు అన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు ఆరుగురు బాధితులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 6,47,054 రూపాయల చెక్కులను మండలంలోని పోలిపల్లిలో తన స్వగృహం వద్ద సోమవారంలబ్ధిదారులకు బంగారు చేతుల మీదుగా అందజేశారు. పేదల సంక్షేమం కోసం తమ కోటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. పేద రోగులకు సీఎం సహాయనిధి అందించడం ద్వారా వారి కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నామని అన్నారు. టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు అకిరి ప్రసాద రావు, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, ఏఎంసి డైరెక్టర్ మొంగం మోహనరావు,వెంకటరమణ, గుంపాం మాజీ సర్పంచ్ కొత్తకోట వెంకటరమణ పాల్గొన్నారు.

## మోతా తుఫాన్ ప్రభావం : భోగాపురం తీర పర్యటన చేసిన కలెక్టర్, ఎస్పీ

విజయనగరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మోతా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో, విజయనగరం జిల్లా కలెక్టర్ రామ సుందర రెడ్డి, జిల్లా ఎస్పీ దామోదర్ భోగాపురం మండలంలోని ముక్కాం సముద్ర తీరం వద్ద పర్యటించారు. ఈ సందర్భంగా వారు తీరప్రాంత పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. మత్స్యకారులు ఎటువంటి పరిస్థితుల్లో నూ సముద్రంలోకి వెళ్లకూడదని హెచ్చరించారు. తుఫాన్ ప్రభావం సమయంలో ప్రభుత్వం అందించే సహా యక చర్యలు, రక్షణ ఏర్పాట్లు గురించి వివరించారు. మత్స్యకారులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పిన అధికా రులు, ప్రజల భద్రత కోసం అన్ని విభాగాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. తీరప్రాంత ప్రజలు అప్రమ త్తంగా ఉండి అధికారుల సూచనలను పాటించాలని సూచించారు. తుఫాన్ ప్రభావం తగ్గేవరకు తీరప్రాంత ప్రజలు జాగ్రత్తలు పాటించాలంటూ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్తీకంలో ఎంతో మహిమం - పంచముఖి శివలింగం

సాలూరు అక్టోబర్ 27 ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో పురాతన ప్రాచీనమైన మహిమగల పంచముఖేశ్వరుని శివలింగం దర్శనం కోసం 41 రోజుల కఠోర మండలదీక్ష మాలధరించిన స్వాములు ఇంకా భక్తులు అలాగే మహిళలు తెల్లవారు జామునుండే బారులు తీరారు. కార్తీకమాసం మొదటి సోమవారం సందర్బంగా పరమేశ్వరుని శివలింగం దర్శించి పాలు, ఆవునెయ్యి, తేనె, టెంకాయాలతో అభిషేకం చేసి తరించారు.పంచముఖి శివలింగం ఎదురుగా ఉన్న ద్వజస్తంభం దగ్గర పసుపు కుంకుమతో పూజలుచేసి కార్తీకదీపాలు మహిళలు వెలిగించారు. అంతేకాకుండా కార్తీక మాసంలో ఎంతో చరిత్ర మహిమ కలిగిన ఐదు ముఖములతో ఉన్న శివలింగాన్ని దర్శించుకంటే తమపాపాలు తొలగిపోతాయని కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. కార్తీకంలో నెలరోజులు పంచముఖేశ్వరుని ఆలయానికి వెళ్లి శివలింగం దర్శంచుకొని తమని చల్లగా చూడాలని భక్తులు ఆ శివునికి వేడుకుంటారు.

## ఘనంగా కార్తీక శోభ..

చీపురుపల్లి అక్టోబర్ 27, ప్రభాతవార్త

కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా చీపురు పల్లి పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలా డాయి. పట్టణంలోని ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంతో పాటు బాలికల ప్రభుత్వ హైస్కూల్ వద్ద, అగ్రహారం వంగపల్లి పేట ప్రాంతాల్లో కార్తీక సోమవారం పూజలునిర్వహించారు. ముంత తుఫాన్ నేపథ్యంలో అధికారులు హెచ్చరికలు జరుపుతున్నప్పటికీ భక్తులు పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

## తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### అవగాహనకు మాక్ డ్రిల్ నిర్వహణ

పార్వతీపురం,అక్టోబర్27, ప్రభాతవార్త

తఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో ముందస్తు చర్యల్లో బాగంగా సీతానగరం పి.హెచ్.సీ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అత్యవసర సమయాల్లో అవసరమైన మందులు, ఐవి ఇంజక్షన్లు, పాముకాటు చికిత్సకు ఏఎస్వి ఇంజక్షన్ల లభ్యతపై తనిఖీ చేశారు. సైక్లోన్ విపత్తుల సందర్భాలలో అత్యవసర చికిత్సా నిర్వహణ విధానంపై అవగాహన కొరకు మాక్ డ్రిల్‌ను నిర్వహించారు.జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్ మోహనరావు, డిపిఎంఓ డా.పిఎల్. రఘుకుమార్, వైద్యాధికారి డా.ఉషారాణి, సిహెచ్ఓ ఎస్.వి రమణ, సూపర్వైజర్స్ రవణమ్మ,భవాని,గోపాల్ నాయుడు,వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారు మ్రోగిన శివాలయాలు

దత్తిరాజేరు అక్టోబర్ 27 ప్రభాతవార్త

కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మండలంలోని దత్తి పాచలవలస కోమటపల్లి ఎం లింగాలవలస దత్తిరాజేరు గ్రామాల్లో ఉన్న శివాల యాల్లో ఓం నమశ్శివాయ శంభో శంకర అంటూ భక్తులు శివాలయాల్లో కిటకిటలాడారు. తెల్లవారి నాలుగు గంటల నుండి భక్తులు క్యూలో నిలబడిపూజలు చేశారు పురోహితులు భక్తులకు గోత్రనామాలు చదివి శివునికి అభిషేకం చేసి భక్తులు తీర్థ ప్రసాదం స్వీకరించారు మధ్యాహ్నం 12 గంటలువరకు భక్తులు అభిషేకాలు చేశామన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, అక్టోబర్27,ప్రభాతవార్త

బొంథా తుఫాన్ ప్రభావం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఈసందర్భంగా సోమవారం మండలం లోని మూల బొడ్డవర గిరిజన పంచాయతీలో ఆమె పలు గ్రామాల్లో పర్యటించి ముందుగా తుఫాన్ ప్రభావంపై ప్రజలకు ముందస్తుగా పలు సూచనలు చేశారు.మూడు రోజులు పాటు తుఫాన్ ప్రభావం ఉంటుందని అత్యవసర పరిస్థితుల్లో తప్పా ఎవరూ బయటకు రావద్దని సూచించారు. మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు తాగునీరు, విద్యుత్ సరఫరా సౌకర్యాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనువాసరావు, ఎంపీడీవో సతీష్, ఎస్.కోట కోపరేటీవ్ బ్యాంకు ఛైర్మన్ జీఎస్. నాయుడు, టీడీపీ నాయకులు ఇందుకూరి శ్రీనురాజు, అధికారులు పాల్గొన్నారు.

## సేవలతోనే రోటరీ సంస్థ విశిష్ట గుర్తింపు

బొబ్బిలి అక్టోబర్ 27 ప్రభాతవార్త

సంస్థ చేస్తున్న సామాజిక సేవలు ద్వారా రోటరీ సంస్థకు సమాజంలో విశిష్ట గుర్తింపు వస్తుందని రోటరీ డిస్ట్రిక్ట్ చైర్ ట్రాక్టర్ సంజయ్ అన్నారు. సోమవారం బొబ్బిలి రోటరీ క్లబ్ సందర్శించి క్లబ్ అధ్యక్షు శ్రీహరిని రోటరీ చేస్తున్న సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నార్రై ఆస్పత్రిలో రోటరీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి సమాజ సేవ చేయాలనే సంకల్పం ఉన్న వారిని సభ్యులుగా చేర్చుకోవాలన్నారు ఈనెల 27న గోదావరి జిల్లా పాలకొల్లు రోటరీ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ఇమేజ్ సెమినార్ నిర్వహించనున్నానని తప్పక రోటరీ సభ్యులు పాల్గొనాలని సూచించారు రోటరీ జిల్లా అధ్యక్షులు జేసీ రాజ్ మాట్లాడుతూ రోటరీ ఆత్రేయంలో చేస్తున్న కార్యక్రమాలను వారికి వివరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజయ్ను దుస్థాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సిసింద్రీ శ్రీనివాస్ రాంప్రసాద్ రామకృష్ణ శివకాంతులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 70 మంది నేత్ర రోగులకు పరీక్షలు

గరివిడి అక్టోబర్,27 ప్రభాతవార్త

విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ నేతృత్వం, మాజీ ఎంపీపీ పైల బలరాం ఆధ్వర్యంలో మండలంలోని కాపు శంబాం గ్రామంలో సోమవారం జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 70 మంది నేత్ర రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 20 మంది నేత్ర రోగులకు క్యాటరాక్ట్ ఆపరేషన్‌లకు విశాఖపట్నం తరలించారు. కాపు శంబాం, కొండ శంబాం, అప్పన్నవలస, బి.జె.పాలెం గ్రామాలకు చెందిన నేత్ర రోగులు శిబిరానికి హాజరయ్యారు. శంకర్ ఫౌండేషన్ వైద్యులు డాక్టర్ దాక్షన్,డాక్టర్ విజయకుమారి, సిబ్బంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి పైల బలరాం మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను నిరుపేద రోగులు సద్వినియోగ పరచుకోవాల న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహణ పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానికులు పలువురు పాల్గొని తమ సహకారాన్ని అందించారు.

## పద్మాపురం ఎస్టి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులను పాచిపెంట హైస్కూల్‌కు తరలించిన ఎంపీడీవో ఎమ్మార్వో

పాచిపెంట, అక్టోబర్,27 ప్రభాతవార్త

పాచిపెంట గ్రామం చివర్లో ఉన్న పద్మాపురం ఎస్టి బాలుర ఆశ్రమం పాఠశాలను సోమవారం మండల తహసిల్దార్ రవి ఎంపీడీవో బీవి జే పాత్రో ఎంఈఓ సతీష్ కుమార్ లు తుఫాన్ కారణంగా పరిశీలించారు. గిరిజన ఆశ్రమ పాఠశాల భవనం లో స్లాబ్ పెచ్చులు ఊడిపోవడంతో ముందు జాగ్రత్తగా 243 మంది ఎస్ టి బాలురు ఆశ్రమ పాఠశాల విద్యార్థులను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఈశ్వరరావుతో ఎంపీడీవో తహసిల్దార్ ఎంఈఓ చర్చించి అక్కడి నుండి విద్యార్థులు పాచిపెంట హై స్కూల్ కు తరలించారు.

## మంతా తుఫాన్ దృష్ట్యా అధికారులందరు అప్రమత్తంగా ఉండాలి

### అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దు - ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట అక్టోబర్ 27 (ప్రభాత వార్త)

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో లక్కవరపుకోట మండల అధికారులు ప్రజలు అప్రమత్తం గా ఉండాలి అని ఎమ్మెల్యే కోళ్లలలిత కుమారి సూచనలు జారీ చేశారు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో ఆమె రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందవద్దని, అధికారులు సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు మండలంలో గల ఎలక్ట్రికల్ పంచాయతీ రాజ్, పోలీస్ సిబ్బంది ఇతర విభాగాల అధికారులందరుఒకరితో ఒకరు సమన్వయం చేసుకోవాలని ఎమ్మార్వో కి సూచించారు గొలజాం గ్రామానికి వెళ్లే రహదారిలో రోడ్డు కృంగిపోవడంతో విషయం తెలుసు కున్నా ఎమ్మెల్యే ఆర్ అండ్ బి డీఈతో మాట్లాడి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అలాగే ఎల్.కోట, కొట్యాడ, కళ్లేపల్లి గ్రామాల్లో ప్రత్యేక సహాయక ప్రాంతాలను ఏర్పాటు చేశామని తెలిపారు. లింగంపేట, కొట్యాడ తదితర గ్రామాలలో గల చెరువులకు గండి పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ శ్రీనివాస్, డీటీ సతీష్,మండల పార్టీ అధ్యక్షులు జీ ఎస్ నాయుడు,సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, మాజీ ఎంపీటీసీ పిన్నింటి రమేష్, యూనిట్ ఇంచార్జ్ అక్కిరెడ్డి వెంకట రమణ, మోపాడ కోటి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ బాధ్యతలు చేపట్టిన హరి కిరణ్

దత్తరాజేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

దత్తిరాజేరు మండలం నూతన తాసిల్దారుగా కే.హరి కిరణ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన విజయభాస్కర్ సెలవుపై వెళ్లడంతో గంట్యాడ మండలంలో హెచ్‌డిటిగా పనిచేసిన కే హరి కిరణ్ దత్తరాజేరు మండలానికి బదిలీపై వచ్చానన్నారు ఆయనకు తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది బొకేతో స్వాగతం పలికారు సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో రైతులు యొక్క రెవున్యూ సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## తుఫాన్ వలన రైతులు నష్టపోకుండా సూచనలు : ఏఓ శిరీషా

సాలూరు అక్టోబర్ 27 ప్రభాతవార్త

ముంథా తఫాన్ వలన బారీ వర్షాలు పడే అవకాశం ఉన్నం దున రైతులకు ముదుస్తుగా పలుసూచనలు చేయడం జరిగిందని ఏఓ శిరీషా స్థానిక విలేకరులకు తెలిపారు. సోమ వారం ఆమె వివరాలు ప్రకారం ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మండలంలో రానున్న రెండు రోజులలో అధిక వర్షాలకు తడిసిపోకుండా వరి, ప్రత్తి, అలాగే మొక్కజొన్న ఆడించిన గింజలను టార్పన్ లతో గాని ఏదైనా గోదాములలో రైతులు భద్రపరుచు కోవాలని చెప్పారు. అలాగే పొలాలలో ఉన్న వరి, ప్రత్తి పంటలో అధికంగా నీరు నిలబడకుండా బయటకు తొలగిం చాలని పంటను ఏ విధంగా సంరక్షించు కోవలో క్షున్నంగా వివరించారు. అంతేకాకుండా వ్యవసాయశాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రంన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కొమరాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలంలో కెమిసిల రైతు సేవా కేంద్రాన్ని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగదీశ్వరి సోమవారం ప్రారంభిం చారు. ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు సైతం రహదారులు నిర్మాణం చేపట్టడానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నరు. ఈ కార్యక్రమం మండల పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బలరాం, రాఘవేంద్రరావు, భానోజీరావు, పి హరి ప్రసాద్, బత్తిలి శ్రీనివాసరావు, జనసేన కన్వీనర్ శ్రీకర్, గార గౌరీ శంకరరావు, గోపాల కృష్ణ,అనంత, బిజెపి నాయకులు శివనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులంతా అప్రమత్తంగా ఉండాలి : సహాయ సంచాలకులు చలపతిరావు

వేపాడ అక్టోబరు 27, ప్రభాతవార్త

తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకా శం ఉన్నందున రైతులందరూ అప్రమత్తం గా ఉండాలని శృంగవరపుకోట ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.బి.చలపతిరావు కోరారు. సోమవారం వేపాడ మండలం, భర్తవానిపాలెం గ్రామంలో పశు వైద్యాధికారిణి డా.కే గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య, గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరాన్ని ఆయన సందర్శించి రైతులకు, పశు వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. మొంథా తుఫాను ప్రభావం వచ్చే 3 రోజులు ఉన్న కారణంగా పాడి రైతులు తుఫాను సమయంలో తమ పశువులు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ రైతు సేవాకేంద్రాలలో పశు సంవర్ధక సహాయకులు అందుబాటులో ఉంటూ తుఫాను సమయంలో అత్యవసర సేవలను అందించాలని, పశు నష్టం ఏమైనా జరిగితే పై అధికారులకు సకాలంలో తెలియజేయాలని ఆదేశించారు. అలాగే ఈ గ్రామంలో నిర్వహించిన శిబిరంలో 220 పశువులకు చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు పశువైద్యాధికారిణి డా.కోరాడ గాయత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గోపాలమిత్ర, పశు సంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## ఎర్ర చెరువు చప్టా గేట్లు ఎత్తివేసి ప్రమాద నివారణకు అడ్డుకట్ట వేసిన అధికారులు

### అక్రమంగా ఎత్తుపెంచిన మట్టిరోడ్డు తొలగింపు

గరివిడి అక్టోబర్,27 ప్రభాతవార్త

గరివిడి పట్టణ పరిధిలో గల ఎర్ర చెరువు నీటి ప్రవాహాన్ని పాత గరివిడి, బంగారమ్మ కాలనీల్లో కి రాకుండా అధికారులు అడ్డుకట్ట వేశారు. భారీ వర్షాలు ఎప్పుడు వచ్చినా ఎర్ర చెరువు నీటి ప్రవాహం బంగారమ్మ కాలనీ, పాత గరివిడి లను ముంచెత్తుతుండేది. ఈ స్థితిని అధిగమించేందుకు అధికారులు చేసిన ప్రయత్నం సఫలీకృతం అవడంతో ఆ ప్రాంత నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు. చీపురుపల్లి డివిజన్ ప్రత్యేక అధికారి మురళి కృష్ణ పర్యవేక్షణలో నిర్వహించిన నీటి ప్రవాహ అడ్డుకట్ట పనుల్లో గరివిడి ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ చింత బంగార్రాజు, ఇరిగేషన్ జెఈ మహేష్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన మేజిస్ట్రేట్

కురుపాం, అక్టోబర్27 ప్రభాతవార్త

కురుపాం గురుకుల పాఠశాలను కురుపాం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాసు మెజిస్ట్రేట్,కురుపాం మండల న్యాయ సేవ సమస్త చైర్మన్ జె.సౌమ్య జోస్ఫిన్ సోమవారం సందర్శించారు. ఇటీవల అనారోగ్యానికి పాలైన విద్యార్థుల కోసం ప్రిన్సిపాల్ సి.పూర్ణిమను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల వంటగది పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పట్ల ఏఎన్ఎం అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భోజనంతో వేడి నీరు అందజేయాలని ఉన్నారు. ఆమె పాటు కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు పాల్గొన్నారు.

## బీమా చెక్కు పంపిణీ

వేపాడ, అక్టోబరు 27,ప్రభాతవార్త

మండలంలోని భర్తవానిపాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన దేవుపల్లి సత్యనారాయణ భార్య దేముడమ్మకు సోమవారం 30 వేల రూపాయలు బీమా చెక్కును శృంగ వరపుకోట ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.బి.చలపతిరావు, పాల కేంద్రం అధ్యక్షులు పోతల వెంకటరమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం నాయుడుబాబు, సంఘం కార్యదర్శి ఎం వెంకటరమణ, పి జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మొంథాతుఫాన్‌పై అధికారులు అప్రమత్తంగాఉండాలి : రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్

దత్తిరాజేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

దూసుకు వస్తున్న మొందా తుఫాన్ ప్రభావంతో అన్ని శాఖా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎమ్మెస్ ఎంఇ శాఖా మంత్రి కొండ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి మాట్లాడుతూ పంచాయతీ మంత్రి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి మూడు రోజులు ఎవరికి ఎటువంటి సెలవులను ఇవ్వరాదు అన్నారు. ఎవరికి ఎటువంటి నష్టం జరగకుండా అధికారులు ఎలెక్ట్‌గా ఉండాలని మండల ప్రత్యేక టి.విమలరాణి ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ మండల పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ క్లస్టర్ ఇంచార్జ పెద్దింటి మోహన్ పాల్గొన్నారు.

## మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలో ఏఐ పాత్రపై సదస్సు ప్రారంభం

విజయనగరం, అక్టోబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి

ఎంవిజిఆర్ (అటానమస్) ఇంజనీరింగ్ కళాశాలలో "మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్ర మలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పాత్రపై "ఐదు రోజుల ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ సెషన్ సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కళాశాల (ఎంవీజీఆర్‌సి) మెకానికల్ ఇంజనీరింగ్‌శాఖ, డేటా ఇంజనీరింగ్ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, లక్ష్యం ఫ్యాకల్టీ సభ్యులను పరిశ్రమలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ రూపాంత రాత్మక ప్రభావం గురించి ఆధునిక జ్ఞానంతో సన్నద్ధం చేయడమని నిర్వాహకులు తెలిపారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.కె.రవికుమార్ పరిశ్రమలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రాధాన్యతను వివరించారు. ఆయన తర్వాత, మెకానికల్ ఇంజనీరింగ్‌శాఖ హెడ్ ప్రొ.ఎన్.రవికుమార్ ప్రసంగించారు, తయారీ రంగంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఆధారిత ఆవిష్కరణలను స్వీకరించమని ప్రేరణాత్మక ప్రసంగం ఇచ్చారు. డేటా ఇంజనీరింగ్ శాఖ హెడ్ ప్రొ.వి.జ్యోతి, తయారీ ప్రక్రియలను మెరుగుపరచడంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రాధాన్యతను వివరించారు. ప్రిన్సిపాల్ ప్రొ.వైఎంసి శేఖర్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించిన కమిటికి అభినందనలు తెలిపారు.ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.బి.శ్రీనివాస్ డా.పి. శ్రీనివాసరావు, జి.రాజేశ్, డా.జి.ప్రమోద్‌కుమార్, డి.సంతోష్ కుమార్ టి.గోవిందరావు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి...

### అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలి -అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం

విజయనగరం, అక్టోబర్ 27 (ప్రభాతవార్త ప్రతినిధి)

మొంథా తుఫాను నేపథ్యంలో పెట్టుకొని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఆయన సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తుఫాను కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. తుఫాన్‌ను ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లను సమీక్షించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. పంట నష్టం జరగకుండా రైతులకు తగిన జాగ్రత్తలు తెలియచేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే, వెంటనే పునరుద్ధరణకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. త్రాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. తుఫాను వల్ల జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించకుండా తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మంత్రికి వివరించారు.

## ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి

కొత్తవలస, అక్టోబర్ 27 (ప్రభాతవార్త)

మోంతా తుఫాన్ ప్రభావం రానున్న రెండు రోజుల్లో మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ పి. అప్పలరాజు సూచించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో సోమవారంమండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు తుఫాన్ ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.అధికారులు అందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలను కూడా అప్రమత్తత చేయాలన్నారు. అలెగా దేవాడ, వియ్యంపేట గ్రామం లో వెలుగు పి ఎం అద్వర్యోమోలో అవగాహన జరిగింది. వివిధ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## చౌకబారు విమర్శలు మానండి.. కిమిడి యువ నాయకులకు వైసీపీ స్ట్రాంగ్ హెచ్చరిక

చీపురుపల్లి అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఉన్నతమైన రాజకీయ పదవులను అలంకరించిన కుటుంబ సభ్యులుగా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడులు చౌకబారు విమర్శలు మానుకోవాలని చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్ట్రాంగ్ హెచ్చరికలు చేశారు సోమవారం చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మండలంలోని గ్రామాల వారీగా పార్టీ అధిష్టానం నియామకం జరిపిన కార్యవర్గాన్ని ఆ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు బెల్లాన వంశీ తదితరులు విలేకరులతో మాట్లాడారు. విద్యార్థి దశ నుండి కాన్వెంటలో కార్పొరేట్ కళాశాలలో చదువుకున్న కిమిడి నాగార్జునకు, కిమిడి మల్లిక్ నాయుడుకు, పేద ప్రజల కష్టాలు గుర్తుకురావన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ, 'జిల్లా పరిషత్ చైర్మన్, మజ్జి శ్రీనివాస రావు, మాజీ ఎంపీ, పిఏ.సి. మెంబర్ బెల్లాన చంద్రశేఖర్ ఆశీస్సులతో నూతనంగా నియమించిన మండల వైస్సార్ పార్టీ నూతన కార్యవర్గంనకు ఎంపిక అయిన కార్యవర్గ సభ్యులను వైస్సార్ పార్టీ కార్యాలయంలో సోమవారం అభినందించారు. రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ ధన్నాన జనార్ధన పాల్గొన్నారు.

## అధికారులు అలసత్వం చూపితే కఠిన చర్యలు : మండల స్పెషలాఫీసర్ హెచ్చరిక

రామభద్రపురం, అక్టోబరు 27,ప్రభాతవార్త

మొంధా తుఫాను పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల స్పెషలాఫీసర్ జి.ప్రశాంత్ కుమార్ తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఈ మొంథా తుఫానుపై మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుడూ ఎక్కడా పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పూరిళ్లలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని, గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ దండోరా వేయించాలని కోరారు. అలసత్వం వహించిన అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఇరిగేషన్ శాఖాధికారుల, పోలీసులుశాఖ, అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎంపీడీవో రత్నం, తహసీల్దార్ అజు రఫీ జాన్, ఎస్ఐ వెలమల ప్రసాదరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్పై చర్యలు తీసుకోవాలి

### -తెలుగుదేశం నాయకులు ఎంపీడీవోకు వినతిపత్రం

రామభద్రపురం, అక్టోబరు 27,ప్రభాతవార్త

బాధ్యతారాహిత్యం వ్యవహరిస్తున్న రామభద్రపురం సచివాలయం- 3 ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎస్.నవీన్పై చర్యలు తీసుకోవాలని తెలుగదేశం నాయకులు ఎంపీటీసీ భవిరెడ్డి చంద్ర, జనసేన నాయకుడు మహంతి ధనంజయ, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చొక్కావు రామారావులు సోమవారం మండల అభివృద్ధి అధికారి రత్నంకు ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండని ఇతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రధానమంత్రి గృహ యోజన పథకం పేర్లు నమోదు కోసం జియో ట్యాగింగ్ విషయమై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలుగు దేశం నాయకులు గొర్రె రామారావు, చింతల ఆదినారాయణ, మజ్జి తిరుపతి తదితరులు ఉన్నారు.

## ముంతా తుఫాన్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :తహశీల్దార్ హేమంత్ కుమార్

తెర్లాం,అక్టోబర్ 27, ప్రభాతవార్త

ముంతా తూఫాన్ కారణంగా రాబోవు రెండు రోజులుభారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ జి.హేమంత్ కుమార్ కోరారు. సోమవారం ఆయన పలు గ్రామాలు పర్యటించి, తుపాన్ కారణంగా నష్టం వాటిల్ల కుండా ప్రజలు ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్, త్రాగునీరు, నిత్యావసర సరుకులు సరిపడినంతగా ఉంచుకోవాలన్నారు. కాలంరాజుపేట వద్ద గల కాగేవేను ఆయన పరిశీలించారు.అనంతరం పూనువలస సచివాలయం సందర్శించి కార్యదర్శి కర్రి ప్రసాద్‌కు పలు సూచనలు ఇచ్చారు. ఏ ఒక్క ఉద్యోగికి సెలవులు లేవని తుఫాన్‌పై ప్రజలకు అవగాహన కల్పించి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

## చెల్లాపురం క్వారీ ప్రాంతాన్ని సందర్శించిన ఎంపీడీవో

మెరకముడిదాం,అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలంలో చెల్లాపురంలో అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న క్వారీ ప్రాంతాన్ని మండల అభివృద్ధి అధికారి జి.భాస్కరరావు సోమవారం సందర్శించారు. మొంథా తుఫాన్ ప్రభావంపై పరి శీలనలో భాగంగా ఈ ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం గర్భాం, బైరిపురం, మెరకముడిదం రిహాబికేషనల్ సెంటర్లను సందర్శించారు. మొంథా తుఫాన్ ముంచు కొస్తున్న తరుణంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## 200 లీటర్ల నాటు సారాతో ఇద్దరు వ్యక్తులు అరెస్టు.. ఆటో సీజ్

కురుపాం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

200 లీటర్ల నాటు సారా ఆటోతో తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల ను పట్టుకొని అరెస్ట్ చేసి, ఆటోను సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ. పి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నవోదయం 2.0 కార్యక్ర మంలో అమలులో భాగంగా కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఉన్న కురుపాం మండలంలో గల జోగిరాజు పేట గ్రామ పరిధిలో దారి కాపలా కాయగా ఆటోలో 200 లీటర్లు నాటు సారాయిను 10 కేన్లలో రవాణా చేస్తుండగా చినమేరంగి గ్రామానికి చెందిన వెలగాడ చందు, రాయిపల్లె డాక్టర్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టు చేసిన వీరిద్దరిని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ రాజశేఖర్‌పాల్గొన్నారు.

## ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి : ప్రత్యేక అధికారి రమేష్

గజపతినగరం, అక్టోబర్ 27,ప్రభాతవార్త

మొంథా తుఫాన్ ప్రభావం రానున్న రెండు రోజుల్లో మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి ఎం.రమేష్ సూచించారు స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో సోమవారం ఆయన మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన అధికారులకు తుఫాన్ ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఎంపీడీవో బి.కళ్యాణి, తాసిల్దార్ బి. రత్నకుమార్ వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి అందుబాటులో ఉండాలి : కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి

శృంగవరపుకోట,అక్టోబర్ 27,ప్రభాతవార్త

బొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రతి ఉద్యోగి ప్రజలకు అందు బాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయంలో ఆయన అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని ప్రతి అధికారి, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనువాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నందిగాం గ్రామాన్ని సందర్శించిన అధికారులు

తెర్లాం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మెంథా తుఫాను ప్రభావము వలన భారీ వర్షాలు పడే అవకాశము ఉన్నందున సోమవారం తహసీల్దార్ హేమంత్ కుమార్ ఎంపీడీఓ రేగు రాంబాబు మండలం లో నందిగాం గ్రామం విజిట్ చేయడం జరిగినిది, తుఫాన్ వల్ల నష్టం వాటిళ్ళకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఊరిలోకి వాటర్ రాకుండా ఉండేందుకు కాలువ దగ్గర ఇసుక బస్తాలను వేయించడం జరిగినది.అలాగే పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, కనీస అవసరాలు, త్రాగునీరు, తదితరులు పరిశీలించారు.

## మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### విజయనగరం జెడ్పీ ఛైర్మన్ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, అక్టోబర్ 27 (ప్రభాతవార్త ప్రతినిధి) :

మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు,నదీ పరివాహక ప్రాంత ప్రజలు, ముఖ్యంగా సముద్ర తీర ప్రాంత ప్రజలు,మత్స్యకారులు తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు ( చిన్న శ్రీను) సూచించారు. జిల్లాకు సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,రెవెన్యూ, ఇతర ప్రభుత్వ అధికార యంత్రాంగమంతా ముందస్తు చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు,సహాయ,పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు ఆసుపత్రిలో మృతి

నెల్లిమర్ల, అక్టోబర్ 27, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడి విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న నెల్లిమర్ల బైరెడ్డి వీధికి చెందిన వృద్ధుడు గిడుతూరి అప్పలనారాయణ (70) సోమవారం వేకువ జామున చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈనెల 19న సాయంత్రం నెల్లిమర్లలో రోడ్డు దాటుతుండగా గుర్ల మండలానికి చెందిన ఓ వ్యక్తి మోటార్ సైకిల్ తో అప్పలనారాయణ ను ప్రమాదవశాత్తు ఢీకొట్టారు. దీంతో గాయపడిన అప్పలనారాయణను కుటుంబీకులు తొలిత విజయనగరం ఆసుపత్రికి, అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.

## తీర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



సంతబొమ్మాళి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మొంథా తుఫాన్ ప్రభావంవల్ల మండలంలోని తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ హేమసుందర్, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ అన్నారు. మండలంలోని తీర ప్రాంత గ్రామాలను సోమవారం పర్యటించి ప్రజలకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మరువాడ, గెద్దలపాడు గ్రామాలలో మత్స్యకారులతో మాట్లాడారు. తుఫాన్ ప్రభావం వల్ల సముద్రం అల్లకల్లోలంగా ఉంటుంది. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్ళారాదని అన్నారు. దీనిపై మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు, ఏఎంసి డైరెక్టర్ సూరాడ ధనరాజు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా మత్స్యకారులు ఎవ్వరు వేటకు వెళ్లరు కనుక జీవన భృతికోసం ఈ తుఫాన్ అన్ని రోజులు నిత్యావసర సరుకులు, ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం సరఫరా చెయ్యాలని అధికారులను కోరారు. అలాగే తుఫాన్ కారణంగా మరువాడ, మేఘవారం పంచాయితీ పరిధిలో పంట పొలాలు మొత్తం నీట మునిగాయి. నీట మునిగిన పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అనంతరం తహసీల్దార్ తుఫాన్ రక్షిత భవనంను పరిశీలించి అత్యవసర సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు అన్ని సౌకర్యాలు కల్పించాలని రెవిన్యూ సిబ్బందికి తహసీల్దార్ అదేశించారు. కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఇంచార్జ్ వీఆర్వో ఎం.సాయికుమార్, మత్స్యకార సొసైటీ అధ్యకుడు గంట లోకేష్, మరువాడ మత్స్యకార నాయకులు సూరాడ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయ, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలో సైతం శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు

జలుమూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త:



సుప్రసిద్ధ దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు వర్షానికి కూడా లెక్కచేయకుండా క్యూ లైన్‌లో నిల్చుని స్వామిని దర్శించుకున్నారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా వంశధార నది తీరంలో భక్తులు స్నానాలు చేసి వేకువ జాము నుంచే స్వామిని దర్శించుకోవడానికి వచ్చారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో కె.ఏడుకొండలు తెలిపారు.

## ప్రైవేటీకరణను తక్షణమే విరమించుకోవాలి



వీరఘట్టం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

గత వైకాపా ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలన్న నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని వైకాపా సీనియర్ నాయకులు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు డిమాండ్ చేశారు.మండలంలోని తెట్టంగి గ్రామంలో సోమవారం కోటి సంతకాల సేకరణలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా వైద్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పేద, సామాజిక, మధ్య తరగతుల వారికి ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలో అందివ్వాలనే దృక్పథంతో వాటిని ఏర్పాటు చేస్తే, నేడు ప్రైవేట్ వ్యక్తులకు ధారాధాత్తం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని ప్రజలకు అవసరమైన పనులను మాత్రమే చేపట్టాలని ఆయన కూటమి ప్రభుత్వానికి సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి సతివాడ చిన్నంనాయుడు, ఉప సర్పంచ్ పొట్నూరు పరిశినాయుడు, సర్పంచ్ ప్రతినిధి ఏలియా, గ్రామ పెద్దలు, వైకాపా నేతలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, అక్టోబర్ 27 (ప్రభాతవార్త)



శ్రీకాకుళంలో ప్రఖ్యాత శివాలయంగా పేరుగాంచిన కోటేశ్వరస్వామిని సోమవారం మాజీ స్పీకర్, పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం సతీ సమేతంగా దర్శించుకున్నారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న తమ్మినేనికి ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. ఆలయ గర్భ గుడిలోకి తమ్మినేనిని తీసుకొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రయుక్తంగా తమ్మినేని దంపతులకు,ఆలయ పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు అభిషేకాలను జరిపించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను తమ్మినేని సీతారాం దంపతులకు అందజేశారు.

## తుపాన్ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కవిటి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

కవిటి మండలం ఇద్దివానిపాలెం గ్రామాన్ని తహశీల్దార్, ఎస్సైలు సందర్శించారు. మొంథా తుఫాన్ ప్రభావం సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలానే మత్స్యకారులు ఎవరు సముద్రంలో వేటకు వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు సహకారం అందించాలని కోరారు. గ్రామ ప్రజలు, పెద్దలు, కూటమి నాయకులు బాల రాజు, రామారావు నెహ్రూ, పురుషోత్తం, కృష్ణారావు, జోగారావు, త్రినాధ్, రామమూర్తి పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

సీతంపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త:



కార్తీక మొదటి సోమవారం పురస్కరించుకొని సీతంపేటలో ఉన్న శ్రీకాశీ విశ్వేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నాలుగు గంటల నుంచే క్యూలైన్‌లో భక్తులు నిల్చున్నారు. చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు.

## విరమించుకున్న థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ ధర్నా

### -ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి అరెస్టుతో రహదారిపై బైఠాయింపు



సరుబుజ్జిలి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం సమాచారం ఎవరికి తెలియపరచ కుండా సర్వే పేరుతో ఆదివాసీ గ్రామాల్లో డ్రోను ఎగరవేసిన సందర్భంగా సోమవారం సరుబుజ్జిలి మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేయుటకు ఆదివాసి సం క్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వాబ యోగి పిలుపునిచ్చారు. సమాచారం తెలిసిన డీఎస్పీ వివేకానంద పోలీస్ సిబ్బందిని మొహరించి థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వాబ యోగిని అరెస్టు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావును అంబేద్కర్ జంక్షన్ వద్ద అడ్డుకొని అరెస్టు చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. సరుబుజ్జిలి ఎస్సై బి.హైమావతి, బూర్జ ఎస్సై ఎం.ప్రవళిక మహా ధర్నాకు వెళ్తున్న ప్రజా సంఘాల నాయ కులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావును, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజ శ్వరరావును, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్‌ను, సిఐటియు సరుబుజ్జిలి మండల కన్వీనర్ ఏ.రాజును, కోకన్వీనర్ ఎస్.గోపాలరావును సరుబుజ్జిలి నాలుగు రోడ్ల కూడలిలో అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాయకుల అరెస్టు విషయం తెలిసిన



థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు సురేష్ దొర మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేర ని,ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని, ధర్నాకు వస్తున్న నాయకులను ఎక్కడికి అక్కడ నిర్బం ధించడం ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడమేనని అన్నారు. స్థానిక ఆదివాసీల తో సరుబుజ్జిలి, మదనాపురం ప్రధాన రహదారి చిగురువలస వద్ద బైఠాయింపు చేయడంతో ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం తెలిసిన వెంటనే జిల్లా డిఎస్పి వివేకానంద స్పందించి డివిజనల్ పోలీస్ సి.ఐ, ఎస్.ఐలు, సిబ్బందితో హాజరై సంప్రదింపులు చేశారు. డి.ఎస్.పి వివేకానంద మాట్లాడుతూ ప్రకృతి వైపల్యం కారణంగా తుఫాను ఉద్రిక్తతకు ఎవరూ బాధితులు కాకూడదని, మొంథా తుఫాను హెచ్చరిక ప్రజల్లో భయాందోళనలు రేపిస్తున్నాయని, ఎలాంటి ప్రమాదాలకు గురి కాకూడదని దానికి మనమే కారణమవుతామని, నిర్బంధించే నాయకులకు విడుదల చేస్తామని అందుకు ఈ ధర్నాను మీరు విరమించుకోవాలని కోరారు. దాంతో థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు సురేష్ స్థానిక ఆదివాసీలకు నచ్చజెప్పి రహదారిపై బైఠాయింపు తొలగించారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండండి



కంచిలి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

కంచిలి మండలంలో అధికారులందరూ తుఫాన్ సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ ఎం.రమేష్ కుమార్, ఎంపీడీవో వి.తిరుమలరావు కోరారు. మొంథా తుఫాన్ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆయా గ్రామాల్లో ప్రజలకు తుఫాన్ కోసం అవగాహన పరిచి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని చెప్పారు.

## హరహర మహాదేవ శంభో శంకరా!



### భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హరహర మహాదేవ శంభో శివశంకరా అంటూ శైవ క్షేత్రాలు మర్మోగాయి. సంతబొమ్మాళి ఉమా పాలేశ్వర స్వామి ఆలయంలో వేకువజాము నుంచి శివునికి పూజలు ప్రారంభమయ్యాయి. భక్తి శ్రద్ధలతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో ఉదయం నుంచి వర్షం పడుతున్నా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు రావడంతో గుడి బయట వరకు క్యూలైన్‌లో నిలబడి శివునికి పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పోలీసులు సహకారంతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతంగా పూజలు నిర్వహించారు. అలాగే కాపు గోదాయవలస శివసన్నిధి ఆలయంలో ద్వాదశ జ్యోర్లింగం, శివకోటి శివలింగ, శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలపేట ముక్తేశ్వరస్వామి ఆలయంలో, నౌపడ, బోరుభద్ర, డిజి పురం, కొల్లిపాడు, ఎన్.జగన్నాధపురం, వల్లేవలస, వడ్డివాడ తదితర గ్రామాల్లో శివాలయాలలో విశేష పూజలు నిర్వహించారు. మొదటి సోమవారం రోజున మండలం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు రావివలస తరలి వెళ్లి ఎండల మల్లికార్జున స్వామి దర్శించుకున్నారు.

## రాష్ట్ర బాలల ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు చేపట్టండి

### సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అడ్వైజర్ సీపాన గుణప్రసాద్



ఆముదాలవలస, అక్టోబర్ 27 (ప్రభాతవార్త)

సంబంధిత అధికారులు సూక్ష్మ కీటక నాశన మందులను రోడ్లపైన మురికి కాలువల్లో చల్లి విషకీటకాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అధికారులకు సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అడ్వైజర్ సీపాన గుణ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవిస్తున్న తుఫానులకు, భారీ వర్షాలకు భూగర్భ జలాలు ముఖ్యంగా నేలబావులు, గొట్టపుబావులు, నూతుల్లోనున్న నీరు కలుషితమై సూక్ష్మ కీటకాల ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రభావం 12 సంవత్సరాల లోపునున్న బాలలపై ఎక్కువగా ప్రభావం పడుతుందని ఆయన తెలిపారు. దీని ఫలితంగా జ్వరం, దగ్గు నీళ్ల విరోచనాల, వివిధ చర్మ వ్యాధులు అత్యధిక శాతం ప్రబలి బాలలపై దాడి చేస్తున్నాయని దీనిని జిల్లా ఆరోగ్య విభాగం అధికారులు గ్రామపంచాయతీలోనున్న పబ్లిక్ హెల్త్ సెంటర్‌లు, గ్రామపంచాయతీ అధికారులు యుద్ధ ప్రతిపాదిక మీద ఆదుకోవటానికి సిద్ధంగా ఉండాలని గుణప్రసాద్ పిలుపునిచ్చారు. బాలలపై దాడి చేస్తున్న వ్యాధులు నివారణకు అవసరమైన మందులు కొన్ని ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలలో లభించినందువల్ల బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని, దీని పరితంగా వ్యాధికి సంబంధంలేని రక్త పరీక్షలు మందులు ఇచ్చి కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా బాధితులను దోచుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో ప్రభుత్వ అధికారులు ఒక క్యాబిన్‌ని ఏర్పాటు చేసి ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు చేస్తున్న రక్త పరీక్షలు పైన, ఇస్తున్న మందులపైన నిఘా వేసి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలను ఉల్లంఘించి వ్యవహరిస్తున్న ప్రైవేట్ డాక్టర్ల పైన చర్యలు తీసుకుని,వారి లైసెన్సులను రద్దు చేయడానికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారికి సిఫార్సు చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం కోసం వెళ్లిన వారి పట్ల అధికారులు వివక్ష చూపటమే కాకుండా పచ్చ నోట్లు కోసం డిమాండు చేయటం మానవహక్కులకు విఘాతం కలిగిస్తుందని, డాక్టర్లుగా మీ చదువు, ఇప్పుడు చేస్తున్న ఉద్యోగం ప్రజలు కట్టిన పన్నులకేనని చెప్పారు. అటువంటి వారిపై క్రిమినల్, సివిల్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. రేపటి తరం భావిభారత పౌరులను కాపాడి దేశానికి అత్యంత భద్రతాభావం పెంచవలసిన బాధ్యత గురువుల పైన, డాక్టర్లపైన ఉందని గుణప్రసాద్ హితవు పలికారు.

## నదీ తీర ప్రాంతాలను పరిశీలించిన అధికారులు



వీరఘట్టం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :

మొంథా తుఫాన్ కారణంగా మండల శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నదీ తీర ప్రాంతాల్లో ఇక్కడ మండల స్థాయి అధికారులు పర్యటించారు. తుఫాన్ తీవ్రత అధికంగా ఉంటుందని అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దంటూ వారు సూచించారు. ముఖ్యంగా నది తీర ప్రాంతాల్లో కడకెల్ల, కిమ్మి, చిట్టపుడివలస, గడగమ్మ, పివిఆర్ పురం, మొట్ట వెంకటాపురం, పనస నందివాడ తదితర గ్రామాల ప్రజలు జాగ్రత్తలు పాటించడంతో పాటు అధికారుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే తీవ్రమైన గాలులు కారణంగా వరి పంట నష్టపోకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వారన్నారు అలాగే పాడుబడిన భవనాల వద్ద గాని, చెట్లు కింద గాని ఉండరాదని అన్నారు. గ్రామాల్లో తుఫాన్ వల్ల ఎటువంటి అసౌకర్యం కలిగిన తక్షణమే వీరఘట్టంలోని కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలని వారు కోరారు. ఈ పర్యటనలో తహాశీల్దారు ఏ.సాయి కామేశ్వరరావు, ఎంపీడీవో బి.వెంకటరమణ ఎస్సై జి.కళాధర్, మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్యతో పాటు వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

## గ్రీవెన్స్‌లో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదండి?

సీతంపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త



సీతంపేట మండలం పెద్దూరు కారిగూడ గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు పూర్తి శిథిలావస్థకు చేరిన విషయం సీతంపేట ఐటిడిఏ గ్రీవెన్స్ లో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేదని పెద్దూరు పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజనులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కల్వర్ట్ ద్వారా దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో 20 మంది రైతులకు చెందిన వ్యవసాయ పంట పొలాలు సాగు చేస్తున్నారు. దీంతోపాటు 20 గిరిజన గ్రామాలకు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. కల్వర్టు కుంగిపోవడంతో గ్రామస్తులు పెద్ద బండ రాళ్లు వేసి ప్రమాదాన్ని కొంతవరకు నివారిస్తున్నారు. ఈ తరుణంలో మొంథా తుఫాను కారణంగా పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని, వెంటనే కల్వర్టును మరమ్మతులు చెయ్యాలని అధికారులను గిరిజనులు కోరుతున్నారు.

## దూసుకు వస్తున్న మొంథా తుఫాన్‌తో ఆంధ్రప్రదేశ్‌కి తప్పని ముప్పు

### తుఫాను హెచ్చరికతో రైతన్నల గుండెల్లో గుబేలు

సరుబుజ్జిలి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:



దూసుకు వస్తున్న మొంథా తుఫాన్ మంగళవారం అర్ధరాత్రి లేదా బుధవారం తెల్లవారుజామున సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో తీరం దాటవచ్చన్న వాతా వరణ శాఖ హెచ్చరికతో మండలంలోని ఉన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పంట చివరి దశలో చేతికి వచ్చే సమయంలో ఇలాంటి తుఫాన్లు సంభవించడం రైతన్నల గుండెలు గుబేలుమంటు న్నాయి. ఇటీవల దోమపోటుతో పెట్టుబడులు పెట్టి వ్యవసాయ సాగు చివరి స్థాయికి వచ్చేటప్పటికి వరి పంట కోతకు సిద్ధమవుతున్న సమయంలో తుఫాను అనడంతో భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కంటే ఈ సంవత్సరంలో వ్యవసాయానికి అధిక పెట్టుబడులు అయ్యాయని చీడపీడలకు, మందులు, ఎరువుల పెట్టుబడిలో చిదిగిపోయామని వ్యవసాయం చేతికి వచ్చే సమయంలో ఇలాంటి తుఫాన్లు వస్తే గత్యంతరం లేదని లబో దిబోమంటున్నారు. నీటి ముంపు ప్రాంతాలలో వరి పంటలపై ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించాలని పలువురు తెలిపారు. 2025 సంవత్సరంలో వచ్చే అన్ని తుఫాన్‌లో బలమైన తుఫాను ఇదే అన్న హెచ్చరికకు గత్యంతరం లేక వ్యవసాయ పంటలపై ఆశలు నిరాశలయ్యాయని అంటున్నారు. ఇలాంటి పకృతి వైఫల్యంతో ఎన్నో రైతు కుటుంబాలు రోడ్డున పడతాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కందిరీగల దాడిలో గాయాలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త



బలరాంపురం గ్రామంలో కందిరీగలు దాడి చేయడంతో పలువురికి గాయాలయ్యాయి. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా తోటలో సుమారు 40 మంది భక్తులు వనభోజనాలు వండుతుండగా ఒక్కసారిగా కందిరీగలు దాడి చేశాయి. ఈ దాడిలో సుమారు 25 మందికి గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స నిర్వహిస్తున్నారు.

## మండలంలో రెండు తుపాన్ పునరావాస కేంద్రాలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో మండలంలో రెండు తుపాన్ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు నియోజక వర్గ ప్రత్యేక అధికారి డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.సుధాకర్ చెప్పారు. తహశీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో తుపాన్‌పై సమీక్ష నిర్వహిం చారు. మండలస్థాయి అధికారులందరూ మండల కేంద్రం విడిచి వెళ్లరాదని, దిగువ స్థాయి సిబ్బంది, సచివాలయం సిబ్బంది పునరావాస సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. అందరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వ్యవసాయం, త్రాగునీరు, ఇరిగేషన్, విద్యుత్, పారిశుధ్యం, తదితర శాఖలపై తీసుకోవల్సిన చర్యలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గురించి చర్చించారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ వెంకటరావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మొంథా తుపాను నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రణస్థలం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:



మొంథా తుపాన్ నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుడిటి ఈశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారులందరూ 24 గంటలూ గ్రామాల్లోనే ఉండి, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవసరమైన సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని కోరారు. అదే విధంగా ప్రతి పరిణామాన్ని తనకు మరియు ఎమ్మెల్యే కార్యాలయానికి నిరంతరం సమాచారం అందిస్తుండాలని అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, విద్యుత్ తీగలు, చెట్లు, స్తంభాల దగ్గర ఉండకూడదన్నారు. తీరప్రాంత మత్స్యకారులు సముద్ర యాత్రలను తాత్కాలికంగా నిలిపివేయాలన్నారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేస్తూ తుపాను ప్రభావిత గ్రామాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజల పక్కన నిలబడి, వారికి అవసరమైన సహాయం అందించడంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని కోరారు.

## రైతులు తమ పంట పొలాలలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలి

మెళియాపుట్టి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రానున్న రెండు రోజులు 28, 29 తేదీలలో గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకా శం ఉన్నందున రైతులందరూ ముఖ్యంగా నీరు నిలిచిపోయే పొలాలలో ముందు జాగ్రత్తగా పొలం యొక్క గట్లు తవ్వి నీరు వెళ్లే విధంగా ఏర్పాటు చేసుకోవాలని పలాస వ్యవసాయ సంచాలకులు మండేలా రామారావు తెలిపారు. ఇలా చేయడం వలన ప్రస్తుతం వరి పంట పొలంలో ఎక్కువ నీరు నిల్వ ఉండి పంట పడిపోకుండ నష్టపోకుండా ఉంటుందని తెలిపారు. కోశమల గ్రామంలో రైతులతో కలిసి గ్రామ పొలాలను సందర్శించారు. రైతు సోదరులందరూ తుఫాన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏస్.దాన కర్ణుడు,వ్యవసాయ సహాయకులు క్రాంతి మరియు రైతులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్‌పై క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

రణస్థలం, అక్టోబర్ 27 ప్రభాతవార్త



మొంథా తుఫాన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రణస్థలం మండల ప్రత్యేక అధికారి వి.శ్రీనివాసరావు స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో సోమవారం మండల స్థాయి అధికారు లతో సమావేశం నిర్వహించారు. 28, 29 తేదీల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసినందున తీర ప్రాంతంలోని అన్ని గ్రామాలతో పాటు మండ లంలోని అన్ని గ్రామాలలో క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మండలంలో కొచ్చెర్ల, జీరుపాలెం, కొవ్వాడ, నారాయణ గజపతిపురం గ్రామాలలో పునరావాసానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలతో సమావేశాలు నిర్వహించి తుఫాను పట్ల అప్రమత్తత చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వృద్దులకు అవసరమైన మందులు సరఫరా చేయాలనీ కోరారు. రోడ్లకు అవాంతరమ కలిగేలా చెట్లు పడిపోయిన యెడల వెంటనే తొలగించేలా జేసీబీలను సిద్దం చేసుకోవాలని తెలిపారు. పంట నష్టం జరగకుండా వ్యవసాయ, హార్టికల్చర్ శాఖలు రైతులకు తగు సూచనలు చేయాలని తెలిపారు. రాబోయే 3 రోజులు నిరంతరం శానిటేషన్ జరిగేలా, క్లోరినేషన్ మంచినీరు అందేలా పంచాయతీ రాజ్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుఫాను తీరం దాటినంత వరకు అందరు మండల అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఎస్.కిరణ్ కుమార్, ఎంపిడీఓ ఈశ్వరరావు, వ్యవసాయాధికారి, విద్యాశాఖాధికారి, వైద్యాధికారులు, మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి, అటవీ, పశు సంవర్ధక, విద్యుత్ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్‌పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే కోండ్రు

రాజాం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:



ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థ సిద్ధంగా ఉండాలనిమాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వ హించారు. మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావం చూపించే అవ కాశం ఉండటంతో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ నెల 29 తేదీ వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రాజాం నియోజకవర్గంలో ఎక్కడా ఎటు వంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎప్పటి కప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలి పోయినా, కొమ్మలు విరిగపడినా వాటిని తొలగించడానికి అవసరమైన ముందస్తు చర్యలు తీసు కోవాలని సూచించారు. మున్సిపల్ అధికారులు, నీటి సరఫరా విభాగం అధికారులు ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుంగా చూడాలని ఆదేశించారు. మడ్డువలస రిజర్వాయర్ ప్రాజెక్టులో నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న నాగావళి... భయాందోళనలో ప్రజలు

బూర్జ, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు నాగావళి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో నాగావళి నది తీరంలో ఉన్న ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయం వారిని తీవ్రంగా వేధిస్తోంది. మండలంలోని నారాయణపురం ఆనకట్ట వద్ద 15 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు నీటిపారుదల శాఖ జేఈ శివాజీ తెలిపారు. తీరప్రాంత ప్రజలను రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే పరిస్థితి నెలకొంటుందని అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రాకూడదని వారు సూచిం చారు. ఆముదాల నియోజకవర్గం ప్రత్యేక అధికారి డిఆర్డిఏ పిడి శివకుమార్ సోమవారం బుర్జ గ్రామా న్ని సందర్శించారు. అక్కడ అధికారులతో తుఫాన్ కోసం సూచనలు సలహాలు అందించారు. ఇక్కడ పరిస్థితిని ఎప్పటికప్పుడే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

